




www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★




సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు పనులను పరిశీలించిన సిఎం రేవంత్‌రెడ్డి


సంపుటి 07, సంచిక: 352 | శనివారం | 23-11-2024 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12 | వెల రూ. 5.00


అనర్హతపై

## నిర్ణయం స్పీకర్‌దే

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో హైకోర్టు కీలక తీర్పు

స్పీకర్‌కు కాలపరిమితి నిర్ణయించబోమని వెల్లడి

సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసిన డివిజన్ బెంచ్



ప్రజాపక్షం/హైదరాబాద్

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లపై తగిన నిర్ణయం తీసుకోవాల్సింది స్పీకరేనని హైకోర్టు తీర్పు చెప్పింది. రాజ్యాంగం ప్రకారం స్పీకర్ తన విధులను నిర్వహించాలని కీలక తీర్పు వెలువరించింది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం ట్రిబ్యునల్ చైర్మన్‌గా స్పీకర్‌కు లభించిన అధికార విధులను తగిన సమయంలోగా పూర్తి చేయాలంది. ఐదేళ్ల శాసనసభ్యుల పదవీ కాలాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని దృష్టిలో పెట్టుకుని పార్టీ పిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్లను విచారణ పూర్తి చేయాలని చెప్పింది. రాజ్యాంగ నిర్దేశాలను పరిగణనలోకి తీసుకుని అనర్హత పిటిషన్లపై తగిన సమయంలో విధిగా నిర్ణయం తీసుకోవాలంది. ఐదేళ్ల అసెంబ్లీ గడువును కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచన చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లను విచారణ చేపట్టేందుకు షెడ్యూల్ను నాలుగు వారాల్లోగా ఖరారు తరువాయి 2లో



## కోటి దాటింది

కుటుంబ సర్వేలో కీలక మైలురాయి

ఏడు జిల్లాల్లో నూటికి నూరు శాతం పూర్తి

ప్రజాపక్షం / హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శుక్రవారం నాటికి కీలక మైలు రాయి దాటింది. అతి తక్కువ వ్యవధిలోనే రాష్ట్రంలో కోటి కుటుంబాల గణనను పూర్తి చేసింది.సామాజిక సాధికారత లక్ష్యంగా అన్ని వర్గాలకు సమానమైన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర తరువాయి 12లో

## రోజుకు 14 మంది

‘కాళేశ్వరం’పై 52 మందిని ప్రశ్నించే అవకాశం !

సోమవారం నుంచి రెండోదశ బహిరంగ విచారణ

ప్రజాపక్షం / హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై రెండో దఫా బహిరంగ విచారణ సోమవారం నుండి ప్రారంభం కానుంది. ఈ సారి ఇంజనీర్లు, ఎన్‌జిఓలు, బ్యూరోక్రాట్లను విచారణకు పిలువబోతోంది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని కాలేశ్వరం కమిషన్ పదవీకాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రెండు నెలలు పొడిగించిన విషయం తెలిసిందే. మేడిగడ్డ, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని రెండు బ్యారేజీల నిర్మాణంపై ఈ కమిషన్ విచారణను ఇక ఈ సారి మరింత వేగవంతం చేయనుంది. జూన్ 30లోగా నివేదిక అందజేయాలని భావించిన కమిషన్ కొన్ని కారణాల వల్ల విచారణ ప్రక్రియ సగంలోనే ఉండడంతో నివేదిక అందించలేక పోయింది. ఈ క్రమంలో ప్రభుత్వం మరో సారి విచారణను పొడగిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో కమిషన్ చీఫ్ పినాకి చంద్ర ఘోష్ తరువాయి 2లో

## ‘మహా’ మొగ్గ ఎవరి వైపో?

ఆదివాసీలు పట్టం కట్టేది ఎవరికో?

మరికొద్ది గంటల్లో తేలనున్న మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఫలితాలు

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తున్న మహారాష్ట్ర, జార్ఖండ్ శాసనసభ ఎన్నికల్లో విజేతలు ఎవరనేది మరొకొన్ని గంటల్లో తేలిపోనుంది. ఓట్ల లెక్కింపు శనివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. అందరి దృష్టి మహారాష్ట్రపైనే ఉంది. ఇక్కడ బిజెపి నేతృత్వంలోని మహాయుతి గెలుస్తుందా? లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగా ఇండియా కూటమికి చెందిన తరువాయి 12లో



## ఎవరిని కదిలించినా..

# కన్నీరు మున్నీరే

- మల్లన్నసాగర్ నిర్వాసితుల త్యాగాలు కొందరికి భోగాలయ్యాయి
- కెసిఆర్ నిద్రవీడి బయటకు రావాలి
- ప్రాజెక్టు నిర్వాసితులకు సిఎం రేవంత్ రెడ్డి అండగా నిలవాలి
- నిర్వాసితుల సమస్యల పరిష్కారం లక్ష్యంగా అసెంబ్లీలో సిపిఐ పోరాటం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/గజ్వేల్

మల్లన్న సాగర్ నిర్వాసిత గ్రామాల్లో ఎవరిని కదిలించినా కంట కన్నీరు కనబడుతోందని, సర్వం కోల్పోయి అనాథలుగా మారిన వారి బాధలు వర్ణనాతీతమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ శివారులోని ఆర్అండ్ఆర్ నిర్వాసిత కాలనీ గ్రామాలను సందర్శించి బాధితులను కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా కొందరు బాధితులు కంట తడిపెడుతూ తమ గోడును వెల్లబోసుకోగా, బాధితులకు సిపిఐ అండగా ఉండి పోరాటం చేస్తుందని, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అసెంబ్లీలో చర్చించి ఆదుకోనున్నట్లు బాధితులకు భరోసా కల్పించారు. ముఖ్యంగా సర్వం కోల్పోయిన బాధితుల త్యాగాలు కొందరికి భోగాలయ్యాయని విమర్శించారు. కాళేశ్వరం నిర్మాణం పేరుతో అన్ని రకాలుగా ఆదుకుంటామని గొప్పగా చెప్పిన కెసిఆర్ ప్రస్తుతం ముఖం చాటేయడం తగదని, ఆయనను నమ్మి గెలిపించిన గజ్వేల్ ప్రజల కోసం ముసుగు తీయక తప్పదని అన్నారు. 14 గ్రామాల ముంపు బాధితుల కోసం స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ విశ్రాంతి వీడి బయటకు రావాలని సూచించారు. అడ్డా కూలీలుగా మారిన బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యతను గుర్తెరగాలని కోరారు. అయితే భూసేకరణ సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ అమలుకు కెసిఆర్ కట్టుబడి ఉండాలని, ఇందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని స్పష్టం చేశారు. హామీ మేరకు కొందరికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వర్తించలేదని, ఇంటి స్థలాలు ఇవ్వలేదని, ఇచ్చినా కొందరికి రిజిస్ట్రేషన్ చేయలేదని, 18 ఏళ్లు నిండిన యువకులకు ప్యాకేజీ మంజూరు కాలేదని, అసైన్డ్, పోరంబోకు భూములకు సరైన పరిహారం ఇవ్వలేదని, అర్హులకు ఇండ్లు కేటాయించలేదని సాంబశివరావు నిలదీశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తరువాయి 2లో

## దండకారణ్యంలో

# తుపాకుల మోత

ఛత్తీస్‌గఢ్ సుకుమా జిల్లాలో ఎన్‌కౌంటర్

10 మంది మావోయిస్టులు హతం



ప్రజాపక్షం/భద్రాచలం

ఛత్తీస్‌గఢ్ దండకారణ్య పచ్చని అడవులు మరో సారి రక్తసిక్తమయ్యాయి. శుక్రవారం ఉదయాన్నే చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్లో ఏకంగా 10 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఆ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కొంటా బ్లాక్ పరిధిలోని బెజ్జీ పోలీస్ స్టేషన్ అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బస్తర్ రేంజ్) పి. సుందర్ రాజ్ ధృవీకరించారు. కొరాజ్‌గూడ, దంతేస్‌పూరం, నాగారం, భండరపదర్ గ్రామాల సరిహద్దుల్లోని అటవీ కొండలపై కొంటా, కిష్టారం ఏరియా కమిటీ మావోయిస్టు దళాలు ఉన్నారనే పక్కా సమాచారం మేరకు భద్రతా బలగాలు ఆ కొండలను ముందు రాత్రే చుట్టుముట్టాయి. కాగా తెల్లవారు తుండగానే కొండలపైకి చేరుకున్న డిఆర్‌జి, సిఆర్‌పిఎఫ్, బస్తర్ ఫైటర్ ఫోర్స్ భద్రతా బలగాలు లొంగిపోవాలంటూ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మావోయిస్టు పార్టీ ఒక్క సారిగా ఎదురుకాల్పులకు పూనుకుంది. దీంతో ఆత్మరక్షణ కోసం బలగాలు సైతం కాల్పులకు దిగారు. ఇరు వర్గాల మధ్య సుమారు రెండు గంటలకు పైగా హోరాహోరీ ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా బలగాల తూటాలకు తాళలేని మావోయిస్టు పార్టీ సభ్యులు కొండల నుండి చెట్లను చాటుగా చేసుకుని కిందికి పారిపోయి దట్టమైన అటవీ ప్రాంతంలోనికి జారుకున్నారు. కాల్పులు అటువైపు నుండి ఆగిపోవడంతో ఘటనా స్థలం వద్ద తనిఖీలు చేయడంతో పది మంది మావోయిస్టుల మృత దేహాలు లభ్యమయ్యాయి. ఇన్సాస్ 1, ఏకే 471, ఎస్ఎల్ఆర్ 1 తుపాకీ, పెద్ద ఎత్తున ఆయుధాలు సహా లభించాయి. తప్పించుకున్న మావోయిస్టుల కోసం బలగాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి.

**సరిహద్దుల్లో హై అలెర్ట్ :** సుకుమా జిల్లాలో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్ నేపథ్యంలో ఆ రాష్ట్రంతో పాటు సరిహద్దు రాష్ట్రాల పోలీస్ ఉన్నతాధికారులు హై అలెర్ట్ ప్రకటించారు. అటవీ ప్రాంతాల్లో తరువాయి 2లో

## ఇన్‌ఫార్మర్‌ల నెపంతో

# గిరిజనుల దారుణ హత్య

ములుగు జిల్లా వాజేడు మండలంలో నక్సల్స్ ఘాతుకం





ప్రజాపక్షం/వాజేడు

మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పెనుగోలు కాలనీలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. పోలీసు తరువాయి 2లో

# ఫార్మాసిటీలో భారీ పెట్టుబడులు



- రూ.5620 కోట్లు పెట్టేందుకు ముందుకు వచ్చిన ఆరు ఫార్మా కంపెనీలు
- ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న ప్రతినిధులు
- 12,490 ఉద్యోగాలు వచ్చే అవకాశం

ప్రజాపక్షం/హైదరాబాద్

పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో దేశంలో పేరొందిన ఫార్మా కంపెనీలు హైదరాబాద్ లో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. తమ కంపెనీల కార్యకలాపాల విస్తరణతో పాటు కాలుష్య రహితంగా ఏర్పాటు చేసే గ్రీన్ ఫార్మా కంపెనీలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇందుకు సంబంధించి వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సంప్రదింపులు జరిపారు. టిఎస్ఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ డైరెక్టర్ సతీష్ రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఈడి వివి రవికుమార్, గ్లాండ్ ఫార్మా సిఈవో శ్రీనివాస్, ఎంఎస్ఎన్ ల్యాబ్స్ సిఎండి ఎంఎస్ఎన్ రెడ్డి, అరబిందో డైరెక్టర్ మదన్‌మోహన్ రెడ్డి, హెటిరో గ్రూప్ ఎండి బి.వంశీకృష్ణ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫార్మా కంపెనీల ప్రతినిధులు తమ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఎంవోయూలపై సంతకాలు చేశారు. మరో 4 నెలల్లో ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు తరువాయి 2లో

## ‘ఫ్రీ లాంచింగ్’ పేరిట భారీ మోసం

600 మంది నుండి సుమారు 150 కోట్లు వసూలు

బషీర్‌బాగ్ సిసిఎస్ ముందు ఆర్‌జె వెంచర్స్ బాధితుల ఆందోళన

ప్రజాపక్షం/హైదరాబాద్

ఫ్రీ లాంచింగ్ పేరిట ఆర్‌జె వెంచర్స్ భారీ మోసానికి పాల్పడింది. సుమారు 600 మంది ఫ్లాట్స్ యజమానుల నుంచి రూ.150 కోట్లు వసూలు చేసి బిచాణా ఎత్తివేసింది. ఆర్‌జె వెంచర్స్ నారాయణఖేడ్, ఘట్‌కేసర్, పటాన్‌చెరువు, కర్తనూర్ ప్రాంతాలలో ఆపార్ట్‌మెంట్లు, ఫామ్‌ల్యాండ్ డెవలప్‌మెంట్ చేస్తున్నామని తరువాయి 12లో



## కొత్త నిర్మాణాలు

# అడ్డుకోవడమే మా బాధ్యత

- ఎఫ్‌టిఎల్ పరిధిలో అనుమతులు ఉంటే ఇళ్లను కూల్చం
- కొన్నిసార్లు మనసు చంపుకొని పనిచేయాల్సి వస్తోంది
- హైడ్రా కమిషనర్ రంగనాథ్



ప్రజాపక్షం/హైదరాబాద్

కొన్ని సార్లు మనసు చంపుకుని పనిచేయాల్సి వస్తుందని హైడ్రా కమిషనర్ ఎవి.రంగనాథ్ అన్నారు. అక్రమ నిర్మాణాల విషయంలో మానవత్వంతో ఆలోచిస్తే సమాజమంతా బాధపడాల్సి వస్తుందన్నారు. ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉన్న ఇళ్లకు అనుమతులు ఉంటే ఆ ఇళ్లను కూల్చబోమని రంగనాథ్ స్పష్టం చేశారు. చెరువుల్లోకి కొత్త నిర్మాణాలు రాకుండా అడ్డుకోవడమే తమ బాధ్యత అన్నారు. చెరువుల పునరుద్ధరించాలంటే ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదన్నారు. హైడ్రా కార్యాలయం బుద్ధ భవన్ రిటైర్డ్ ఇఎన్‌సిలు, నీటి పారుదల చీఫ్ ఇంజనీర్లు, కాలుష్య నియంత్రణ మండలి బోర్డు సీనియర్ అధికారులు, నీటిపారుదల నిపుణులతో చెరువుల సంరక్షణపై పలు కీలక అంశాలపై చర్చించారు. ఎఫ్‌టిఎల్ పరిధిని ఎలా నిర్ధారణ చేయాలి, తరువాయి 2లో

## త్వరలో అదానీకి అరెస్టు వారెంట్

# అమెరికాకు తరలింపు?



**న్యూయార్క్ :** భారత కుబేరుడు గౌతమ్ అదానీ, అతని మేనల్లుడు సాగర్‌తోపాటు ఏడుగురిపై అమెరికా న్యాయస్థానంలో నేరారోపణల ఫిర్యాదులు నమోదైన నేపథ్యంలో ఈ పరిణామాలు ఇక అదానీని అరెస్టుచేసి అమెరికాకు తరలించే పరిస్థితులకు దారితీస్తాయని నూయార్క్‌లోని ప్రముఖ అటార్నీ ఒకరు శుక్రవారంనాడు వ్యాఖ్యానించారు. ఏ విధంగా చూసినా గానీ ఈ కేసులో అంతిమంగా అభియోగాలు ఎదుర్కొంటున్న నిందితులను అరెస్టు చేసి వారి దేశానికి తరలించుకు తీసుపోవడం జరుగుతుందని ఒక ఇండో–అమెరికన్ అటార్నీ కూడా వ్యాఖ్యానించారు. ఈ ప్రముఖ కేసు చాలా బలంగా ఉందని, ఈ పరిణామాలు మరింత ముందుకు దారితీస్తాయనీ ఆయన అన్నారు. త్వరలో అదానీకి అరెస్టు వారెంట్ జారీ చేసి, అమెరికాకు తరలించే ప్రయత్నాలు జరుగుతాయన్నారు. భారతదేశ సంపన్నుల జాబితాలో అదానీ ప్రస్తుతం రెండోస్థానంలో ఉన్నారు. ఆయనను మినహాయిస్తే, అదానీ మేనల్లుడు సాగర్‌తోపాటు మరో ఏడుగురుకి కూడా అరెస్టు వారెంట్లు, తరలింపు తప్పేటట్లు లేదు. వీరంతా అదానీకి చెందిన గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో ఉన్న డైరెక్టర్లు. వారిపై కేసులు నమోదయ్యాయి. అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ చేసిన ముఖ్యమైన అభియోగాల్లో భారత్‌లోని ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన గుర్తుతెలియని అధికారులకు లంచాలు చెల్లించడం కూడా ఒకటి. సౌరవిద్యుత్‌ను అత్యంత ఖరీదుకు ఆయా రాష్ట్రాలు కొనుగోలు చేసేవిధంగా లంచాలు ఇచ్చి అదానీ కంపెనీ లొంగదీసుకుందన్నదే ఈ అభియోగం. రాబోయే 20 ఏళ్ళకాలంలో 200 కోట్లు తరువాయి 2లో

## ‘లోక్‌మంథన్’తోనే

# దేశ సంస్కృతి బలోపేతం




రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రజాపక్షం/హైదరాబాద్

దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే కార్యక్రమం లోక్‌మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. మాదాపూర్ శిల్పకలా వేదికలో శుక్రవారం లోక్‌మంథన్ కార్యక్రమాన్ని ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ద్రౌపదిముర్ము మాట్లాడుతూ.. లోక్‌మంథన్ కార్యక్రమం ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. 2018 రాంచీలో జరిగిన లోక్‌మంథన్‌నలో ప్రత్యక్షంగా పాల్గొన్నానని, ఆ తర్వాత ఇక్కడ మరోసారి లోక్‌మంథన్‌లో ప్రత్యక్షంగా పాల్గొంటున్నానన్నారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం.. పాటిస్తాం. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని పేర్కొన్నారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయమని, ఇవన్నీ కలిసిన సుందరమైన తరువాయి 12లో

# రెచ్చగొట్టే దేశాలపై మాకు దాడి హక్కుంది: రష్యా

## యుద్ధానికి మేం ఇప్పుడే సిద్ధం: బ్రిటన్





**మాస్కో:** ఉక్రేన్‌కు ఆయుధాలు సమకూర్చి రష్యా భూభాగాలపై దాడి చేసేందుకు పురిగొల్పే దేశాలపై ఎదురు దాడులు చేసే హక్కు తమకు ఉందని క్రెమ్లిన్‌లో వ్లాదిమిర్ పుతిన్ కార్యాలయం శుక్రవారంనాడు హెచ్చరిక చేసింది. క్రెమ్లిన్ అధికార ప్రతినిధి ద్మీత్రీ పెస్కోవ్ శుక్రవారంనాడు చెప్పారు. ఉక్రేన్‌పై రష్యా న్యూ మీడియం రేంజ్ మిస్సైల్స్‌ను ప్రయోగించింది. వారు ఆయుధాలు ఇచ్చి ఉక్రేన్‌ను రెచ్చగొడితే ఆయా దేశాల సైనిక కేంద్రాలపై దాడులు చేసే హక్కు తమకు ఉందని పెస్కోవ్ అన్నారు. యూరప్ దేశాలు ఇష్టానుసారంగా క్షిపణులను ఉత్పత్తిచేసి వాటిని ఉక్రేన్‌కు తరలించి రష్యా భూభాగాలపై దాడులు చేయిస్తే తాము మౌనంగా ఉండబోమని, అందుకు తగిన ప్రతిచర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితులు రాకముందుగానే తమ అధ్యక్షుడు పుతిన్ గడచిన సెప్టెంబరునెలలో సెయింట్ పీటర్స్‌బర్గ్ యునైటెడ్ కల్చరల్ ఫోరం వేదికపైనుండి మాట్లాడుతూ హెచ్చరిక చేశారని గుర్తుచేశారు. అమెరికా గనుక తమ మాటలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇదిలాఉండగా బ్రిటన్‌కు చెందిన ఉన్నతస్థాయీ సైనిక అధికారి ఒకరు శుక్రవారం నాడు మాట్లాడుతూ, ‘‘ఒకవేళ రష్యా అధ్యక్షుడు పుతిన్ గనుక ఈ రాత్రికి రాత్రే ఏదైనా మరో యూరప్ దేశంపై దాడికి దిగితే తక్షణం యుద్ధరంగంలోకి దిగేందుకు బ్రిటన్ దేశం సిద్ధంగా ఉంది’’ అని ఆ దేశ రక్షణ విభాగం డిప్యూటీ చీఫ్ రాబ్ మగోవన్ ప్రకటించారు. మాకు ఆదేశిస్తే ఈ రాత్రికి రాత్రే యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. ఐతే రష్యా ఆ విధంగా చేయబోదని కూడా విశ్వాసం ప్రకటించారు.

**నాటో–ఉక్రేన్ అత్యవసర సమావేశం**

కాగా మరోవైపు ఉక్రేన్ పార్లమెంటు సమావేశాలు రద్దు అయ్యాయి.

రష్యా మళ్ళీ సరికొత్త క్షిపణులను ఉక్రేన్‌పైకి ప్రయోగిస్తుందన్న ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో కీవ్‌లో శుక్రవారం జరగాల్సిన పార్లమెంటు సమావేశాలు రద్దయ్యాయి. ఉక్రేన్‌లో యుద్ధం 1000 రోజులు పూర్తి చేసుకున్న తర్వాత ఈ రెండు దేశాలమధ్య దాడులు, ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. ఈ పరిస్థితులపై చర్చించేందుకు వచ్చే మంగళవారం నాడు అంటే 26వ తేదీన నాటో కూటమి, ఉక్రేన్‌ను అత్యవసర సమావేశం జరిపేందుకు సిద్ధం అవుతున్నాయి. దౌత్యవేత్తలస్థాయిలో ఈ సమావేశం జరుగుతుంది. ముఖ్యంగా క్షిపణి దాడుల గురించే ఎక్కువగా ఈ సమావేశం చర్చిస్తుంది. శుక్రవారం తెల్లవారకముందే రష్యా సైన్యం డ్రోన్లతో దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇద్దరు మరణించగా, 12 మంది గాయపడ్డారు. మరోవైపు జెకొస్లోవేకియా విదేశాంగ మంత్రి జాన్ లిపవ్స్కీ కీవ్‌లో శుక్రవారంనాడు పర్యటించారు.




# ఐసిసితో యూరప్‌లో రాజకీయ, దౌత్య సమస్యలు

## నేతన్యాహూకు హంగేరీ ప్రధాని మద్దతు



**బుడాపెస్ట్:** ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నేతన్యాహూపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు అరెస్టు వారెంటు జారీ చేయడాన్ని హంగేరీ ప్రధానమంత్రి విక్టర్ ఓర్బాన్ ఖండించారు. తాను నేతన్యాహూను తమ దేశానికి ఆహ్వానిస్తాననీ, ఆ విధంగా ఐసిసి ఉత్తర్వులను ఉల్లంఘిస్తాననీ ప్రకటించారు. ఐతే పలు యూరోపియన్ దేశాలు మాత్రం నేతన్యాహూ తమదేశంలో కాలు పెడితే నిర్బంధం తప్పదని హెచ్చరించాయి. ఈ పరిస్థితుల్లో హంగేరీ ప్రధానమంత్రి ఓర్బాన్ శుక్రవారంనాడు ప్రభుత్వ రేడియో ద్వారా చేసిన ఒక ప్రకటనలో నేతన్యాహూకు మద్దతు ఇచ్చారు. ప్రపంచ అత్యున్నత న్యాయస్థానం రాజకీయ ప్రయోజనాలకోసమే మధ్యప్రాచ్యంలో జరుగుతున్న యుద్ధంలో జోక్యం చేసుకుంటోందని ఆయన విమర్శించారు. తమ దేశంలో అధికారిక పర్యటన జరపాలని ఈ సందర్భంగా నేతన్యాహూకు హంగేరీ ప్రధానమంత్రి ఆహ్వానం పలికారు. నేతన్యాహూతోపాటు ఆ దేశ మాజీ రక్షణమంత్రి యోవ్ గాలంట్‌కు కూడా ఐసిసి గురువారంనాడు అరెస్టు వారెంట్లు జారీ చేసింది. వారిని యుద్ధ నేరస్తులుగా, మానవ వ్యతిరేక విధ్వంసకారులుగా ప్రకటించింది. దీనిని అమెరికా, ఇజ్రాయెల్ ఖండించగా ఇప్పుడు హంగేరీ కూడా ఖండించి నేతన్యాహూకు మద్దతు ఇచ్చింది. కానీ ఐసిసి నిర్ణయంతో యూరప్‌లో అతిపెద్దస్థాయిలో దౌత్యపరమైన, రాజకీయపరమైన సమస్యలు తలెత్తాయి. ఐసిసి నిర్ణయాన్ని అమెరికా ఖండించింది. దీంతో అయోమయం వచ్చింది. ఐతే ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత కూడా ఇజ్రాయెల్‌కు సంబంధించి విధానరపరంగా పెద్ద మార్పులు వస్తాయని ఎవరూ భావించడంలేదు. ఐసిసి నిర్ణయంపై యూరో ఇంటిలిజెన్స్ విశ్లేషకుడు ఒకరు స్పందిస్తూ, ‘‘ఇప్పుడు అయోమయం వచ్చింది, ఏది అంతర్జాతీయ చట్టం, ఏది మా చట్టం, మా విదేశాంగ విధానం ఏమిటి? ముఖ్యంగా ఇజ్రాయెల్‌కు బేషరతుగా మద్దతు ఇస్తున్న సభ్యదేశాల విదేశాంగ విధానం ఏమిటి? అనే విషయంలో గందరగోళం ఏర్పడింది’’ అని ఆయన రాసిన నోట్‌లో పేర్కొన్నారు.

**రెచ్చిపోతున్న హమాస్**

గాజాలో ఇజ్రాయెల్ –హమాస్ మధ్య పోరు తీవ్రంగా మారుతున్నది. నీరు నేర్పిన విద్యయే నీరజాక్షా అన్న రీతిలో ఇజ్రాయెల్ వ్యూహాలనే హమాస్ అనుసరిస్తున్నది. ఐసిసి అరెస్టు వారెంటు హమాస్ ఉగ్రవాదులకు కొత్త బలాన్ని ఇస్తున్నది. మందుపాతరలు పేలతాయని ఇజ్రాయెల్ సైన్యం అప్రమత్తత పాటిస్తున్నది. నేతన్యాహూపై అరెస్టు వారెంట్ జారీ చేస్తూ ఐసిసి గురువారం ప్రకటించడంపట్ల పాలస్తినా హర్షం వ్యక్తం చేసింది. గాజాలో ఇజ్రాయెల్ గడచిన 13 నెలలుగా విధ్వంసం సృష్టించిందనీ, యుద్ధ నేరాలకు పాల్పడిందనీ, సుమారు 44,056 మంది పౌరులను అమానుషంగా ఇజ్రాయెల్ సామూహికంగా చంపిందని పేర్కొంది. ఈయుద్ధంలో ఇప్పటివరకూ 1,04,241 మంది గాయపడ్డారు. ఇదిలా ఉండగా దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఐదుగురు పారామెడికల్ సిబ్బంది మరణించారు. వివిధ ప్రాంతాలలో హిజ్బొల్లా సైనికులతో ఇజ్రాయెల్ హోరాహోరీయుద్ధం చేస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

**సిరియాకు తిరిగొచ్చిన 4.20 లక్షలమంది శరణార్థులు**

హిజ్బొల్లా – ఇజ్రాయెల్ సైన్యాలమధ్య యుద్ధం జరుగుతున్న తరుణంలో లెబనాన్‌లో తలదాచుకున్న 4.20 లక్షలమంది సిరియా శరణార్థులు తిరిగి స్వదేశానికి చేరుకున్నారు. లెబనాన్‌కు చెందిన వలసల మంత్రి ఇస్సామ్ ఛెరఫెద్దీన్ శుక్రవారంనాడు ఈ విషయం ప్రకటించారు. యుద్ధం కారణంగా సిరియా నుండి వేలాదిమంది లెబనాన్ వెళ్ళి తలదాచుకున్నారు. అప్పటినుండీ ఇప్పటివరకూ అంటే శుక్రవారంనాటికి 4.20 లక్షలమంది తిరిగి సిరియా చేరుకున్నారు. గత ఏడాది అక్టోబరులో సిరియా నుండి లక్షలమంది ఇళ్ళు వదిలి లెబనాన్‌కు లెబనాన్‌కు వెళ్ళడం ప్రారంభించారు.అదేవిధంగా లెబనాన్ సరిహద్దుల నుండి కూడా యుద్ధం కారణంగా 1.70 లక్షల మంది లెబనీ నివాసితులు సిరియాకు వెళ్ళి తలదాచుకున్నారు. ఈ రెండు దేశాలు శరణార్థులపట్ల మానవతాదృక్పథంతో వ్యవహరించాయని మంత్రి ఛెరఫెద్దీన్ అన్నారు. నేతన్యాహూపై ఐసిసి అరెస్టు వారెంట్ జారీ చేసిన మరునాడే ఛెరఫెద్దీన్ ఈ ప్రకటన చేయడం గమనార్హం.

# అమెరికా అటార్నీ జనరల్‌గా బాండీ

## ఆమె చేతుల్లో దేశం భద్రంగా ఉంటుంది: ట్రంప్



**వాషింగ్టన్ :** వివాదాస్పదుడైన మట్ గైట్ స్థానంలో అమెరికా తదుపరి అటార్నీ జనరల్ (ఎ.జి)గా పామ్ బాండీ (59)ని ట్రంప్ ఎంపిక చేశారు.మట్ గైట్ అత్యంత వివాదాస్పదమైన వ్యక్తిగా, వివిధ నేరాల్లో పలు కేసులు ఎదుర్కొంటున్న వ్యక్తిగా గైట్ ముద్రపడ్డారు. తొలుత గైట్‌ను అటార్నీ జనరల్‌గా ట్రంప్ నియమించారు. దీంతో సర్వత్రా తీవ్ర దుమారం చెలరేగింది. మీడియాలో చర్చోప చర్చలు జరిగాయి. అమెరికా దిగువసభ మాజీ సభ్యుడైన గైట్ చివరకు తనుకుతానుగా ఈ పదవిలో కూర్చునే ప్రక్రియ నుండి వైదొలగుతున్నట్లు గురువారంనాడు ప్రకటించారు. ట్రంప్ కూడా నిర్ణయం మార్చుకున్నారు. ఆయన స్థానంలో పామ్‌బాండీని ఎంపిక చేసినట్లు ఒక్కరోజు వ్యవధిలోనే ట్రంప్ శుక్రవారంనాడు తన నిర్ణయం ప్రకటించారు. ఆమెను ఈ పదవిలో నియమిస్తున్నట్లు ప్రకటించడం తనకు ఎంతో గర్వకారణమని ట్రంప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె చేతుల్లో దేశం భద్రంగా ఉంటుందన్నారు. 20 సంవత్సరాలపాటు ఆమె ప్రాసిక్యూటర్‌గా పనిచేశారన్నారు. హింసాత్మక నేరాలలో శిక్షలు వేయించడంలో ఆమెకు ఆమే సాటి అని, ఆమె హయాంలో ఫ్లోరిడాలో కుటుంబాలు, వీధులన్నీ ఎంతో సురక్షితంగా, భద్రంగా ఉన్నాయని ట్రంప్ ఆ ప్రకటనలో చెప్పారు. ఇప్పటివరకూ అమెరికా న్యాయశాఖను తనకు, తన రిపబ్లికన్‌పార్టీ నాయకులకు వ్యతిరేకంగా ఒక ఆయుధంగా ఉపయోగించారనీ, ఇకపై ఈ ఆటలు సాగవనీ అన్నారు. ఈనెలారంభంలో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో, నాలుగేళ్ళ విరామం తర్వాత రెండోసారి గెలిచిన డోనాల్డ్ ట్రంప్ జోరుగా పాలనాయంత్రాంగ సభ్యుల నియామకాలు చేస్తున్నారు. అందులో భాగంగా గైట్ నియామకం విషయంలో ట్రంప్ తప్పులో కాలేశారు. ఇప్పుడు ఆ తప్పును సరిదిద్దుకున్నారు. ఫ్లోరిడాలో గతంలో అటార్నీ జనరల్‌గా పనిచేసిన పామ్ బాండీని రాబోయే నాలుగేళ్ళకుగాను దేశానికి ఎ.జిగా నియమించారు. రిపబ్లికన్‌పార్టీ సభ్యురాలైన పామ్ బాండీ లాబీయిస్టు, రాజకీయనాయకురాలు. 2010లో, 2014లో జరిగిన ఎన్నికల్లో భారీ ఓట్ల మెజారిటీతో ఫ్లోరిడా అటార్నీ జనరల్ పదవి గెలుచుకున్నారు. 2011 నుండీ 2019 వరకూ ఎ.జిగా ఆమె పనిచేశారు. ట్రంప్ మొదటిసారి 2020లో కోర్టు విచారణ ఎదుర్కొన్నప్పుడు ఆయన తరపు న్యాయవాదుల బృందానికి బాండీ చాలా సహకారం అందించారు. ఆ తర్వాత ట్రంప్ ఏర్పాటు చేసిన బుద్ధిజీవుల సంస్థ అమెరికా ఫస్ట్ పాలసీ ఇనిస్టిట్యూట్‌కు చెందిన న్యాయ విభాగానికి నాయకత్వం వహించారు. 2025 జనవరి 20 ట్రంప్ అధ్యక్ష పదవీ బాధ్యతలు చేపడతారు.

## అఫ్గానిస్థాన్ సూఫీ మసీదులో

# కాల్పులు : పదిమంది మృతి

**నహ్రిన్ :** అఫ్గానిస్థాన్ ఉత్తర బాఘ్లాన్ రాష్ట్రంలోని మారుమూల నహ్రిన్‌లో సూఫీ మత మందిరంపై ఒక ఆగంతకుడు కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో పదిమంది మరణించారు. అఫ్గానిస్థాన్ హోంశాఖ అధికార ప్రతినిధి అబ్దుల్ మతిన్ క్వాశుక్రవారం ఈ విషయం చెప్పారు. వారం వారం ఈ సూఫీ ఆలయంలో ప్రార్థనలు జరుగుతూ ఉంటాయి. సయ్యద్ పచా ఆఘా ప్రార్థనా మందిరంలో భక్తులు గుమిగూడి ఉన్న సమయంలో గురువారం సాయంత్రం ఈ కాల్పులు జరిగాయి. ఐతే శుక్రవారం ఉదయం ఆ ప్రార్థనా మందిరానికి ప్రార్థనలు చేసుకోవడానికి భక్తులు వచ్చేదాకా ఈ విషయం ఎవ్వరికీ తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉంది. ఇస్లామిక్ చట్టం కింద సూఫీయిజం చాలా విభిన్నమైనది. దీనిపై తాలిబన్ల ఆంక్షలున్నాయి. సూఫీ మసీదులపై తరచు దాడులు జరుగుతున్నాయి. ఇదేవిధంగా 2022 లో కుందజ్ రాష్ట్రంలోని మసీదుపై జరిగిన దాడిలో పిల్లలతో సహా 33 మంది సూఫీ భక్తులు కాల్పుల్లో మరణించారు.

## రేపుల మీద రేపులు చేస్తున్న

# నార్వే రాజకుమారుడు



**ఓస్లో:** నార్వే రాజకుమారుడు రేపులమీద రేపులు చేస్తున్నాడు. వారం రోజుల క్రితం అత్యాచారం కేసులో అరెస్టయిన నార్వే రాజకుమారుడు మారియస్ బోర్గ్ హిబీ (27) మళ్ళీ వారం తిరక్కుండానే అత్యాచారం కేసులో అరెస్టయ్యాడు. పోలీసులు ఈ కేసులను దర్యాప్తు చేస్తున్నారు. మొదటిసారి అత్యాచారం చేసిన కేసు బుధవారంనాడు నార్వే జిల్లా కోర్టులో విచారణకు వచ్చింది. పోలీస్ ప్రాసిక్యూటర్ ఆండ్రూస్ క్రుస్ జెవిస్కీ చెప్పిన సమాచారం ప్రకారం, పోలీసులు సదరు రాజకుమారుణ్ణి రెండువారాలపాటు తమ కస్టడీలో ఉంచుకుంటామని విజ్ఞప్తిచేసి తీసుకువెళ్ళారు. రెండోసారి రేప్‌కు తెగబడిన తర్వాత సదరు రాజకుమారుడి మొత్తం బండారం వెలుగులోకి వచ్చింది. ఐతే ఇది కేవలం ‘సెక్సువల్ యాక్టివిటీ’ తప్ప మహిళపై జరిగిన ప్రత్యక్ష అత్యాచారం కాదని నమ్మించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నట్లున్నది. నార్వేలో అత్యాచారం, అత్యాచార ప్రయత్నం చేసినవారికి కనీసం 10 సంవత్సరాలు చట్టబద్ధంగా జైలుశిక్ష పడుతుంది. గడచిన సోమవారంనాడు రాత్రి హిబీని మొదటి రేప్ కేసులో అరెస్టు చేశారు. అపస్మారకస్థితిలో లేదా ప్రతిఘటించడానికి అవకాశంలేని దశలో జరిగిన అత్యాచారం కింద ఈ అరెస్టు జరిగింది. హిబీ తన గరల్ ఫ్రెండ్ ఇంటికివెళ్ళి అత్యాచారం చేశాడు. ఐతే రెండోసారి మరో మహిళపై అత్యాచారం చేసిన విషయాన్ని అతగాడు అంగీకరించడంలేదట! కాగా నార్వేదేశ రాణి హాకోన్ దీనిపై స్పందిస్తూ, తన కుమారుడు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నాడనీ, ఈ విషయాలను చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నాననీ, ఇక న్యాయ వ్యవస్థ కూడా తనపని తాను చేసేందుకు అవకాశం ఇవ్వాల్సి ఉందని వ్యాఖ్యానించారు.

## తుపాకుల మోత(మొదటి పేజీ తరువాయి)

నుండి ప్రధాన రహదార్లకు చేరుకునే కచ్చ దార్లు, గోదావరి ఫెర్రీ పాయింట్లపై నిఘా పెట్టారు. వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. మావోయిస్టులు పార్టీకి చెందిన సభ్యులు తలదాచుకునేందుకు తెలంగాణ అటవీ ప్రాంతంలోనికి అడుగుపెట్టే అవకాసం ఉన్నట్లు నిఘావర్గాలు ఇప్పటికే పలుమార్లు హెచ్చరించిన నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్‌ఆంధ్రాతెలంగాణఒడిస్సా రాష్ట్రాల్లో హై అలెర్ట్ ప్రకటించారు. జాతీయ రహదార్లను తమ ఆదీనంలోనికి తీసుకున్న పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారం.

**ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో శాంతి నెలకొంటోంది : సిఎం విష్ణుదేవ్ సాయి**

వరుస ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి భద్రతా బలగాలను ప్రశంసించారు. మావోయిస్టుల ఏరివేతతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో శాంతి నెలకొనడంతో పాటు అభివృద్ధి వేగం పుంజుకుంటుందని ప్రకటించారు. రాష్ట్రంలో నివశించే అన్ని వర్గాల పౌరులకు భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. నక్సలైట్లను తుడిచిపెట్టేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పనిచేస్తున్నాయని, మావోయిస్టుల నిర్మూలన ఖాయమని చెబుతూ శాంతి, ప్రగతి యుగతంతో పాటు అభివృద్ధి శకం మొదలవనుందని అన్నారు. 2026 మార్చి చివరి నాటికి రాష్ట్రంలో మావోయిస్టు పార్టీని నిర్మూలించాలని కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమీత్‌షా నిర్దేశించిన లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు.

## రోజుకు 14 మంది(మొదటి పేజీ తరువాయి)

సోమవారం నుండి తిరిగి తన విచారణను చేపట్టబోతున్నారు. ఇప్పటిదాకా బ్యారేజీల ప్రణాళిక, నిర్మాణానికి సంబంధించిన వ్యక్తులు, ఏజెన్సీల నుండి సమాచార సేకరణకు సంబంధించిన ప్రాథమిక కసరత్తును కమిషన్ పూర్తి చేసింది. ఇంజినీరింగ్ అధికారుల నుంచి అఫిడవిట్‌లు సేకరించిన కమిషన్ ఇంకా వేగంగా ముందుకు వెళ్లాలని, రోజుకు కనీసం 14 మంది చొప్పున విచారణకు పిలువాలని నిర్ణయం తీసుకుంది.

**కమిషన్‌కు చేరుతున్న అన్ని రకాల డాక్యుమెంట్స్ :**

గత జులై మొదటి వారం నుంచి పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని కమిషన్ బహిరంగ విచారణను నిర్వహిస్తు వస్తోంది. ఇప్పటికే విచారించిన వారి వద్ద నుండి అన్ని రకాల డాక్యుమెంట్లు కాళేశ్వరం కమిషన్ సేకరిస్తు వస్తోంది. ఒకటి రెండు మినహా చాలా వరకు అన్ని డాక్యుమెంట్లు అందినట్లు తెలుస్తోంది. దీంతో రెండో దఫా విచారణలో భాగంగా ఈ సారి ఇంజనీర్లు, ఎన్‌జిఓలు, బ్యూరోక్రాట్లను విచారించాలని కమిషన్ భావిస్తోంది. ఇప్పటి దాకా ఒకరిద్దరినే రోజు వారీగా విచారిస్తూ వచ్చిన కమిషన్ మరోసారి ప్రభుత్వం కొంత ఆలస్యంగా గడువు పెంచడంతో ఆ సమయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సోమవారం నుంచి ఇక విచారణను వేగవంతం చేయనుంది. ఈ సారి కనీసం 52 మంది ఇంజనీర్లను ప్రశ్నించనుంది. సోమవారం 14 మందిని, మంగళవారం మరో 14 మంది ఇంజనీర్లను విచారణకు రావాల్సిందిగా కమిషన్ ఇప్పటికే ఆదేశించింది. కిందటి సారి విచారించిన వారిని కాకుండా కొత్తగా వచ్చే వారినే ఈ సారి విచారించనున్నారు.

## భారీ పెట్టుబడులు (మొదటి పేజీ తరువాయి)

వీలుగా స్థలాలను కేటాయించటంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో ఈ 6 కంపెనీలు కలిసి దాదాపు రూ.5260 కోట్లు పెట్టుబడులు పెట్టనుండగా వీటి ద్వారా ఫార్మా రంగంలో 12,490 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించనుంది. ఎంవోయూల ఒప్పందాల ప్రకారం ఎంఎస్‌ఎన్ లాబోరేటరీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ సైతం నెలకొల్పనుంది. లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా ఫార్ములేషన్ యూనిట్లు నెలకొల్పుతాయి. గ్లాండ్ పార్మా ఆర్ అండ్ డీ సెంటర్, ఇంజెక్టబుల్స్, డ్రగ్ సబ్బన్స్ మాన్యుఫాక్చర్ యూనిట్లను స్థాపించనుండగా డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ ఇంజెక్టబుల్, బయో సిమిలర్ల యూనిట్ ఏర్పాటు చేయనుంది. హెటిరో ల్యాబ్స్ ఫినిషిడ్ డోస్, ఇంజక్టబుల్ తయారీ పరిశ్రమ నెలకొల్పనుంది.

## గిరిజనుల దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి)

ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనులను గొడ్డలితో అతి కిరాతకంగా నరికి చంపారు. మృతుల్లో ఒకరైన ఉయిక రమేష్(35) పేరూరు పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్నారు. ఇంట్లో నిద్రిస్తున్న ఉయిక రమేష్‌పై మావోయిస్టులు దాడిచేస్తుండగా, అడ్డుకోబోయిన ఆయన భార్య రాంబాయిపై కూడా దాడిచేశారు. మంచంపై పడుకున్న రమేష్‌ను మట్టుపెట్టారు. ఇదే గ్రామానికి చెందిన ఉయిక అర్జున్(38) అనే గిరిజన వ్యక్తిని సుమారు రాత్రి 11.30 నిమిషాల సమయంలో హతమార్చారు. సాయుధులైన ఆరుగురు మావోయిస్టులు రెండు గ్రూపులుగా విడిపోయి ఇద్దరినీ ఒకే సమయంలో గొడ్డలితో నరికి చంపారు.

ఉయిక అర్జున్ తలుపు గడి పెట్టుకొని ఇంట్లో నిద్రిస్తుండగా తలుపులు బద్దలు కొట్టి ఇంటి నుండి బయటికి లాక్కొస్తుంటే వదిలిపెట్టమని అర్జున్ భార్య సావిత్రి ప్రాధేయపడినా వదిలిపెట్టకుండా ఆమెను పక్కకు నెట్టేసి గొడ్డలితో దాడి చేసి కత్తులతో పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఉయిక రమేష్ కొనఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా కుటుంబ సభ్యులు 108 సహాయంతో ఏటూరు నాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. ఈ ఇద్దరు వ్యక్తులు కూడా పోలీసులకు ఇన్‌ఫార్మర్లుగా మారి గత కొద్ది సంవత్సరాలుగా మావోయిస్టు కదలికలను పోలీసులకు చేరవేస్తూ మావోయిస్టులపై దాడులకు కారకులు అయ్యారని, పలుమార్లు హెచ్చరించినా పద్ధతి మార్చుకోకపోవడంతో హతమార్చడం జరిగిందని వాజేడు వెంకటాపురం ఏరియా కార్యదర్శి శాంత పేరుతో విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. దీంతో ఏజెన్సీ ప్రాంతవాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎన్నడూ కనీవినని రీతిలో మండల కేంద్రంలో మావోయిస్టులు ఈ ఘాతుకానికి పాల్పడడంతో భయానక వాతావరణం ఏర్పడింది. క్షణక్షణం భయం భయంగా ఉంది అంటూ ఏజెన్సీ ప్రాంతవాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఘటన జరిగిన తరువాత అక్కడి గ్రామస్తులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి వెళ్లకుండా పంచాయతీ సిబ్బందితో మృతి దేహాన్ని ఏటూరు నాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. మావోయిస్టుల ఘాతకానికి బలైన వ్యక్తుల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. దీనితో పెనుగోలు గ్రామంలో విషాదశాయలు అలుముకున్నాయి.

**అప్రమత్తమైన పోలీసులు**

ఎన్నడూ లేని రీతులో మావోయిస్టులు ఆదివాసి గిరిజన బిడ్డలపై హత్యాకాండకు తెర లేపడంతో ములుగు పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. టార్గెట్‌లో ఉన్న నాయకులకు సమాచారం అందించి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని తెలిపినట్లు సమాచారం. అలాగే ములుగు జిల్లా వాజేడు పరిధిలో పోలీసులు నిఘా పెంచారు. ఒక్కసారిగా మావోయిస్టుల చేతిలో ఇద్దరు హతం కావడంతో పోలీసులకు సవాల్‌గా మారింది. దీంతో జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టారు.

## నిర్ణయం స్పీకర్‌దే

(మొదటి పేజీ తరువాయి)

చేయాలంటూ సెప్టెంబర్ 9న హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును ద్విసభ్య ధర్మాసనం కొట్టివేసింది. స్పీకర్ ముందు పిటిషన్లు పెండింగ్లో ఉండగా కోర్టులు జోక్యం చేసుకోలేవని తేల్చి చెప్పింది. రాజ్యాంగపరంగా స్పీకర్ అత్యున్నత స్థాయి పదవని, ఆ పదవిలో విధులు నిర్వహించే వారికి కోర్టులు ఉత్తర్వులు జారీ చేయబోవని స్పష్టం చేసింది. రాజ్యాంగ బద్ధంగా స్పీకర్ రూల్ ఆఫ్ లా మేరకే విధులు నిర్వహిస్తారని, అయితే, పిటిషన్లపై స్పీకర్ విచారణ పూర్తి చేస్తే బాధ్యత స్పీకర్‌దేనని వెల్లడించింది. స్పీకర్ ముందున్న ఆ పిటిషన్ల విషయంలో కోర్టులు జోక్యం చేసుకునేందుకు రాజ్యాంగం వీలుకల్పించలేదని స్పష్టం చేసింది. ఇప్పటి వరకు వేర్వేరు కేసుల్లో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం కూడా స్పీకర్కు కోర్టులు ఆదేశాలు జారీకి ఆస్కారమే లేదని వెల్లడించింది. ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్, స్టేషన్ఘన్పూర్ నుంచి కడియం శ్రీహరి, కొత్తగూడెం నుంచి తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ తరఫున కొద్ది రోజులకే కాంగ్రెస్ పార్టీలో చేర డాన్ని సవాలు చేస్తూ వేర్వేరుగా దాఖలైన పిటిషన్లపై శుక్రవారం హైకోర్టు 78 పేజీల కీలక తీర్పును వెలువరించింది. కడియం, తెల్లంలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఖైరతాబాద్ నుంచి గెలిచి కాంగ్రెస్లో చేరిన దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్రెడ్డి పిటిషన్లు దాఖలు వేశారు. దానంను అనర్హుడిగా ప్రకటించానే పిటిషన్ను స్పీకర్కు ఇచ్చేందుకు ప్రయత్నిస్తే ఫలితం లేకపోయిందంటూ బీజేపీ శాసన సభా పక్ష నేత మహేశ్వర్రెడ్డి వేర్వేరుగా పిటిషన్లు వేశారు. వీటిని విచారణ జరిపిన సింగిల్ జడ్జి జస్టిస్ బి.విజయ్సేన్రెడ్డి, పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారనే అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ను నాలుగు వారాల్లో ఖరారు చేయాలని సెప్టెంబర్ 9న తీర్పు చెప్పారు. ఈ తీర్పును రద్దు చేయాలని అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్లు రెంటింటిపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్రావు ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది.

## అడ్డుకోవడమే మా బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

చెరువుల సమస్యలు వంటి అంశాలపై చర్చించామన్నారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, నాలాల పునరుద్ధరించాలనే అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నామని రంగనాథ్ చెప్పారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లుతామని తెలిపారు. చెరువులలో నీటి విస్తీర్ణం, సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లు, విలేజ్ మ్యాప్‌లను కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. చెరువులను కపాడుకోవడానికి ప్రజలను భాగం చేయించాలని, ఇక నుంచి ఎఫ్‌టిఎల్‌లో నిర్మాణాలు రాకుండా చూసుకుంటామన్నారు. తప్పుడు అనుమతులు ఇచ్చినవి, అనుమతులు రద్దు చేసిన ఇళ్లను మాత్రమే హైడ్రా కూల్చివేసిందన్నారు. అనుమతులు లేకుండా ఉన్న ఇళ్లు, పెద్దవాళ్లవైనా, పేదలవైనా కూల్చక తప్పదన్నారు. కొంతమందిపై చర్యలు తీసుకోవడం వల్లే హైడ్రా చేసే పని అందరికీ తెలిసిందన్నారు. ప్రజల్లో ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లపై అవగాహన వచ్చిందన్నారు. దీనిపై చర్చ కూడా జరుగుతోందన్నారు. బెంగళూరులో చెరువుల పరిరక్షణ బాగుందన్నారు. అక్కడ పర్యటించి అధ్యయనం చేశామన్నారు. చెరువుల పునరుద్ధరణకు అయ్యే ఖర్చు అంతా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. సర్వే ఆఫ్ ఇండియా, అలుగు హైట్, విలేజ్ మ్యాప్‌లు, లేక్ స్ప్రెడ్ డేటాలను పరిగణలోకి తీసుకొని చెరువులకు ఎఫ్‌టిఎల్ నిర్ధారిస్తామన్నారు. శిఖం భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని, బతుకమ్మకుంటలో ప్రస్తుతం మిగిలిన భూమిలోనే చెరువును అభివృద్ధి చేస్తున్నామన్నారు. కొందరు కోర్టుకు వెళ్లి స్టేటస్ కో ఆర్డర్ తీసుకొచ్చారని, తాము కోర్టులో కౌంటర్ వేసి, కోర్డు ఆర్డర్ వెకేట్ చేయించి, త్వరలో పునరుద్ధరిస్తామని స్పష్టం రంగనాథ్ చెప్పారు. అమీన్‌పూర్ చెరువు తూములు మూసివేయడం వల్లే లేఔట్‌లు మునిగాయి, ఎఫ్‌టిఎల్ లెవెల్ పరిగణలోకి తీసుకొని చెరువులు సర్వే చేయిస్తామన్నారు.

ఇక నుంచి ఎఫ్‌టిఎల్‌లో నిర్మాణం చేపడితే రానున్న అలర్ట్..

ఎఫ్‌టిఎల్ పరిధి నిర్ధారించాక ఏదైనా నిర్మాణం చేపడితే అలర్ట్ వస్తుందన్నారు. అక్రమ నిర్మాణాల నియంత్రణకు అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు ఎన్నో ఆక్రమణలు జరిగాయని, ఇకపై అలా జరగకుండా అడ్డుకోవడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. హైడ్రా పనితీరు కారణంగా ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. చెరువులు ఆక్రమణకు గురికాకుండా స్థానికులు కూడా పెడుతున్నారని రంగనాథ్ చెప్పారు.

**జిహెచ్‌ఎంసిలోహైడ్రా భాగం కాదు..**

జిహెచ్‌ఎంసిలోహైడ్రా భాగం కాదన్నారు. ఇది వరకు ఈవిడిఎం పేరుతో జిహెచ్‌ఎంసిలో భాగంగా ఉండేదన్నారు. అప్పుడు ఐఏఎస్‌లు కమిషనర్లు ఉండేవారన్నారు. ఇప్పుడు ప్రత్యేక విభాగంగా ఏర్పడిందన్నారు. హైడ్రాకు మొదటి కమిషనర్‌గా ఉండటం సంతోషంగా ఉందన్నారు. దేశంలోనే మొదటి సారి హైడ్రా తీసుకొచ్చారన్నారు. కేవలం జిహెచ్‌ఎంసిలో మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న మరో 27 మునిసిపాలిటీల పరిధిలో హైడ్రా పనిచేస్తుందన్నారు. చెరువులు, ప్రభుత్వ స్థలాలు, ఆక్రమణలకు గురవుతున్నాయని, వాటికోసం హైడ్రా పనిచేస్తుందన్నారు. హైదరాబాద్ అంటేనే గొలుసు కట్టు చెరువులు, ఒక చెరువుకు మరో చెరువుకు అనుసంధానం ఉండేదన్నారు. ఇప్పుడు అనుసంధానం లేకుండా పోయిందన్నారు. నాలాలు కూడా సరిగా లేవన్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఈఎన్‌సిలు మురళీధర్, కె.సురేష్ కుమార్, ఆర్.శ్రీధర్, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ కె.కిషన్, టిజి పిసిబి సైటిస్ట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నీరు మున్నీరే



(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రజల విశ్వాసం కోల్పోక ముందే కెసిఆర్ ఫాంహౌజ్ నుండి బయటకు రావాలని హితవు పలికారు. అయితే అనాధలుగా మారిన నిర్వాసితులను సిఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ఆదుకునేలా దృష్టి పెట్టి ప్రతి ఊరికి ఒక పాఠశాల, స్మశాన వాటిక, తాగునీటి వసతులు, అర్హులందరికీ ప్యాకేజీ కల్పించేలా చర్యలు చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ సిపిఐ ఇంచార్జి శివలింగు కృష్ణ అధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి మంద పవన్, మాజీ కార్యదర్శి దయానంద రెడ్డి, నాయకులు స్వర్గం రాజేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాకు తరలింపు?

(మొదటి పేజీ తరువాయి)

లాభాలు దండుకునే ఉద్దేశంతో రూ.1,750 కోట్ల మేరకు వారికి లంచాలు చెల్లించారని న్యూయార్క్ కోర్టులో అభియోగాలు మోపారు. ఈ విషయంపై ఇండో–అమెరికన్ అటార్నీ రవి బాత్రా గురువారంనాడు పిటిఐ వార్తాసంస్థతో మాట్లాడుతూ, ‘‘అదానీ, మిగిలిన ఏడుగురినీ శిక్షించేందుకు వీలుగా అరెస్టు వారెంట్లు తీసుకునే హక్కు అమెరికాకు చెందిన అటార్నీ బ్రేయోన్ పేస్‌కు ఉంది. వారు ఏ దేశంలో నివసిస్తున్నారో ఆ దేశానికి వెళ్ళి వారికి అరెస్టు వారెంట్లు అందజేసే హక్కుంది’’ అన్నారు. భారత్–అమెరికా మధ్య నిందితులను, నేరస్తులను తరలించుకుని తీసుకువెళ్ళేందుకు 1997లోనే ఒక ఒప్పందం జరిగింది. అందువల్ల ఈ ఒప్పందం ప్రకారం వారిని తరలించే అవకాశం ఉంది.‘‘ఒకవేళ అరెస్టు వారెంట్ జారీ చేసిన దేశానికీ, అభియోగాలు ఎదుర్కొనే నిందితుడు నివసించే దేశానికీ మధ్య గనుక అపరాధులను తరలించేందుకు వీలైన ఒప్పందం జరగకపోతే అప్పుడు సార్వభౌమాధికార దేశాలమధ్య ఉండే ద్వైపాక్షిక కాంట్రాక్టు కింద నిందితుడు నివసించే దేశం వారెంట్ జారీ చేసిన అమెరికా చట్టాలను గౌరవించి కట్టుబడి ఉండాల్సిందే’’ అని కూడా రవి బాత్రా చెప్పారు. ఐతే నిందితుణ్ణి తరలించుకువెళ్ళడం ఆగిపోవడం అత్యంత అరుదైన సంఘటనగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిలీ దేశ మాజీ అధ్యక్షుడు అగస్టో పినోచెట్ ఉదంతాన్ని ఆయన ప్రస్తావించారు. మానవతా దృక్పథం ప్రాతిపదికపై బ్రిటన్ ఆయనను తరలించలేదనీ, ఐదే అదానీ, మరో ఏడుగురిని అమెరికాకు తరలించే ఈ కేసులో ఈ ఉదాహరణను వర్తింపజేయలేమని ఆయన స్పష్టం చేశారు.

## ప్రపంచస్థాయిలో దిగజారిన..
# మోదీ ప్రభుత్వ ప్రతిష్ట



సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ప్రధాని నరేంద్రమోదీ నూతన ఆర్థిక విధానాలతో కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను దోచి పెడుతున్నారని, ముడుపుల కేసులో అదానీని అరెస్ట్ చేయాలని అమెరికా ప్రభుత్వం జారీ చేసిన హెచ్చరికలు ఆయన్ను పెంచిపోషించిన మోదీ ప్రభుత్వం ప్రతిష్టను ప్రపంచస్థాయిలో దిగజార్చిందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ధ్వజమెత్తారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయం ఎడ్ల గురవారెడ్డి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నీరవ్ మోదీ, విజయ్ మాల్యాలు ఎక్కడ తలదాచుకున్నారని? ప్రధాని మోదీ బ్రిటీష్ ప్రభుత్వానికి చేసిన అభ్యర్థనలో వారిని అప్పగించాలని వేడుకున్నారని, మోదీ దిగజారుడు రాజకీయాలతో దేశ ప్రతిష్టను దిగజారుస్తున్నారని ఆరోపించారు. అదాని నిజ స్వరూపం బయటపడిందన్నారు. అదాని కోట్ల రూపాయల ముడుపులు ఇచ్చి సంపాదిస్తే అమెరికా ప్రభుత్వం కేసులతో అరెస్టు చేయాలని హెచ్చరిక జారీ చేసిందన్నారు. అదాని కార్పొరేట్ శక్తులు దేశ సహజ వనరులను కొల్లగొట్టి కోట్ల రూపాయలను ఆర్జించినట్లు తెలిపారు. మోదీ సర్కార్ పేదప్రజలను విస్మరించి కార్పొరేట్‌కు రెడ్ కార్పెట్ పర్చినందువల్లే ఈసారి ప్రజలు మోదీకి సంపూర్ణ మెజార్టీ ఇవ్వలేదన్నారు. 'చావుతప్పి కన్ను లొట్టపోయిన' చందంగా కొన్ని పార్టీలను కలుపుకొని కూటమిగా మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం గమనార్హమన్నారు. మోదీ సర్కార్ తమ ఇష్టానుసారంగా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పరిపాలన సాగిస్తోందన్నారు. అన్నిరకాల వస్తువులపై జిఎస్‌టి అమలు చేస్తున్న మోదీ సర్కార్ పెట్రో, డీజిల్‌పై జిఎస్‌టి వేయటం లేదన్నారు. ఒకే దేశం.. ఒక చట్టం అని, జమిలి ఎన్నికలు అని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని చాడ, కూనంనేని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్య లౌకిక శక్తులు, వామపక్షాలు కలిసి ఒకే వేదికమీదకు రావాల్సిన సమయం ఆసన్నమైందని వారు నొక్కిచెప్పారు. సేవ్ కాన్‌స్ట్యూషన్. సేవ్ డెమోక్రసీ నినాదంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలన ఉత్సవాలకు తాము వ్యతిరేకం కాదని, కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసిన తర్వాతే ఉత్సవాలు జరుపుకుంటే బాగుండేదన్నారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలను సృష్టించేందుకు కొన్ని రాజకీయపార్టీలు కుట్రలు, కుతంత్రాలు చేయడం సహించరానిదన్నారు. బిఆర్‌ఎస్, బిజెపి రెండూ ఒక రహస్య ఎజెండాతో గందరగోళం సృష్టించి రాజకీయ లబ్ధి పొందేందుకు ఆలోచనలు చేస్తున్నారని, వారి ఆటలు సాగవన్నారు. రైతుల భూముల్లో ఫార్మాసిటీని ఏర్పాటు చేయడాన్ని సిపిఐ వ్యతిరేకిస్తుంది అన్నారు. గిరిజనుల భూములను సేకరించడాన్ని బిఆర్‌ఎస్, బిజెపి పార్టీలు తప్పుపడుతూ ప్రజలను రెచ్చగొడుతున్నాయని లగచర్ల సంఘటనను ఉదహరించారు. గిరిజనుల భూములను ఫార్మాసిటీ పేరిట తీసుకోవడం ఆక్షేపణీయమని, భూములను వారికి ప్రభుత్వం అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో మాత్రమే ఫార్మాసిటీని ఏర్పాటు చేయాలి తప్ప రైతుల భూములను బలవంతంగా తీసుకోవడం సమంజసం కాదన్నారు. సిపిఐ అధికారానికి దూరంగా ఉన్న ప్రజలకు చేరువై వారి కష్టాలను తీర్చేందుకు, సమస్యలను పరిష్కరించేందుకు శక్తి వంచనలేని కృషి చేస్తోందని చాడ, కూనంనేని తెలియజేశారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గడిపే మల్లేశం, జిల్లా నాయకులు దయానంద్, వినేష్, కిష్టపురం లక్ష్మణ్, వెంకటేశ్వర్లు, శంకర్, జెర్రిపోతుల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మరో 11 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకమండలి నియామకం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రభుత్వం మరో 11 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాన్ని నియమిస్తు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వీటితో కలిపి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 125 వ్యవసాయమార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గం నియామకాన్ని ప్రభుత్వం పూర్తి చేసింది. 'షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్‌పర్సన్ ఎ.సులోచన, వైస్ చైర్మన్‌గా మహ్మద్ అలీఖాన్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్‌గా కంది తిరుపతిరెడ్డి, వైస్‌చైర్మన్‌గా బంక ఐలయ్య, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్‌గా రొండి రాజు, వైస్ చైర్మన్‌గా కనికరపు రాకేష్‌లను నియమించింది. అదేవిధంగా మేడిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మదం వినోద్‌కుమార్, వైస్ చైర్మన్‌గా మిట్టపల్లి రాజారెడ్డి, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్‌గా బొజ్జ మల్లేషం,కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్‌గా పూండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్‌పర్సన్‌గా పులి శిరీషలను ప్రభుత్వం నియమించింది. కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్‌గా తళ్లపల్లి ప్రభాకర్, పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ భూమన్నగారి పరుశురాం రెడ్డి, వైస్ చైర్మన్‌గా సయ్యద్ అయూబ్ హుస్సేన్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్‌పర్సన్‌గా పాక మనీల, వైస్ చైర్మన్‌గా దేశినేని పండిత్‌రావు, ఆమంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్‌పర్సన్‌గా యాట గీత, వైస్ చైర్మన్‌గా జి.భాస్కర్‌రెడ్డి, వి.సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్‌గా దొంత సుధాకర్, వైస్ చైర్మన్‌గా న్యాదండ్ల రాజ్ కుమార్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా
# పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కార్మిక హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్మిక, సంయుక్త కిసాన్ మోర్చ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చాయి. నాలుగు లేబర్ కోడ్‌లను, వ్యవసాయ వ్యతిరేక మూడు చట్టాలను వెంటనే రద్దు చేయాలని కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు మేరకు ఈనెల 26న హైదరాబాద్ ఇందిరా పార్కు, రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో జరుపతలపెట్టిన మహా నిరసన కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను హైదరాబాద్ హిమాయత్ నగర్ ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్ రాజ్, సిఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సంయుక్త కిసాన్ మోర్చ నాయకులు పశ్యపద్మ, టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకట్ రాములు, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.నరసింహ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చిందన్నారు. లోక్‌సభలో కనీస చర్చ లేకుండానే లేబర్



కోడ్‌ల బిల్లును సంఖ్యాబలం ఉందని ఆమోదింప చేసుకున్నారని విమర్శించారు. వచ్చే ఏప్రిల్ నుంచి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను పెద్ద ఎత్తున తిప్పికొట్టాలన్నారు. 8 పనిగంటల స్థానంలో 12 పనిగంటలు అమలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. కార్మికులకు కనీస సౌకర్యాలైన ఇఎస్ఐ, పిఎఫ్ కూడా అమలుకు నోచుకొని పరిస్థితులు నెలకొంటాయన్నారు. న్యాయమైన హక్కుల కోసం సమ్మె చేసేందుకు వీలు లేకుండా చేశారన్నారు. సమ్మె చేస్తే ఆరునెలలు జైలు, రూ.2 లక్షల జరిమానా విధించేందుకు నాలుగు లేబర్ కోడ్‌లు వెసులుబాటు కల్పించేలా ఉందన్నారు. కేంద్ర పాలకులు దుర్మార్గమైన, నిరంకుశమైన పాలనసాగిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసమే పాలన సాగుతోందని మండిపడ్డారు. రైతు వ్యతిరేక మూడు చట్టాలను పేరుకే రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్‌సిఐ ప్రైవేటీకరణకు చర్యలు ప్రారంభించారన్నారు. కార్మిక వర్గం, రైతుల హక్కులు కాపాడకపోతే దేశంలో ఆహార భద్రత సమస్య ఉత్పన్నం అవుతోందన్నారు. దీనితో ఆకలి చావులు సంభవిస్తాయన్నారు. పంటల గ్యారంటీ చట్టం, రుణ మాఫీ చేసేంత వరకు పోరాటం చేస్తామన్నారు. గ్రామ స్థాయి వరకు కార్మిక వర్గం, రైతు వ్యతిరేక విధానాలను తీసుకుపోవాలన్నారు. రాష్ట్రంలో రైతు భరోసా ఇవ్వలేదని, వ్యవసాయ కార్మికులు ఇస్తామని చెప్పిన రూ.12వేలు ఇవ్వలేదన్నారు. జిల్లా కేంద్రాల్లో కూడా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్మిక వర్గానికి గడ్డురోజులు వచ్చాయన్నారు. భారీ పోరాటాలతోనే నాలుగు లేబర్ కోడ్‌లను అడ్డుకోవాల్సి ఉంటుందన్నారు. రాబోయే రోజులలో జరిగే పోరాటాలలో కార్మికవర్గం త్యాగాలకు సిద్ధం కావాలని నేతలు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా..
# 26న దేశ వ్యాప్త నిరసన ప్రదర్శనలు

ఎటియుసి పిలుపు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న దేశవ్యాపితంగా రాష్ట్ర, జిల్లా కేంద్రాలలో జరిగే నిరసన ఆందోళన కార్యక్రమంలో కార్మికులు, రైతులు, శ్రమ జీవులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర ఆఫీసు బేరర్స్ సమావేశం పిలుపునిచ్చింది. హైదరాబాద్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఎఐటియుసి రాష్ట్ర ఆఫీసు బేరర్స్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి యూసుఫ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజు మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు చేపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త క్రిమినల్ చట్టాలను అమలుచేయటం పూనుకోవడంతో పాటు కార్పొరేట్లకు అనుకూలంగా ఈ బడ్జెట్‌లో రూ.10.20లక్షల కోట్లు రాయితీలు ప్రకటించారన్నారు. అదేవిధంగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో మార్పు తీసుకొచ్చి 4 లేబర్ కోడ్లుగా మార్చుటంతో పాటు, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 47 కోట్ల




మంది కార్మికులకు ఉద్యోగ, ఉపాధి భద్రత, పిఎఫ్, ఇఎస్ఐ లాంటి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి ఏఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ మోదీ ప్రకటించటమే తప్ప రైతు ఆదాయం రెట్టింపు కాకపోగా రుణాల ఊబిలో కూరుకొనిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పూర్తిచేసుకుంటూ విజయోత్సవాలు జరుపుకుంటున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రం అమలుపర్చలేదన్నారు. ఉద్యోగ కార్మికులలో పెరుగుతున్న అసంతృప్తిని వెంటనే పరిష్కరించాలని, నూతన పిఆర్‌సిని అమలు చేయాలన్నారు. అదేవిధంగా అసంఘటితరంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన విధానాన్ని ఇవ్వడంతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేసి, కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన బోర్డుకు నూతన పాలకమండలిని, కనీస వేతనాల బోర్డులో కార్మిక సంఘాల ప్రతినిధులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మొట్టె నర్సింహ్మా, ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య, పి.ప్రేంపావని, కె.ఏసురత్నం, ఉజ్జిని రత్నాకర్ రావు, కార్యదర్శులు ఎస్.విలాస్, పల్లా దేవేందర్ రెడ్డి, సమ్మయ్య, వై.ఓమయ్య, బి.వెంకటేశం, ఓరుగంటి యాదయ్య, మేకల శ్రీనివాస్, యం.డి.ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ రంగ కార్మికుల
# సమస్యలకు పరిష్కారం ఎప్పుడు?

తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నిలదీత

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో నిర్మాణ రంగంలో పని చేస్తున్న లక్షలాది మంది కార్మికులు సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి (ఎఐటియుసి) డిమాండ్ చేసింది. ఇతర రాష్ట్రాలకు చెందిన 2 లక్షలకు పైగా వలస కార్మికులు హైదరాబాద్ ఇతర పట్టణాలలో పనిచేస్తున్నారని, వీరిని వలస కార్మికుల చట్టం కింద నమోదు చేసి వారికి భద్రత, ప్రమాద నష్టపరిహారంతో పాటు రేషన్, తదితర సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. హైదరాబాద్‌లోని ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయం సత్యనారాయణరెడ్డి భవన్‌లో శుక్రవారం యూనియన్ అధ్యక్షులు గన్నారపు రమేష్ అధ్యక్షతన తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఎఐ



టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, యూనియన్ గౌరవాధ్యక్షులు ఉజ్జిని రత్నాకర్‌రావు, రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.
సంక్షేమ బోర్డు నిధులను కార్మికులకు హెల్త్ చెకప్ పేరుతో కోట్ల రూపాయలు దుర్వినియోగం జరుగుతుందని, దీనిపై సమగ్ర విచారణ చేయాలని సమావేశం డిమాండ్ చేసింది. కార్మికులందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలని సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ప్రవీణ్ కుమార్ నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలోను, నిర్మాణ కార్మికులకు నష్టపరిహారం సకాలంలో అందించడం లేదన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్‌లో సభ్యత్వ రెన్యువల్, జరుగటంలేదని, కొత్తగా సభ్యత్వం కూడా నమోదు కావటం లేదని, బిఒసి లాగిన్ పనిచేసే విధంగా చూడాలని ఆయన కోరారు. గత 5ఏళ్లుగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలికి నిబంధనల ప్రకారం పాలకమండలి నియమించటంలేదని, తక్షణమే నిర్మాణ కార్మిక సంఘాల ప్రతినిధులకు ప్రాధాన్యత ఇచ్చి ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2025 ఏప్రిల్‌లోగా రాష్ట్ర మహాసభలు, జిల్లా మహాసభలు జరుపుకోవాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, కార్యదర్శులు పిట్టల సమ్మయ్య, ఎస్.మల్లేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో..
# మందుల కొరత ఉండొద్దు

మంత్రి దామోదర రాజ నరసింహ్మ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత అనేది ఉండకూడదని, ఇందుకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ్మ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల కోసం కొనుగోలు చేసే మందుల ఇండెంట్ దగ్గర నుంచి రోగులకు చేరేవరకు పూర్తి ప్రక్రియను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. సెంట్రల్ మెడికల్ స్టోర్లు, ప్రభుత్వ దవాఖానల్లో ఫార్మసీల బలోపేతం, ఫుడ్ సేఫ్టీ అంశాలపై శుక్రవారం సచివాలయంలో ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ్మ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్‌వి.కర్ణన్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, వైద్య విధానపరిషత్ కమిషనర్, డాక్టర్ అజయ్ కుమార్, పబ్లిక్ హెల్త్ విభాగం అడిషనల్ డైరెక్టర్ అమర్‌సింగ్ నాయక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ్మ మాట్లాడుతూ ఆసుపత్రుల్లో ఉన్న మెడికల్ స్టోర్స్‌కు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని, రద్దీ సమయాల్లో అదనంగా స్టాఫ్‌ను కేటాయించాలన్నారు. అదేవిధంగా ఫార్మసీలో ఏయే మెడిసిన్ అందుబాటులో ఉన్నాయో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. జిల్లాలలో మందుల సరఫరాకు సంబంధించి మేనేజ్‌మెంట్‌లకు డిప్యుటీ డిఎంహెచ్‌ఒలను ఇన్‌ఛార్జీలుగా నియమించాలని మంత్రి ఆదేశించారు.



అధికారుల దగ్గర నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకూ బాధ్యతగా పనిచేయాలని మంత్రి సూచించారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 22 సెంట్రల్ మెడిసిన్ స్టోర్ల పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన ఫుడ్ అందించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫుడ్ సేఫ్టీ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత 10 ఏళ్లలో పెరిగిన హోటళ్ల సంఖ్య, జనాభా సంఖ్యకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. హోటళ్లు, జనాభా సంఖ్యకు అనుగుణంగా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లను నియమిస్తున్నామన్నారు. నాచారం ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌ను ఆధునీకరించడంతో పాటు, వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో కొత్తగా మరో మూడు ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్‌ను మంజూరు చేశామని తెలిపారు.

## టైగర్ రిజర్వుల పరిధిలోని గ్రామాల
# తరలింపు పకడ్బందీగా చేపట్టాలి

అధికారులతో మంత్రి కొండా సురేఖ సుదీర్ఘ సమీక్ష

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అమ్రాబాద్ టైగర్ రిజర్వు, కవ్వాల్ టైగర్ రిజర్వుల పరిధిలో గ్రామాల తరలింపు ప్రక్రియ.. ప్రజల భావోద్వాగాలతో ముడిపడి వున్నందున, ప్రజలకు ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని కల్పిస్తూ పునరావాస ప్రక్రియను చేపట్టాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి, టైగర్ రిజర్వ్స్ గవర్నింగ్ బాడీస్ చైర్‌పర్సన్ కొండా సురేఖ అటవీ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో అమ్రాబాద్, కవ్వాల టైగర్ రిజర్వులపై అటవీ అధికారులతో మంత్రి కొండా సురేఖ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పలు తెగలకు చెందిన ఆదివాసీలకు తమ ఆవాస ప్రాంతాలతో తరతరాలుగా అనుబంధం వుంటుందని, ఈ నేపథ్యంలో వారికి సంపూర్ణమైన నమ్మకాన్ని కల్పిస్తూ, వారి భద్రతకు భరోసానిస్తూ తరలింపు ప్రక్రియను చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ ఉన్నతాధికారులు టైగర్ రిజర్వ్‌ల గవర్నింగ్ బాడీస్, టైగర్ కన్సర్వేషన్ ఫౌండేషన్, గవర్నింగ్ బోర్డుల ఏర్పాటు, పులుల సంరక్షణే లక్ష్యంగా టైగర్ రిజర్వులను అభివృద్ధి చేస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలో చేపడుతున్న గ్రామాల తరలింపు ప్రక్రియపై మంత్రి సురేఖ అధికారులను ఆరా తీశారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలో 26 కోర్ (కేంద్రీకృత)



గ్రామాలుండగా, ప్రస్తుతం వాటిలో 4 గ్రామాల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నట్లు అధికారులకు మంత్రి సురేఖకు వివరించారు. నల్లమల అటవీప్రాంతంలో వున్న తెలంగాణ అమర్‌నాథ్‌గా ప్రసిద్ధిగాంచిన సలేశ్వరం జాతరను భవిష్యత్‌లో చేపట్టనున్న సర్క్యూట్‌లలో చేర్చి, ప్రభుత్వపరంగా యాత్రా సౌకర్యాలను కల్పించే దిశగా కార్యాచరణను అమలుచేయాలని అధికారులను మంత్రి నిర్దేశించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎంఎల్‌ఎ వెడ్మా బొజ్జు పునరావాసం కోసం తరలించిన కుటుంబాలకు శాశ్వత పట్టాలు అందించాలని, రాకపోకల నిమిత్తం గ్రీన్ పాసులు అందించాలని, స్కూల్ ను ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖను కోరారు. ప్రభుత్వ ప్రతిష్ట పెరిగే విధంగా పునరావాస చర్యలు చేపట్టాలని అచ్చంపేట ఎంఎల్‌ఎ వంశీకృష్ణ అధికారులను కోరారు. నిజామాబాద్ రూరల్ ఎంఎల్‌ఎ రేకుపల్లి భూపతి రెడ్డి, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పిసిసిఎఫ్ (హెచ్‌ఓఎఫ్‌ఎఫ్) ఆర్.ఎం.డోబ్రియాల్‌తో జిల్లాల అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆశించిన.. రేవంత్ మార్క్



నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల

**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రం అనేక అంశాలలో దేశంలోనే అగ్రభాగాన ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశానికి మంత్రి తుమ్మల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మంత్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ హాయంలో ప్రజలు కోరుకున్న మార్పు స్పష్టంగా కనబడుతున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ధాన్యం సేకరణలో గతంలో అస్తవ్యస్త విధానాల వల్ల 50 వేల కోట్ల రూపాయల బాకీ పడగా, ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వానాకాలం ధాన్యం సేకరణలో ఎంతో పురోగతి ఉందని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం అగ్ర భాగాన నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు తీర్చేందుకు సమస్యలను జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 40 లక్షల ఎకరాలలో సన్నధాన్యాన్ని పండించడం జరిగిందని, ధాన్యంతో పాటు, సమగ్ర కుటుంబ సర్వే తదితర అంశాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందన్నారు. ఎందులోనూ గత ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం వెనుకబడి లేదని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 30న ఐఎఎల్ రాష్ట్ర మహాసభలు

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) రాష్ట్ర ద్వితీయ మహాసభలు నవంబర్ 30, డిసెంబర్ 1వ తేదీలలో హన్మకొండలో జరగనున్నట్లు ఐఎఎల్ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ తెలిపారు. మహాసభలను విజయవంతం చేయాలని న్యాయవాదులకు ఆయన పిలుపునిచ్చారు. ఐఎఎల్ రాష్ట్ర మహాసభల పోస్టర్, కరపత్రాలను శుక్రవారం హైకోర్టులో ఆవిష్కరించారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.రవీందర్‌రెడ్డి, కార్యదర్శి శాంతి భూషణ్, మాజీ ఉపాధ్యక్షుడు ముంతాజ్ పాషా, బార్ కౌన్సిల్ సభ్యులు డి.జనార్ధన్, ప్రముఖ హైకోర్టు న్యాయవాదులు డి.లింగారావు, బి.ప్రభాకర్ రెడ్డి, తిమోతి, ఐఎఎల్ నాయకులు కె.వి.ఎల్. పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖకు 37 మంది జూనియర్ అసిస్టెంట్ల కేటాయింపు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గ్రూప్4 ద్వారా ఎంపికైన ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న 37 మందిని ఎక్సైజ్ శాఖకు కేటాయించారు. గ్రూప్ 4కు ఎంపికైన 37 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కార్యక్రమం శుక్రవారం ఎగ్జిబిషన్ గ్రౌండ్లోని శంకర్ జీ అడిటోరియంలో జరిగింది.గ్రూపు 4 ద్వారా జూనియర్ అసిసేంట్ల ఉద్యోగాలకు ఎంపికైనా అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కార్యక్రమానికి 35 మంది అభ్యర్థులు హాజరయ్యారు. సిడి జోన్ 6 పరిధిలో ఉండే హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్ , సంగరెడ్డి ప్రాంతాల్లో ఉన్న అబ్కారీ ఎక్సైజ్ శాఖకు 37 మంది అభ్యర్థులను అలాట్మెంట్ చేశారు. ఈ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఎక్సైజ్ అడిషనర్ కమిషనర్ అజయ్‌రావు, ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ (అడ్మిస్టేషన్) కెఎబి శాస్త్రీ, డిప్యూటి కమిషనర్ (హెడ్ క్వార్టర్స్) రఘురాం , అసిస్టేంట్ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో జరిగాయి. గ్రూప్ 4 ద్వారా ఎంపికైన 37 మందికి అభ్యర్థులకు 35 మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కు హాజరయ్యారు.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్), సౌత్ జోన్.
NIT.No. 05/SE(P)SZ/GHMC/2024-25, 'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 21.11.2024 (6వ పిలుపు)
పని పేరు: జిహెచ్‌ఎంసి, రాజేంద్రనగర్ సర్కిల్‌లోని జావియా, శాస్త్రిపురం రిజర్వాయరు సమీపంలో సిసి రోడ్డు వేయుట & జారి పడుతున్న బండరాళ్ల వైపు రిటర్నింగ్ వాల్ నిర్మించడం వలన మిగిలిపోయిన సిసి రోడ్డు పనులు చేయడం (6వ పిలుపు). బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేది & సమయం / డౌన్‌లోడ్ ప్రారంభ తేది: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 28.11.2024న మ.12.00గం.ల నుండి, బిడ్స్ స్వీకరణకు ఆఖరి తేదీ & సమయం: 13.12.2024న మ.02.30గం.ల వరకు. సంప్రదించవలసిన చిరునామా మరియు సెల్ నం.: సూపరింటెండింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) కార్యాలయం, సౌత్ జోన్, జిహెచ్‌ఎంసి. సెల్: 7337364207. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) కార్యాలయం, సౌత్ జోన్, జిహెచ్‌ఎంసి.
DIPR R.O. No. : 6942-PP/CL/ADVT/1/2024-25, Date: 22-11-2024

# ఫోకస్

# సైన్స్

## ఒకటికాదు... రెండు బ్రౌన్ డ్వార్ఫ్‌లు

సుమారు మూడు దశాబ్దాల క్రితం అంతరిక్షంలో నక్షత్రాన్ని పోలిన గ్రహం వంటి ఆకారాన్ని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. దానికి ^గ్లీస్ 229 బి& అని పేరుపెట్టారు. అయితే, అది ఒకటికాదు... ఒకదానిచుట్టూ మరొకటిగా తిరిగే జంట ఆకారాలని బయటపడింది. 30 సంవత్సరాల క్రితం కనుకొన్న మొదటి బ్రౌన్ డ్వార్ఫ్ (గోధుమ రంగు మరిగుజ్జు ఆకారం) ఒకటికాదని, కవలలని గుర్తించి ఇశ్చర్యచకితులయ్యారు. ఈ బ్రౌన్ డార్ఫ్‌ను విఫలమైన నక్షత్రం అని కూడా పిలుస్తారు. అంటే, నక్షత్రం పూర్తిగా ఏర్పడకుండా, మధ్యలోనే నిలిచిపోతుంది. అది గ్రహం కాదు... నక్షత్రం కూడా కాదు... రెంటికీ మధ్యగా చిత్రమైన ఆకారాన్ని, లక్షణాలను కలిగి ఉంటుంది. ఇవి మరిమాణంలో, మన సౌర కుటుంబంలోని బృహస్పతి వంటి పెద్ద గ్రహం కంటే పెద్దవిగా, చిన్న నక్షత్రం కంటే చిన్నవిగా ఉంటాయి. ఇవి గ్రహంలా కాకుండా, నక్షత్రం వంటి పదార్థాన్ని కూడబెట్టుకుంటాయి. వాటి వాతావరణంలో అవక్షేపణలతో తయారైన మేఘాలు కూడా ఉంటాయి. అయితే, భూమిపై ఉండే మేఘాల మాదిరి కాకుండా, గోధుమ మరిగుజ్జులపై ఉండే మేఘాలు చాలా వేడిగా ఉంటాయి. ఇవి సిలికాన్ కణాలతో ఏర్పడతాయి. అంటే, ఇవి గ్రహాల కంటే మరింత ప్రభావవంతంగా తేలికైన హైడ్రోజన హీలియం వంటి మూలకాలను కలిగి ఉంటాయి. సాపేక్షంగా వీటిపై లోహాలు ఉనికి చాలా తక్కువ. దాదాపుగా లోహాలు ఉండవని చెప్పవచ్చు. అణు ఇంధనాన్ని మండించడానికి, నక్షత్రాల కాంతిని ప్రసరింపచేయడానికి ఈ మరిగుజ్జు ఆకారాలకు తగినంత ద్రవ్యరాశి లేదు. నక్షత్రాలపై ఉండాల్సిన ద్రవ్యరాశి లేనందువల్ల వీటిని విఫల నక్షత్రాలుగా పేర్కొంటారు. అంతేకాదు, నక్షత్రాల మాదిరిగా హైడ్రోజన్ థర్మోన్యూక్లియర్ ఫ్యూజన్ ద్వారా స్థిరమైన ప్రకాశాన్ని బ్రౌన్ డార్ఫ్‌లు పొందలేదు. నక్షత్రాలు, బ్రౌన్ డార్ఫ్‌లు రెండూ వాటి ఆవిర్భావం మొదట్లో, కొన్ని మిలియన్ సంవత్సరాల సంవత్సరాల వరకూ డ్యూటెరియం (ఉదజని యొక్క అరుదైన ఐసోటోప్) కలయిక ద్వారా శక్తిని ఉత్పత్తి చేస్తాయి. ఒక ప్రోటాన్, ఒక న్యూట్రాన్‌తో, న్యూక్లియస్‌తో కూడిన హైట్రోజన్ యొక్క ఐసోటోప్‌ను డ్యూటెరియం అంటారు. ఇది ఒక సాధారణ హైడ్రోజన (ఒక ప్రొటాన్) కేంద్రకం కంటే రెట్టింపు ద్రవ్యరాశిని కలిగి ఉంటుంది.





## డైనోసార్లను తుడిచిపెట్టిన గ్రహశకలాలు!

సుమారు 6.6 కోట్ల సంవత్సరాల కిందట భూమిని ఓ భారీ గ్రహశకలం ఢీకొట్టి, డైనోసార్లను తుచిపెట్టేసిందని శాస్త్రవేత్తలు ఒక నిర్ధారణకు వచ్చారు. అయితే, తాజా అధ్యయనాలు మాత్రం, ఓ భారీ గ్రహకలంతోపాటు, మరో చిన్న గ్రహశకలం కూడా భూమిని తాకిందని స్పష్టం చేస్తున్నది. హెరియట్‌వాట్ యూనివర్శిటీకి చెందిన డాక్టర్ ఉయిస్టియన్ నికల్సన్ బృందం జరిపిన అధ్యయనం తన వాదనకు నిదర్శనంగా పశ్చిమ ఆఫ్రికా తీరంలోని అట్లాంటిక్ మహాసముద్రంలో కనుగొన్న పెద్ద బిలాన్ని చూపుతున్నారు. అంతరిక్ష శిల సముద్రంలో పడడంతో ఈ బిలం ఏర్పడిందని వారి వాదన. ఆ సమయంలో సుమారు 800 మీటర్ల ఎత్తులో అలలు ఎగసిపడి ఉంటాయని, అతిపెద్ద సునామీ వచ్చి ఉంటుందని వారు అభిప్రాయపడుతున్నారు. అట్లాంటిక్ మహాసముద్రంలో ఏర్పడిన 9 కిలోమీటర్ల వైశాల్యం గల 'చిక్సులబ్ బిలం' ఏర్పడానికి మాత్రం గ్రహశకలం ఢీకొనడమే కారణమని వారు నిర్ధారించారు. ఒకటికా వచ్చు... లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలో కావచ్చు.. గ్రహశకలాలు ఢీకొనడం వల్లే భూమిమీద డైనోసార్లతో పాటు పలు రకాల జీవజాలం నాశనమైందని దాదాపు శాస్త్రవేత్తలంతా అంగీకరిస్తున్నారు. ఆ కారణంగానే సునామీలు, ప్రళయాలు ఏర్పడ్డాయని సూత్రీకరిస్తున్నారు. డైనోసార్లు అంతరించిపోయిన (క్రెటాషియస్ పిరీయడ్) సమయంలోనే ఈ చిన్న గ్రహశకలం భూమిని తాకిందని తాజా అధ్యయనం కొత్త సిద్ధాంతాన్ని తెరపైకి తీసుకొచ్చింది.

## ప్రయోగశాలలో ప్రాణంపోసుకున్న మూలకణం!





సృష్టికి ప్రతిసృష్టి చేయడంలో శాస్త్రవేత్తలు మరో అడుగు ముందుకేశారు. విస్తృతంగా జరుగుతున్న పరిశోధనలను బ్రిటన్‌లోని క్వీన్ మేరీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిపుణులు బృందం కొత్త పుంతలు తొక్కించింది. ప్రయోగశాలలో ఎలుక జాతి మూల కణాన్ని సృష్టించి సంచలనం రేపింది. ప్రాచీన మూల కణాల ఆధారంగా మూలకణాన్ని అభివృద్ధి చేశారు. 'నేచర్ కమ్యూనికేషన్స్' పత్రికలో ప్రచురించిన పరిశోధనా నివేదికను అనుసరించి, కొన్నివేల శతాబ్దాల క్రితం నాటి మూలకణాన్ని అధ్యయనం చేసేందుకు, దాని ఆధారిత ప్రయోగాలు జరిగాయి. ఈ క్రమంలోనే మూల కణం ద్వారా ఎలుక మూలకణాన్ని సృష్టించారు. ఈ ఫలితాలపై మరింత లోతైన అధ్యయనం జరిగితే, మూల కణంపై ఇప్పటి వరకూ ఉన్న అంచనాలు, సిద్ధాంతాలను మార్చుకోవాల్సి వస్తుందని అంటున్నారు. టెస్టుట్యూబ్ బేబీ, క్లోనింగ్ విధానాలకు భిన్నంగా, స్టెమ్ సెల్ లేదా మూల కణాన్ని వినియోగించడం ప్రారంభమైతే, ప్రాణుల జన్యు మార్పు సాధ్యమవుతుంది.

## బాక్టీరియాకూ జ్ఞాపక శక్తి!



ఆశ్చర్యం కలిగించినప్పటికీ, బాక్టీరియాకు కూడా గతాన్ని జ్ఞాపకం పెట్టుకుంటుంది. ప్రత్యేకించి యాంటీబయాటిక్ నిరోధకతకు సంబంధించిన బాక్టీరియల్ జ్ఞాపకాలు వాటి సమూహ ప్రవర్తనలను పూర్తిగా మార్చివేస్తాయి. అందుకే, ఒకసారి అదుపులోకి వచ్చిన బాక్టీరియా లేదా వైరస్‌లు మరింత బలాన్ని సంతరించుకొని దాడి చేయడాన్ని చూస్తునే ఉన్నాం. ఆస్టిన్‌లోని యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్‌కు చెందిన శాస్త్రవేత్తల బృందం అధ్యయనంలో బాక్టీరియాకు జ్ఞాపకాలను ఏర్పరచుకునే సామర్థ్యం ఉందని రుజువైంది. ఆ నివేదికను అనుసరించి, మనుగడకు సంబంధించిన ఏదైనా ముఖ్యమైన విషయాన్ని బాక్టీరియా గుర్తుంచుకోవడమేగాక, తదనుగుణంగా తీరును మార్చుకుంటుంది. ఈ మార్పు కొన్ని సందర్భాల్లో మానవాలికి ప్రమాదకరమైన ఇన్‌ఫెక్షన్ల అభివృద్ధి రూపంలో సమస్యగా మారుతుంది. ఈ జ్ఞాపకాలలో యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ (నిరోధక శక్తి), బ్యాక్టీరియా సమూహాల నిర్మాణం వంటి అంశాలు ఉంటాయి. ఇ.కొలి బాక్టీరియాపై దృష్టి సారించిన పరిశోధన, కొన్ని ప్రవర్తనల గురించి సమాచారాన్ని నిల్వ చేయడానికి, నిర్దిష్ట ఉద్దీపనలకు ప్రతిస్పందనగా వాటిని సక్రియం చేయడానికి ఈ కణాలు తగిన వ్యవస్థను రూపొందించుకొని, ఉపయోగిస్తుందని కనుగొన్నారు. బాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్‌ను నిరోధించడానికి లేదా ఎదుర్కోవడానికి, యాంటీబయాటిక్ నిరోధకతను పరిష్కరించడానికి జరుగుతున్న ప్రయోగాలు, ప్రయత్నాలకు ఈ కొత్త ఆవిష్కరణ సవాళ్లు విసురుతున్నది. ఒక సమూహంలో ఎదురైన అనుభవాలను గుర్తుపెట్టుకొని, మరో సమూహంలో మెరుగైన పనితీరును బాక్టీరియా ప్రదర్శించినట్టు కొత్త అధ్యయనం స్పష్టం చేసింది. బ్యాక్టీరియాకు న్యూరాన్లు, సినాప్సెస్, నాడీ వ్యవస్థలు లేనందున, ఈ జ్ఞాపక శక్తి ఎలా సాధ్యమనే విషయాన్ని అర్థం చేసుకోవడం పరిశోధకులు లక్ష్యంగా పెట్టుకున్నారు. యాంటీబయాటిక్స్‌ను వాడినప్పుడు ఎదురైన అనుభవాలే, ఆ తర్వాత అదే యాంటీబయాటిక్స్‌ను తట్టుకునే గుణాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడుతుందని తేలింది. మొత్తంమీద బాక్టీరియాకు కూడా జ్ఞాపకశక్తి ఉందనే సమాచారం సంభ్రమాశ్చర్యాలను కలిగించే వాస్తవం.

## సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించొద్దు

### డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి భద్రయ్య




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** దళితుల అభివృద్ధికి కేటాయించిన సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా స్వయ ఉపాధి పథకాలు అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రాసపల్లి భద్రయ్య డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో హైదరాబాదులో నిర్వహించే దళిత హక్కుల పోరాట సమితి రెండవ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మహాసభల కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాసపల్లి భద్రయ్య మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా దళితులను ఆర్థికంగా, రాజకీయ, సామాజిక, కుల వివక్షత, కుల నిర్మూలన కొరకు, ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలన్నారు. దళితుల అభివృద్ధికి కేటాయించిన సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా స్వయ ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరారు. దళిత సమస్యలపై భవిష్యత్ కార్యాచరణను రూపొందించడానికి, జనవరి 5,6,7 తేదీల్లో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ ఖైరతాబాద్, హైదరాబాదులో అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (ఎఐడిఆర్ఎం) రెండవ జాతీయ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో నేరెళ్ల జోసెఫ్, పీక రవి కాంత్, పొనగంటి లావణ్య, దొంతుల రవీందర్, పెద్దమాముల సంధ్య, లోక రాజబాబు, చల్లూరి రక్షిత, బండారి తిరుపతి పాల్గొన్నారు.

## న్యాయవాదులకు రక్షణ చట్టం

### ఐఎఎల్ రాష్ట్ర నాయకులు మర్రి వెంకటస్వామి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, న్యాయవాదుల రక్షణ కోసం చట్టం చేయాలని ఐఎఎల్ రాష్ట్ర నాయకుడు, సీనియర్ అడ్వకేట్ మర్రి వెంకటస్వామి కోరారు. భారత న్యాయవాదుల సంఘం ఐఎఎల్ రాష్ట్ర ద్వితీయ మహాసభలు ఈనెల 30, డిసెంబర్ 1న హన్మకొండలో జరిగే మహాసభల పోస్టర్‌ను శుక్రవారం కరీంనగర్ జిల్లా కోర్టులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే న్యాయవాదుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన న్యాయవాదుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, జూనియర్ న్యాయవాదులకు ప్రతి నెల రూ.5వేల రూపాయల స్టైఫండ్ ఇవ్వాలని, హెల్త్ కార్డులను రూ.10 లక్షలకు పెంచాలని, హౌజింగ్ సొసైటీ కింద ప్రతి న్యాయవాదికి ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాసభలలో న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందన్నారు. న్యాయవాదులు సత్యనారాయణ, మురహరి రావు, బాలకృష్ణరావు, లక్ష్మణ్‌రావు, వేణుగోపాల్, వివేకానంద, శంకరయ్య, రేణుక, మహేందర్, ఆంజనేయులు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## అదానీని అరెస్ట్ చేసి దేశ ప్రతిష్ట కాపాడండి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** ప్రపంచ దేశాలలో దేశ ప్రతిష్టను దిగజార్చిన అదానీని అరెస్టు చేసి దేశ ప్రతిష్టను మోదీ కాపాడాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం జనగామ పట్టణంలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్ సిపిఐ కార్యాలయంలో రావుల సదానందం అధ్యక్షతన జనగామ జిల్లా సమితి సమావేశం జరిగింది. సమావేశానికి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచ దేశాలలో దేశ ప్రతిష్టను దిగజార్చిన దేశ ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడు అదానీపై అమెరికాలో క్రిమినల్ కేసు నమోదు కావడం దేశ ప్రతిష్టకు భంగం వాటిల్లిందన్నారు. ప్రపంచంలోనే అత్యంత కుబేరుడు, దేశ ప్రధాని మోదీ సన్నిహితుడు, దేశ సంపదను కొల్లగొట్టిన గుజరాజ్‌కు అదాని గురించి పట్టించుకోని మన ప్రధానమంత్రి చర్యలతో ఇటువంటి నేరాలు జరుగుతున్నాయన్నారు. గౌతమ్ అదాని ఏమి చేసినా ఆయన అన్ని చర్యలకు ప్రధాని మోదీ సహకరించడమే కాకుండా బ్యాంకుల్లో ఇటీవల 12వేల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేయడం వంటి చర్యలతో అదానీ అగడాలకు అంతులేకుండా పోయిందన్నారు. ప్రపంచదేశాలలో సైతం దేశప్రతిష్టను దిగజార్చే విధంగా లంచాలు ఇవ్వడం వరకు దిగజారిన విషయం బయటపడడం, అది అమెరికా గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ వారెంట్ జారీచేసే స్థితి ఏర్పడింది అంటే దానికి మన దేశ ప్రధాని బాధ్యత వహించాలన్నారు. ప్రధాని మోదీకి ఏ మాత్రం దేశం మీద గౌరవం ఉన్నా తక్షణమే అదానీని అరెస్ట్ చేసి తన నిజాయితీని నిరుపించుకోవాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా దేశంలోని ఇడి, సిబిఐ ఏం చేస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎంఎల్‌ఎ సిహెచ్ రాజారెడ్డి, రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, నాయకులు సొప్పరి సోమయ్య, కావటి యాదగిరి, పాతూరి ప్రశాంత్, నీల కనకయ్య, సముద్రాల రాజు, చింతకింది అరుణ, గుగులోతు సఖి, గుర్రం మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలెక్కడా?

### సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

**ప్రజాపక్షం/మునుగోడు :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాలో అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. సిపిఐ మునుగోడు మండల కార్యవర్గ సమావేశం పట్టణ కార్యలయంలో శుక్రవారం జరిగింది. సమావేశంలో సత్యం మాట్లాడుతూ రైతుల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, రైతు భరోసా వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ఫార్మా కంపెనీలకు బలవంతంగా భూములను లాక్కోవద్దని, న్యాయబద్ధమైన మార్కెట్ రేటుకు రెండింతలు నష్ట పరిహారం ఇచ్చి భూసేకరణ జరగాలన్నారు. సిపిఐ వంద సంవత్సర ఆవిర్భావ దినోత్సవాలను జయప్రదం చేయాలన్నారు. సిపిఐ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా డిసెంబర్ 30న రాష్ట్ర ప్రారంభ సభను నలగొండ జిల్లాకేంద్రంలో నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. సమావేశంలో సురికి చలపతి, మండల కార్యదర్శి చాపల శీను, రామచంద్రం, బి.లాలు, పాండు, బండమీది యాదయ్య, కాగితం వెంకన్న, గోసుకొండ లింగయ్య, దయాకర్, కైలాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఎలాంటి షరతులు లేకుండా పార్లమెంట్‌లో మహిళా బిల్లు



### మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన డిమాండ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** పార్లమెంట్‌లో మహిళా బిల్లును ఏలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని మహిళా సమాఖ్య రాష్ట్ర అద్యక్షులు ఉస్తేల సృజన కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని పార్లమెంట్‌లో ఏలాంటి షరతులు లేకుండా 33 శాతం మహిళా బిల్లును తక్షణమే ఆమోదం తెలపాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అద్యక్షురాలు ఉస్తేల సృజన అన్నారు. శుక్రవారం సదాశివపేటలో మహిళా సమాఖ్య సంగారెడ్డి జిల్లా మూడవ జిల్లా మహాసభలను జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మి అద్యక్షతను జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మహిళ సమాఖ్య రాష్ట్ర అద్యక్షురాలు ఉస్తేల సృజన మాట్లాడుతూ రాష్ట్రంలో సమగ్ర సర్వేల పేరుతో మహిళలకు ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకునేది లేదన్నారు. జనగణన నియోజక వర్గాల పునర్విభజన అంశాలకు సంబందం లేకుండా మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. మహిళలకు పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలని, లైంగిక వేదింపుల చట్టాలను పకడ్బందీగా అమలు పరచాలని కోరారు. పెంచిన నిత్యవసర వస్తువుల ధరలతో మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నిత్యావసరాల వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. మనువాద భావజాలం మహిళల మెడపై కత్తిలా వేలాడుతుందన్నారు. మహిళల స్వేచ్చ కోసం మహిళలంతా ఐక్యతతో ముందుకు సాగాలని 2023 రిజర్వేషన్ చట్టాన్ని సవరించి తక్షణ మహిళా రిజర్వేషన్ అమలు తెచ్చేంత వరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అద్యక్షురాలు రుబినాబేగం, సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ నాయకులు బుజ్జమ్మ, వినోద ,యాదమ్మ ,శంకరప్ప, రమేష్ , సాదికలి,ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

## మిడ్‌మానేరు నిర్వాసితులకు.. తగిన పరిహారమివ్వాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** మిడ్ మానేరులో ఇండ్లు, భూములు కోల్పోయిన ప్రతి నిర్వాసితుడికి తగిన నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సుభాష్‌నగర్ సిపిఐ కార్మిక భవనంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. మానేరులో 12 వేల కుటుంబాలు ఇండ్లు భూములు కోల్పోతే, వారిలో కేవలం 4696 నిర్వాసితులకు మాత్రమే నష్టపరిహారం ఇవ్వడం బాధాకరమన్నారు. 25 టిఎంసిల నీటి నిల్వకు సహకరించిన, ఇండ్లు నిర్మించుకున్న నిర్వాసితుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వం పైనే ఉందన్నారు. గత ప్రభుత్వం నిర్వాసితులకు ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల నాలుగు వేల రూపాయలు ఇస్తానని మోసం చేసిందన్నారు. ప్రజలు కాంగ్రెస్‌పై ఎంతో ఆశలు పెట్టుకొని వేములవాడ, సిరిసిల్ల, మానకొండూరు చొప్పదండి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన విషయాన్ని ప్రభుత్వం మర్చిపోవద్దన్నారు. నిర్వాసితులు లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చి ఇండ్లు నిర్మించుకున్నారన్నారు. అప్పులకు వడ్డీలు కడుతూతీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గా ఇల్లు నిర్మించుకోవడానికి జిఒ ఉన్న విషయా న్ని తెలంగాణ సర్కార్ మర్చిపోవద్దన్నారు. ఐదు లక్షల రూపాయలనేది ప్రభుత్వం ఉదాసీ ఉదాసీనతో ఇవ్వడం లేదని నిర్వాసితులు తరతరాలకు నీరు అందించే మిడ్‌మానేరుకు సర్వం త్యాగం చేశారన్నారు. ఈ నేపథ్యంలో తప్పకుండా ఇండ్లు నిర్మించుకున్న ప్రతి నిర్వాసితునికి పరిహారం చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. 18 సంవత్సరాలు నిండిన నిర్వాసిత యువతీ, యువకులకు రావలసిన కుటుంబ ప్యాకేజీ, రెండు లక్షల రూపాయల నిరుద్యోగ భృతి తక్షణమే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంతం రవి,జిల్లా నాయకులు సోమ నాగరాజు, శ్రావణపల్లి మల్లేశం, బాచుపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జలాంతర్గామిని ఢీకొన్న చేపల వేట పడవ

### 11 మంది సురక్షితం, ఇద్దరు గల్లంతు



**న్యూఢిల్లీ :** భారత సముద్రజలాల్లో ఊహించని ఘటన చోటుచేసు కుంది. భారత నావికాదళానికి చెందిన జలాంతర్గామిని గోవా తీరానికి 70 నాటికల్ మైళ్ల దూరంలో చేపలు పట్టే పడవ ఒకటి ఢీకొంది. ప్రమాద సమయంలో పడవలో 13 మంది ఉన్నారు. వెంటనే రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. పడవలోని 11 మందిని భారత నౌకదళం రక్షించింది. మరో ఇద్దరి ఆచూకి గల్లంతైంది. వీరి కోసం గాలిస్తున్నారు. సబ్‌మెరైన్, ఫిషింగ్ వెసెల్ ఢీకొనడానికి కారణాలు కానీ, జరిగిన నష్టంపై కానీ ఇండియన్ నేవీ ఎలాంటి వివరాలు వెల్లడించ లేదు. కాగా, ఘటన జరిగిన వెంటనే ఆ ప్రాంతాన్ని కోస్ట్‌గార్డులు తమ అధీనంలోకి తీసుకుని నౌకల మార్గాలను మళ్లించారు. జాడ గల్లంతైన వారి ఆచూకీ కోసం అదనపు సామగ్రి రప్పించారు. రెస్క్యూ ఆపరేషన్ కోసం ఆరు నౌకలు, నిఘా విమానాలు రంగంలోకి దింపినట్లు అధికారులు తెలిపారు. కాగా, ప్రమాదానికి గురైన సబ్‌మెరైన్‌ను స్కార్పియన్ శ్రేణికి చెందిన అత్యాధునికి జలాంతర్గామిగా చెబుతున్నారు. యాంటీ సర్ఫేస్ వార్ఫేర్, యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్, గూఢచార సేకరణ సహా వివిధ రకాల ఆపరేషన్లు చేపట్టే సామర్థ్యం దీనికి ఉంది. ఈ ఏడాది ఆగస్టులో కూడా ఇదే తరహా ఘటన చోటుచేసుకుంది. తమిళనాడు తీరప్రాంతంలో శ్రీలంక నావీ వెసెల్‌ను చేపలు పట్టే పడవ ఢీకొంది. ఈ ఘటనలో ఒక మత్స్యకారుడి జాడ గల్లంతైంది.

# అదానీని వెంటనే అరెస్టు చేయాలి

### ఆర్‌జెడి అధ్యక్షుడు లాలు ప్రసాద్ యాదవ్ డిమాండ్



**పాట్నా:** పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీని తక్షణమే అరెస్టు చేయాలన్న ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ డిమాండ్‌ను ఆర్‌జెడి అధ్యక్షుడు లాలు ప్రసాద్ యాదవ్ గట్టిగా సమర్థించారు. అమెరికాలో గౌతమ్ అదానీకి వ్యతిరేకంగా మోసం, లంచం కేసులు నమోదైన నేపథ్యంలో ఆయనను వెంటనే అరెస్టు చేయాలని రాహుల్‌గాంధీ బుధవారం డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు బీహార్ మాజీ ముఖ్యమంత్రి స్పందించారు. రాహుల్ చెప్పింది నిజమే అని, వెంటనే అదానీని అరెస్టు చేయాలన్నారు. అదే విధంగా శనివారం జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ తరుణంలో ఇండియా కూటమిలో భాగస్వామిగా ఆర్‌జెడి కూడా ఉండగా, కూటమి గెలుపుపై కూడా విలేకరులు ప్రశ్నించగా లాలూ బదులిచ్చారు. అదానీని కచ్చితంగా అరెస్టు చేయాలన్న తన ప్రకటనపై దృష్టిసారించాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. ఇక జార్ఖండ్‌లో ఇప్పటికే తమ కూటమి అధికాంలో ఉందని, ఇక కొత్త ప్రభుత్వం గురించి పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బీహార్‌లో లాలూ, నితీశ్‌కుమార్ ప్రత్యర్థులు కాగా, ఆర్‌జెడి, జెడియు వేర్వేరు కూటముల్లో భాగస్వామిగా ఉన్నారు. జార్ఖండ్‌లో ప్రధానంగా ఇండియా కూటమి, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డివ కూటముల మధ్యే పోటీ నెలకొంది. ఇదిలా ఉండగా, దేశానికి చెడ్డపేరు తెచ్చిన అదానీ గ్రూప్ అనైతిక పద్ధతులకు వ్యతిరేకంగా శనివారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేయనున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అఖిలేష్ ప్రసాద్ సింగ్ ప్రకటించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో సమస్యలను లేవనెత్తుతూ దూకుడుగా వ్యవహరిస్తామని రాజ్యసభ ఎంపి పేర్కొన్నారు. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సమగ్ర జెపిసి (జాయింట్ పార్లమెంటరీ కమిటీ) దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి చెడ్డపేరు రా వడాన్ని తాము ఎంత మాత్రమూ అంగీకరించబోమన్నారు. కుంభకోణాన్ని బయటపెట్టడం వల్ల అదానీ గ్రూప్ బాండ్ ధర లు పతనమయ్యాయి. ఇది సామాన్య ప్రజల కష్టార్జిత డబ్బు అని మాజీ కేంద్ర మంత్రి మండిపడ్డారు. అదానీ వ్యాపార సంస్థతో పార్టీకి సమస్య ఉంటే కాంగ్రెస్ పాలించే రాష్ట్రాలు అదానీ గ్రూ పుకు ఎందుకు కాంట్రాక్టులు ఇస్తున్నా ఉన్నాయి అని ప్రశ్నించగా, ఇప్పటివరకు వాటిని బ్లాక్‌లిస్ట్ చేయనందున వారు టెండర్ల వేశారని, కానీ వారిపై వస్తున్న ఆరోపణలే కొన్ని కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని దానికి నిదర్శనమన్నారు. కేంద్రాన్ని పాలిస్తున్న బిజెపి ఈ వివాదం నుండి దూరం కావడానికి ప్రయత్నిస్తోందన్నారు.

# ముంచుకొస్తున్న ముప్పు..

### కలిసికట్టుగా పరిష్కారం కనుగొనాలి

**న్యూఢిల్లీ :** ఉత్తర భారతదేశంలో వాయు కాలుష్యం జాతీయ విపత్తని, ఒకరిపై మరొకరు రాజకీయ నిందారోపణలు చేసుకోకుండా కలిసికట్టుగా దీనికి పరిష్కారం కనుగొనాలని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇది ప్రజారోగ్యానికి సంబంధించిన సంక్షోభమని, ఇందువల్ల మన పిల్లల భవిష్యత్తు, పెద్దల ఆరోగ్యం, పర్యావరణం, ఆర్థిక విపత్తుతో పాటు అనేకమంది జీవితాలపై ప్రభావం చూపుతుందని చెప్పారు. ఈ మేరకు పర్యావరణ వేత్త విమ్‌లేందు ఝూతో ఇండియా గేట్ వద్ద జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పోస్ట్ చేశారు. 'వాతావరణ కాలుష్యం వల్ల పేద ప్రజానీకం ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. తమను చుట్టుముడుతున్న విషగాలుల నుంచి వారు తప్పించుకులేకుంటారు. విషపూరిత వాతావరణం వల్ల పర్యాటకం, గ్లోబల్ రెప్యుటేషన్ తగ్గుతోంది. విషపూరితంగా మారుతున్న వాతావరణాన్ని శుభ్రం చేయాల్సి ఉంది. కాలుష్య మేఘాలు వేలాది కిలోమీటర్లు విస్తరిస్తున్నందున ప్రభుత్వాలు, కంపెనీలు, నిపుణులు, పౌరులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. రాజకీయ నిందారోపణలు చేసుకోకుండా సమష్టి జాతీయ బాధ్యతగా గుర్తించి పరిష్కారం కనుగొనాలి' అని రాహుల్ అన్నారు. మరికొద్ది రోజుల్లో పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయని, వాయు కాలుష్య సంక్షోభంపై సమగ్రంగా చర్చించాల్సిన బాధ్యత ఎంపీలపై ఉందని రాహుల్ అన్నారు. దేశం ఎదుర్కొంటున్న ఈ సంక్షోభానికి శాశ్వత పరిష్కారం కనుగొనాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉత్తరభారతదేశం లోని పలు ప్రాంతాలు, ముఖ్యంగా ఢిల్లీ, సరిహద్దు సిటీలైన నొయిడా, ఘజియాబాద్, గురుగావ్, ఫరీదాబాద్‌లు గత కొద్ది వారాలుగా తీవ్రవాయికాలుష్యంతో విలవిల్లాడుతున్నారు.

# కాలుష్య కట్టడికి ప్రవేశ మార్గాల వద్ద నిఘా తప్పనిసరి

### సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** నిషేధం ఉన్నప్పటికీ డీజిల్ ట్రక్కులు, బస్సులు స్వేచ్ఛగా ఢిల్లీ రోడ్లపై తిరుగుతుండటాన్ని సుప్రీంకోర్టు సీరియస్‌గా పరిగణించింది. ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని కట్టడి చేయాలంటే 113 ప్రవేశ మార్గాల వద్ద నిఘా తప్పనిసరిగా ఉండాలని ఢిల్లీ పోలీసులకు ఆదేశాలిచ్చింది. జిఆర్‌ఎపి (గ్రేడెట్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్)–4 ఆంక్షలను ప్రధానమైన 13 ఎంట్రీ పాయింట్ల వద్ద ఏర్పాటు చేసి, గట్టి నిఘా ఉంచినట్టు న్యాయమూర్తులు అభయ్ ఎస్‌ఓకా, ఆగస్టిన్ జార్జ్ మసీ హ్‌లతో కూడిన ధర్మాసనానికి రాష్ట్ర ప్రభుత్వం తెలియ జేసింది. దీంతో 113 ప్రవేశ మార్గాల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాల్సిందేనని ధర్మాసనం ఆదేశించింది. జిఆర్ఎపి – 4 నిబంధనల ప్రకారం, ఢిల్లీలో బిఎస్3, బిఎస్ఐవి డీజిల్ ఫోర్ వీలర్ల ప్రవేశంపై ఢిల్లీలో నిషేధం ఉంది.



ఢిల్లీలో ఈ వారంలో వాతావరణ కాలుష్య నాణ్యత ''సివియర్ ప్లస్'' స్థాయికి చేరుకోవడంతో ఈ చర్యలు తీసుకున్నారు. దీనిపై సుప్రీం ధర్మాసనం విచారణ సందర్భంగా, మొత్తం 113 ప్రవేశ మార్గాల్లో 100 ఎంట్రీ పాయింట్ల వద్ద ట్రక్కుల ప్రవేశంపై చెకింగ్‌లు లేవని, తక్షణం మొత్తం అన్ని చెక్‌పాయింట్ల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చే యాలని ఆదేశించింది. జిఆర్‌ఎపి – 4 నిబంధనలను సరిగా అమలు చేయకపోవడంపై అసంతృప్తి వ్య క్తం చేసింది. ట్రక్కులు, ఢిల్లీ వెలుపల రిజిస్టర్ అయిన వాయినాల ప్రవేశం నిలిపివేతపై చర్యలు సంతృప్తిగా లేవని, ఎన్ని ఎంట్రీ పాయింట్లు ఉన్నాయి, ఎన్ని టీమ్‌లు పనిచేస్తున్నాయనే దానిపై ఢిల్లీ ప్రభుత్వం ఇంతకు ముందు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని ధర్మాసనం పేర్కొంది. వాహనాల ఆంక్షలకు సంబం ధించిన క్లాజ్ 1, క్లాజ్ 2 అమలులో ఢిల్లీ ప్రభుత్వం, పోలీసులు విఫలమ య్యారని ఆక్షేపణ తెలిపింది.13 ఎంట్రీ పాయింట్ల వద్ద రికార్డయిన సిసిటివి సామగ్రిని తమకు అందజేయాలని ధర్మాసనం ఆదేశించింది. చెక్ పాయింట్లకు వెళ్లి అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించా ల్సిందిగా బార్ సభ్యులను ఆదేశిస్తామని తెలిపింది. కోర్టు నియమించిన లాయర్లు ఇచ్చే నివేదికను వచ్చే సోమవారంనాడు సమీక్షిస్తామని, అప్పటివరకుజిఆర్‌ఎపి–4 ఆంక్షలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. నివేదికను సమీక్షించిన తరువాతే ఆంక్షలు ఎత్తివేయాలా, కొనసాగించాలా అనే దానిపై నిర్ణయం తీసుకుంటామని సుప్రీం ధర్మసనం పేర్కొంది.

# ఎరువుల కర్మాగారంలో గ్యాస్ లీక్

### ముగ్గురు మృతి, 9 మందికి అస్వస్థత

**ముంబయి :** ఎరువుల కర్మాగారంలో రియాక్టర్ పేలింది. దీంతో గ్యాస్ లీక్ అయ్యింది. విష వాయువుల వల్ల ముగ్గురు మరణించారు. మరో 9 మంది అస్వస్థత చెందారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం సాయంత్రం 6.30 గంటల సమయంలో షాల్‌గావ్ ఎంఐడిసిలోని మయన్మార్ కెమికల్ ఫ్యాక్టరీలో రియాక్టర్ పేలింది. రసాయన పొగలు వెలువడ్డాయి. దీంతో కార్మికులు భయంతో పరుగులుతీశారు. కాగా, విష వాయువులు పీల్చి 12 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరు మహిళలు, ఒక సెక్యూరిటీ గార్డు మరణించారు. చనిపోయిన మహిళలను సాంగ్లీ జిల్లాలోని యెత్‌గావ్‌కు చెందిన సుచితా ఉథాలే (50), సతారా జిల్లా మసూర్‌కు చెందిన నీలం రెత్రేకర్ (26)గా పోలీసులు గుర్తించారు. అస్వస్థతకు గురైన మరో 9 మందికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# విపత్తుపై హర్తాళ్... 'బాధ్యతారాహిత్యమే'

### వయనాడ్‌లో అధికార ఎల్‌డిఎఫ్, ప్రతిపక్ష యుడిఎఫ్ తీరుపై కేరళ హైకోర్టు ఆగ్రహం

**కొచి :** కేరళ రాష్ట్రంలోని వాయనాడులో కొండచరియలు విరిగిపడిన విధ్వంస ఘటనకు సంబంధించిన సహాయం కోరుతూ అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్), ప్రతిపక్ష యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) హర్తాళ్ నిర్వహించడం బాధ్యతారాహిత్యమని శుక్రవారం కేరళ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విపత్తు సహాయం అందించడంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయడాన్ని నిరసిస్తూ వాయనాడ్‌లో రెండు రోజుల క్రితం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ లు హర్తాళ్ నిర్వహించాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎకె.జయశంకరన్ నంబియార్, కెవి.జయకుమార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ రెండింటికీ తలంటింది. నవంబరు 19న (మంగళవారం) వాయనాడులో నిర్వహించిన హర్తాళ్ ఎంతమాత్రం 'ఆమోదయోగ్యంకాదని' డివిజన్ బెంచ్ అసహనంవ్యక్తం చేసింది. హర్తాళ్ చేయడం ఎంతవరకు సమంజసం? అందులో అధికార ఎల్‌డిఎఫ్ కూడా పాల్గొనడం ఎంతవరకు సరైనది అని ధర్మాసనం ప్రశ్నించింది.వాయనాడులో జరిగిందిఒక భారీ ప్రకృతి వైపరిత్యం అని, హర్తాల్ ద్వారా నిరసన తెలియజేయడం ఏకైక మార్గమా అని అడిగింది. పర్వతాలు, కొండల జిల్లా అయిన వాయనాడులో విధ్వంసం చోటుచేసుకుని నెలలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహరిస్తూ ఆర్థిక సహాయం ఏమాత్రం అందజేయడం లేదని ఆరోపిస్తూ కేరళ రాష్ట్రంలో ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్‌లు నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. బాధిత కుటుంబాలకు వెంటనే పునరావాస చర్యలు చేపట్టేందుకు బిజెపి సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించాలని, వాయనాడులో సంభవించిన ప్రకృతి విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేరళ రాష్ట్రంలో అధికార ఎల్‌డిఎఫ్, ప్రతిపక్ష యుడిఎఫ్ రెండు కూడా విజ్ఞప్తి చేశాయి. అయితే కేంద్ర ప్రభుత్వం దీనిపై ధర్మాసనానికి వివరణ ఇస్తూ సహాయం, పునరావాస చర్యలు చేపట్టే ప్రక్రియ కొనసాగుతున్నదని తెలిపింది. విపత్తు బారిన పడ్డ ప్రాంతాలలో జాతీయ విపత్తు రిలీఫ్ ఫండ్ కింద ఇప్పటికే రూ.153కోట్ల మొత్తాన్ని కేటాయించినట్లు ధర్మాసనానికి వివరించింది. వాయనాడులో కొండచరియలు విరిగిపడి 200మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వందల సంఖ్యలో క్షతగాత్రులు అయ్యారు. వాయనాడులో ఈ ప్రకృత్తి విపత్తు కారణంగా రూ.2,219 కోట్లు నష్టం సంభవించిందని కేరళ రాష్ట్ర ప్రభుత్వం అంచనావేసింది.

# '4డి'ల పేరిట నడ్డా విమర్శలదాడి 'పూర్తి అసత్యాలమయం'

### బిజెపిపై కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ఎదురుదాడి

### మణిపూర్ పరిస్థితిపై ఖర్గే రాష్ట్రపతికి లేఖ రాయడంతో కాంగ్రెస్, బిజెపిల మధ్య 'వివాదం అగ్గి'



**న్యూఢిల్లీ :** మణిపూర్ సమస్యపై కేంద్రంలోని అధికార బిజెకి, ప్రతిపక్ష కాంగ్రెస్‌పార్టీకి మధ్య విమర్శలవేడి రాజుకుంటోంది. ప్రతిపక్షపార్టీ రాజకీయ ప్రేరేపిత కథనాన్ని ప్రోత్సహిస్తోందని బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా చేసిన ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ శుక్రవారం తిప్పి కొట్టింది. ఆయన చేసిన విమర్శల దాడి 'పూర్తిగా అసత్యమయం' అని కాంగ్రెస్ పార్టీ ఎదురుదాడి చేసింది. తిరస్కరణ(డెనియల్), వక్రీకరణ (డిస్టోర్షన్), పరధ్యానం (డిస్ట్రాక్షన్), పరువునష్టం (డిఫమేషన్) '4డి' లపై కసరత్తు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ 'నిజంలేని' 'తప్పుడు' 'రాజకీయ ప్రచారం' చేస్తోందని నడ్డా ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు రాసిన లేఖలో ఆరోపించడంపై కాంగ్రెస్ తిరుగు సమాధానం ఇచ్చింది. మణిపూర్ అశాంతి సమస్యపై రాజకీయంగా ప్రేరేపించబడిన లేఖల కథనంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జోక్యాన్ని కోరినందుకు , మణిపూర్‌లో తలెత్తిన సంక్షోభం, హింసను తగ్గించడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించినందుకు నడ్డా శుక్రవారం మల్లికార్జున ఖర్గేను లక్ష్యంగా చేసుకుని విమర్శల ఎదురుదాడికి దిగారు. మణిపూర్‌లో అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల పరిణమాలను తాము ఇప్పటికీ అనుభవిస్తున్నామని నడ్డా ఒక రీజాయిండర్‌లో ఖర్గేకు సమాధానమిచ్చారు. అయితే నడ్డా విమర్శలదాడిని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇన్‌ఛార్జి కమ్యునికేషన్స్ జైరామ్ రమేష్ తిప్పికొట్టారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జీ భారత రాష్ట్రపతికి ద్రౌపది ము ర్ముకు మణిపూర్‌లో చెలరేగుతున్న హింస గురి ంచి మంగళవారం నాడు ఒక లేఖ రాశారు. ఆలేఖకు కౌంటర్ ఇవ్వడంలో భాగంగా బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా కాంగ్రెస్ పార్టీ జా తీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు కౌంటర్ సమాధానం ఇచ్చారు. నడ్డాజీ లేఖకు ఆశ్చర్యపోవాల్సినది ఏమీలేదని జైరామ్ రమేష్ ఎద్దే వా చేశారు. 4డి కసరత్తు పేరుతో కాంగ్రెస్ పార్టీపై నడ్డా చేస్తున్న విమర్శల దాడి 'పూర్తిగా అసత్యాలమయం' అని పేర్కొన్నారు. తిరస్కరణ, ద్వేషం పరధ్యానం, పరువునష్టం అ పేరిట కసరత్తుకు తాపత్రయపడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపతికి అసత్య కథనాలతో లేఖ రాసిందని నడ్డా చేసిన వ్యాఖ్యలపై జైరామ్ రమేష్ తన 'ఎక్స్' పోస్ట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ కొట్టిపారేశారు. మణిపూర్ ప్రజలు సాధారణ స్థితి, శాంతి, సామరస్యం కోసం తిరిగి రాష్ట్రానికి రావాలని చూస్తున్నారని జైరామ్ రమేష్ చెప్పారు. విదేశీ మిలిటెంట్ల అక్రమ వలసలను చట్టబద్ధం చేసింది కాంగ్రెస్ పార్టీనేనని, అప్పటి హోం మంత్రి పి.చిదంబరం వారితో ఒప్పందాలపై సంతకాలు చేసిన విషయాన్ని మల్లికార్జున ఖర్గే మర్చిపోయి ఉంటారని బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా ఎద్దేవా చేశారు. మల్లికార్జునఖర్గేకు రాసిన లేఖలో కాంగ్రెస్ పార్టీ మణిపూర్ సమస్యను సంచలనం చేయాలని ప్రయత్నించడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని నడ్డా అన్నారు. ఖర్గే మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాసిన లేఖలో మణిపూర్‌లో పరిస్థితి అదుపుతప్పి హింస చెలరేగడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ మణిపూర్ రాష్ట్ర ప్రజలు వారి ఇళ్లల్లో ప్రశాంతంగా, గౌరవంగా జీవించేలా జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దాలని కోరారు. మణిపూర్ రాష్ట్రంలో గత 18నెలలుగా హింస చెలరేగుతూ అదుపుతప్పిన శాంతిభద్రతల పరిస్థితిని సాధారణస్థితికి పునరుద్ధరించి శాంతిని నెలకొల్పాలని ఎఐసిసి అధ్యక్షులైన మల్లికార్జున ఖర్గే రాష్ట్రపతికి రాసిన తన రెండు పేజీల లేఖలో కోరుతూ మణిపూర్‌లో హింసను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ వైఫల్యం చెందాయని ఆరోపించడంతో బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా కాంగ్రెస్ పార్టీపై శుక్రవారం నాడు రాజకీయ విమర్శల ఎదురుదాడికి దిగారు.

# అదానీతో ఒప్పందాలు రద్దు చేయండి

### చంద్రబాబుకు రామకృష్ణ లేఖ

**విజయవాడ :** వైసీపీ ప్రభుత్వ హయాంలో అదానీ కంపెనీలతో జరిగిన అన్ని ఒప్పందాలను రద్దు చేయాలని, అదానీ అవినీతి వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, బాధ్యు లను కఠినంగా శిక్షించేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ శుక్రవారం లేఖ రాశారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అదానీ కంపెనీలతో రాష్ట్రంలో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో పెద్దఎత్తున అవినీతి జరిగిందనేది సిపిఐ ముందు నుంచి ఆరోపిస్తుందని తెలిపారు. ఈ అవినీతి వ్యవహారంపై అక్టోబరు 24న న్యూయార్క్ ఈస్టన్ డిస్ట్రిక్ట్ కోర్టులో కేసు నమోదయిందన్నారు. ఆ కేసులో గౌతమ్ అదానీ, సాగర్ అదానీ పెద్ద ఎత్తున లంచాలు ముట్టజెప్పి, ప్రత్యేకించి విద్యుత్ ఒప్పందాల్లో సెకీ ద్వారా లబ్ధి పొందారని స్పష్టం చేశారన్నారు. జగన్ సర్కార్‌కు రూ.1,750 కోట్లు లంచాలుగా ముట్టజెప్పడం ద్వారా అదానీ లబ్ధి పొందినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని పేర్కొన్నారు.


ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD

**బ్రాంచ్: మల్లాపురం ఐడిఎ నాచారం**
డి.నం.4-42-3, ఇఎస్ఐ హాస్పిటల్ దగ్గర, నాచారం మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500076, ఫోన్: 040-27172988/27177590

**అనుబంధం-4-ఎ (నిబంధన 8(6) చూడుము)**
**స్థిర ఆస్తుల విక్రయానికి అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు) 2002, నిబంధన 8(6) కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
1) బి ప్రశాంత్ తండ్రి బి యాదగిరి, ఫ్లాట్ నం.403, 4వ అంతస్తు, రాయల్ విల్లా అపార్ట్‌మెంట్, మెయిన్ రోడ్డు, న్యూ నల్లకుంట, హైదరాబాద్. 2.శ్రీమతి బండి శివరాణి భర్త బి.ప్రశాంత్, ఫ్లాట్ నం.403, 4వ అంతస్తు, రాయల్ విల్లా అపార్ట్‌మెంట్, మెయిన్ రోడ్డు, న్యూ నల్లకుంట, హైదరాబాద్. నుంచి సెక్యూరిటీ క్రెడిటార్ ఇండియన్ బ్యాంక్, మల్లాపురం బ్రాంచ్‌కు బకాయి పడిన మొత్తం 21.11.2024 నాటికి రూ.39,24,049/- (ముప్పై తొమ్మిది లక్షల ఇరవైనాలుగు వేల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) లు మరియు దానిపై 22.11.2024 నుండి భవిష్యత్తు వడ్డీ, వ్యయాలు, ఇతర చార్జీలు, ఖర్చులతో తిరిగి రాబట్టేందుకు సెక్యూరిటీ క్రెడిటార్ ఇండియన్ బ్యాంక్, నారాయణగూడ బ్రాంచ్ అధీకృత అధికారి ద్వారా భౌతికం/నిర్మాణాత్మకం/లాంఛన ప్రాయం (ఏది వర్తిస్తే అది)గా స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/అధీనం చేసిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని 'ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగా', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అక్కడ ఉన్నది ఏమైనా ప్రాతిపదిక'పై 30.12.2024న విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయడమైనది. ఇ-వేలం విధానం ద్వారా విక్రయానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు ఈ కింద పేర్కొనడమైనది:

**ఆస్తి యొక్క పూర్తి వివరాలు:** హైదరాబాద్, నల్లకుంట వద్ద 'రాయల్ విల్లా' గా పరిచితమైన ఎంసిహెచ్ నం. 2-1-461, 462, 462/2, మరియు 463 ఆధారంగా ఉన్న ప్రదేశంలో 576 చదరపు గజాల నుండి 25.00 చదరపు గజాల కొలత అవిభాజ్య భూమి వాటాతో పాటు ఉమ్మడి ప్రదేశాలు, బాల్కనీలు మరియు కారు పార్కింగ్ సహా 1500 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కొలతతో 4వ అంతస్తు, నివాసిత ఫ్లాట్ నం.403 మొత్తంగా. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్ & ఫ్లాట్ నం.402

| | |
|---|---|
| పూర్వపు రుణభారం | ఏమీలేవు |
| రిజర్వు ధర | రూ.68.00 లక్షలు |
| ఇఎండి మొత్తం | రూ.6.80 లక్షలు |
| బిడ్ పెంపుదల మొత్తం | రూ.10,000/- (పదివేల రూపాయలు మాత్రమే) |
| ఇ-వేలం తేదీ&సమయం | 30.12.2024 ఉ.10:00 నుంచి సా.05:00 గం. వరకు |
| ఆస్తి యొక్క ఐడి నం. | IDIB6466872560 |

తేదీ : 23-11-2024, ప్రదేశం: మల్లాపురం — సం/-అధీకృత అధికారి

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనేందుకు దయచేసి మా ఇ వేలం సర్వీస్ ప్రొవైడర్ పిఎస్‌బి అలియాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (https://www.ebkray.in)ను సందర్శించగలరని బిడ్డర్లకు సూచించడమైనది. సాంకేతిక సహాయానికై దయచేసి 8291220220కు కాల్ చేయగలరు. రిజిస్ట్రేషన్ స్థితి మరియు ఇఎండి స్థితి కొరకు దయచేసి support.ebkray@psballiance.com కు మెయిల్ చేయగలరు. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నియమ నిబంధనల కొరకు దయచేసి https://www.ebkray.in లో చూడగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాల కోసం దయచేసి పిఎస్‌బి అలియాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫోన్ నం. 8291220220 లో సంప్రదించగలరు. https://www.ebkray.in వెబ్‌సైట్‌లో ఆస్తి కొరకు వెదుకుతున్నప్పుడు పైన తెలిపిన ఆస్తి ఐడి సంఖ్యను ఉపయోగించాల్సిందిగా బిడ్డర్లకు సూచించడమైనది.
సంప్రదించు వ్యక్తి : 1. (పేరు: శ్రీ ఐత్తు సుభాష్‌చంద్ర మరియు అధీకృత అధికారి మొబైల్‌నం: 99481 23053)
2. ( పేరు: కె.రమేష్ బాబు మరియు బ్రాంచ్ మేనేజర్ మొబైల్‌నం: 99481 23052)


# సంపద...ఆరోగ్యం...సంతోషం

### వాస్తవాలు బయటకొచ్చాక అదానీపై నిర్ణయం

### విజన్ డాక్యుమెంట్‌పై సిఎం చంద్రబాబు



**అమరావతి:** డిసెంబర్ నుండి గేరు మారుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'స్వర్ణాంధ్రప్రదేశ్2047' డాక్యుమెంట్‌పై అసెంబ్లీలో చర్చ సందర్భంగా చంద్రబాబు శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను ముందుకు తీసుకెళతామని చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులుగా మనపై ఉందన్నా రు. శాంతిభద్రతలు లేకుంటే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకురారన్నారు. 'వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నినాదంతో విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 కోసం పది సూత్రాలతో విజన్ రూపొందించామన్నారు. పది సూత్రాలపైనే ఆర్థిక వ్యవస్థ, సేవలు, భవిష్యత్తు ఆధారపడి ఉన్నాయన్నారు. పేదరిక నిర్మూలన, సమ్మిళిత వద్ధిరేటు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల వద్ధి, నీటి వనరుల వద్ధితో పాటు అగ్రి టెక్, ఉత్తమ లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన వనరుల పెంపు లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని సీఎం చెప్పారు. డీప్ టెక్, స్వచ్ఛ్ ఆంధ్ర, ఉత్పత్తి పెంపుపై దష్టి పెట్టామన్నారు. నిర్దిష్ట కాలపరిమితిలో పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడతామని చెప్పారు. ప్రజాప్రతినిధులు నిస్వార్థంగా సేవలు అందించాలన్నారు. పారదర్శకత, జవాబుదారీతనంతో పాలన అందిస్తామని తెలిపారు. అన్ని రంగాల్లో సాంకేతికతను జోడించి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. చరిత్రలో ఏ రాజకీయ నాయకుడు చేయనన్ని తప్పులు మాజీ సీఎం జగన్ చేశారని ఆరోపించారు. వ్యవస్థలన్నీ పూర్తిగా ధ్వంసమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం నిర్వీర్యమైందని, అప్పులు పరాకాష్టకు చేరాయని, తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. తప్పులు చేసి... వాటిని ఒప్పులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. అందుకే ఎన్డీయే కూటమిని ప్రజలు గెలిపించారన్నారు. ఏపీ చరిత్రలో ఎప్పుడూ లేని తీర్పును ప్రజలు ఎన్డీయే కూటమికి ఇచ్చారన్నారు. గడచిన ఐదేళ్లలో వైసీపీ చేసిన విధ్వంసం, అవినీతిని ఇప్పటికే చర్చించామని, ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసేలా ప్రవర్తించారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విజన్‌తో ముందుకు వెళితే ప్రజలు ఆదరిస్తారని, మళ్లీ ఎన్డీఏనే అధికారంలోకి వస్తుందన్నారు. హర్యానాలో వరుసగా మూడుసార్లు అధికారం దక్కించుకున్న విషయాన్ని గుర్తు చేశారు.

# ప్రజల మనోభావాలు అదానీకి జగన్ తాకట్టు : షర్మిల



**అమరావతి/హైదరాబాద్:** మాజీ సీఎం జగన్ ఆంధ్ర రాష్ట్రాన్ని ఖాళీ చెక్‌లా అదానీకి రాసి ఇచ్చారని, ప్రజల మనోభావాలను తాకట్టు పెట్టారని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ధ్వజమెత్తారు. జగన్ బాటలో సీఎం చంద్రబాబు నడవొద్దని, ఇక మీదట అదానీకి ఏ ప్రాజెక్ట్ ఇవ్వొద్దని ఆమె సూచించారు. హైదరాబాద్ లోటస్‌పాండ్‌లో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, మోదీఅదానీ వేర్వేరు కాదని, మోదీ అదానికి రక్షణ కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. అదానీపై అమెరికాలో కేసు నమోదు చేసినప్పటికీ... దేశంలో ఆయనపై ఎలా ంటి చర్యలు లేవన్నారు. దీన్ని చూస్తేనే మోదీఅదానీల బంధం అర్థమ వుతుందన్నారు. ఆగస్టు 2021లో జగన్‌కు ముడుపులు ముట్టాయని ఆరోపించారు. అదానీతో జగన్‌కు కీలక విషయాల్లో చర్చ జరిగిందని, జగన్ మోదీకి దత్తపుత్రుడు అని మండిపడ్డారు. అదానీపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలని, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ సోషల్ మీడియా సైన్యంతో నాపై తప్పుడు ప్రచారం చేయించలేదా అని నిలదీశారు.


ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD

**బ్రాంచ్: మల్లాపురం ఐడిఎ నాచారం**
డి.నం.4-42-3, ఇఎస్ఐ హాస్పిటల్ దగ్గర, నాచారం మెయిన్ రోడ్డు, హైదరాబాద్-500076, ఫోన్: 040-27172988/27177590

**అనుబంధం-4-ఎ (నిబంధన 8(6) చూడుము)**
**స్థిర ఆస్తుల విక్రయానికి అమ్మకం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రికనస్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు) 2002, నిబంధన 8(6) కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
1) బి. ప్రవీణ్‌కుమార్ తండ్రి బి. యాదగిరి, ఫ్లాట్ నం.501, 5వ అంతస్తు, రాయల్ విల్లా అపార్ట్‌మెంట్, మెయిన్ రోడ్డు, న్యూ నల్లకుంట, హైదరాబాద్. 2.శ్రీమతి బండి పుష్పరేఖ భర్త బి. ప్రవీణ్‌కుమార్ ఫ్లాట్ నం.501, 5వ అంతస్తు, రాయల్ విల్లా అపార్ట్‌మెంట్, మెయిన్ రోడ్డు, న్యూ నల్లకుంట, హైదరాబాద్. నుంచి సెక్యూరిటీ క్రెడిటార్ ఇండియన్ బ్యాంక్, మల్లాపురం బ్రాంచ్‌కు బకాయి పడిన మొత్తం 21.11.2024 నాటికి రూ.57,85,500/- (యాభైఏడు లక్షలఎనభై ఐదు వేల ఐదువందల రూపాయలు మాత్రమే) లు మరియు దానిపై 22.11.2024 నుండి భవిష్యత్తు వడ్డీ, వ్యయాలు, ఇతర చార్జీలు, ఖర్చులతో తిరిగి రాబట్టేందుకు సెక్యూరిటీ క్రెడిటార్ ఇండియన్ బ్యాంక్, నారాయణగూడ బ్రాంచ్ అధీకృత అధికారి ద్వారా భౌతికం/నిర్మాణాత్మకం/లాంఛన ప్రాయం (ఏది వర్తిస్తే అది)గా స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/అధీనం చేసిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని 'ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగా', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అక్కడ ఉన్నది ఏమైనా ప్రాతిపదిక'పై 11.12.2024న విక్రయించబడునని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయడమైనది. ఇ-వేలం విధానం ద్వారా విక్రయానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు ఈ కింద పేర్కొనడమైనది:

**ఆస్తి యొక్క పూర్తి వివరాలు:** హైదరాబాద్, నల్లకుంట వద్ద 'రాయల్ విల్లా' గా పరిచితమైన ఎంసిహెచ్ నం. 2-1-461, 462, 462/2, మరియు 463 ఆధారంగా ఉన్న ప్రదేశంలో 576 చదరపు గజాల నుండి 30.00 చదరపు గజాల కొలత అవిభాజ్య భూమి వాటాతో పాటు ఉమ్మడి ప్రదేశాలు, బాల్కనీలు మరియు కారు పార్కింగ్ సహా 1600 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కొలతతో 5వ అంతస్తు, నివాసిత ఫ్లాట్ నం.501 మొత్తంగా. భూమియొక్క హద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: బ్యాంక్ ఆఫ్ బరోడా, తూర్పు: పొరుగువారి ఇల్లు, పడమర: ఉస్మానియా యూనివర్సిటీ రోడ్డు.

| | |
|---|---|
| పూర్వపు రుణభారం | ఏమీలేవు |
| రిజర్వు ధర | రూ.66.00 లక్షలు |
| ఇఎండి మొత్తం | రూ.6.60 లక్షలు |
| బిడ్ పెంపుదల మొత్తం | రూ.10,000/- (పదివేల రూపాయలు మాత్రమే) |
| ఇ-వేలం తేదీ&సమయం | 11.12.2024 ఉ.10:00 నుంచి సా.05:00 గం. వరకు |
| ఆస్తి యొక్క ఐడి నం. | IDIB6493567268 |

తేదీ : 23-11-2024, ప్రదేశం: మల్లాపురం — సం/-అధీకృత అధికారి

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనేందుకు దయచేసి మా ఇ వేలం సర్వీస్ ప్రొవైడర్ పిఎస్‌బి అలియాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (https://www.ebkray.in)ను సందర్శించగలరని బిడ్డర్లకు సూచించడమైనది. సాంకేతిక సహాయానికై దయచేసి 8291220220కు కాల్ చేయగలరు. రిజిస్ట్రేషన్ స్థితి మరియు ఇఎండి స్థితి కొరకు దయచేసి support.ebkray@psballiance.com కు మెయిల్ చేయగలరు. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నియమ నిబంధనల కొరకు దయచేసి https://www.ebkray.in లో చూడగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాల కోసం దయచేసి పిఎస్‌బి అలియాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫోన్ నం. 8291220220 లో సంప్రదించగలరు. https://www.ebkray.in వెబ్‌సైట్‌లో ఆస్తి కొరకు వెదుకుతున్నప్పుడు పైన తెలిపిన ఆస్తి ఐడి సంఖ్యను ఉపయోగించాల్సిందిగా బిడ్డర్లకు సూచించడమైనది.
సంప్రదించు వ్యక్తి : 1. (పేరు: శ్రీ ఐత్తు సుభాష్‌చంద్ర మరియు అధీకృత అధికారి మొబైల్‌నం: 99481 23053)
2. (పేరు: కె.రమేష్ బాబు మరియు బ్రాంచ్ మేనేజర్ మొబైల్‌నం: 99481 23052)


# రికార్డుస్థాయికి రెవెన్యూలోటు

### రాబడి, వ్యయాల మధ్య భారీ వ్యత్యాసం

### వైసిపి ప్రభుత్వ తీరును ఎండగట్టిన కాగ్



**అమరావతి :** గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూలోటు రికార్డుస్థాయికి చేరుకుందని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ లోటు 2022తో పోలిస్తే రూ.8611 నుంచి రూ.43,487 కోట్లతో 405.02 శాతం పెరిగిందని పేర్కొంది. బడ్జెట్ సమావేశాలు ముగింపు సందర్భంగా శాసనసభలో శుక్రవారం కాంప్రహెన్సివ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టం (సీఎఫ్‌ఎంఎస్)పై కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదికను ఇచ్చింది. సీఎఫ్‌ఎంఎస్ వ్యవస్థ భద్రతపై ఆడిట్ చేసేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని కాగ్ నివేదికలో వెల్లడించింది. సీఎఫ్‌ఎంఎస్ ద్వారా చేసే బిల్లుల చెల్లింపుల్లో నకిలీలను పరిశీలించే ఏర్పాటు లేకపోవటం వల్ల అధిక చెల్లింపులు జరిగాయని తెలిపింది.2018 నుంచి సీఎఫ్‌ఎంఎస్ ద్వారా ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నట్లు పేర్కొన్న కాగ్, 2022–23లో ఏపీ రెవెన్యూ రాబడులు గణనీయంగా తగ్గాయని, వ్య యం26.45శాతంపెరిగినట్లు తెలిపింది. తప్పనిసరి వ్యయం రూ.15,451 కోట్లు, స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.14,208 కోట్లు, రూ 8315 కోట్ల సబ్సీడీలు పెరగటం రెవెన్యూ లోటు భారీగా పెరగడానికి ప్రధాన కారణంగా కాగ్ స్పష్టం చేసింది.2021–22తో పోలిస్తే ద్రవ్యలోటు రూ.25,013 నుంచి 109 శాతం పెరిగి రూ.52,508 కోట్లుకు చేరిందని కాగ్ వెల్లడించింది. రాబడివ్యయాల మధ్య భారీ వ్యత్యాసం ఉన్నట్లు కాగ్ గుర్తించింది. రాబడికి మించి చేసిన ఖర్చుల కారణంగానే రెవెన్యూ లోటు భారీగా పెరిగిందని తెలిపింది. 2022–23 ఏడాదికి మూలధన వ్యయం కింద రూ.7244 కోట్లు మాత్రమే వ్యయం చేశారని వివరించింది. 2023 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సబ్సిడీల మొత్తం రూ.23,004 కో ట్లని, ఆ సబ్సిడీల్లో 88 శాతం మేర విద్యుత్ రాయితీలే ఉన్నాయని కాగ్ పేర్కొంది. 2023 మార్చి 31 నాటికి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా 1.28 లక్షల కోట్ల బడ్జెట్‌లో చూపని రుణాలు తీసుకున్నట్లు వెల్లడించింది. కన్సాలిడేటెడ్ ఫండ్‌కు ఇది జమ కాకపోయినా బడ్జెట్ ద్వారానే తిరిగి చెల్లించేలా నిర్ణయాలు తీసుకున్నట్టు స్పష్టం చేసింది. వివిధ కార్పొరేషన్ల నుంచి రూ. 20,872 కోట్ల రుణాల కోసం ప్రభుత్వం గ్యారంటీలు ఇచ్చిందని కాగ్ తెలిపింది. హామీలపై ప్రభుత్వానికి కమిషన్‌గా రూ.2015 కోట్లు రావాల్సి ఉ న్నా అదేమీ వసూలు కాలేదని తెలిపింది. జీఎస్‌డీపీలో ప్రభుత్వ రుణం 27.05 శాతానికి పెరిగిందని,సమీప భవిష్యత్‌లో ఇది రుణస్థిరీకరణ సా ధ్యం కాదని సూచిస్తున్నట్టు కాగ్ వెల్లడించింది. బడ్జెటేతర రుణాలతో కలిపి ప్రభుత్వం అప్పు జీఎస్డీపీలో 41.89 శాతంగా ఉందని కాగ్ స్పష్టం చేసింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఇది తీవ్ర భారాన్నిసూచిస్తోందని వెల్లడించింది.

తెలుగు జాతీయ దినపత్రిక
ప్రజాపక్షం
శనివారం, నవంబరు 23

## అదానీ — లంచాల స్కామ్‌లు
### జెపిసికి మోదీ అంగీకరించటమే ఉత్తమం

అనతికాలంలో అనూహ్యంగా ఎదిగిన పారిశ్రామికవేత్త, మహాకుబేరుడు గౌతమ్ అదానీ లంచగొండితనం, అవినీతి పద్ధతులపై ఎన్ని ఆరోపణలు వచ్చినా నరేంద్రమోదీ ప్రభుత్వంలో చలనం లేదు. ఇతర ఆరోపణలతోపాటు అదానీ షేర్ మార్కెట్ మాయాజాలాలకు తోడ్పడుతున్నదనే ఆరోపణ ఎదుర్కొంటున్న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) చైర్మన్ మాధవి పూరి బక్‌ను జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు పిలిచినా ఆమె రాలేదు. ఇదంతా ఎవరి అండవల్ల జరుగుతోంది. జెపిసి ముందుకు రావద్దని కూడా బిజెపి నాయకులు ఆమెకు సలహాఇచ్చారు. గౌతమ్ అదానీ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి సన్నిహితుడు, ఆప్తుడు, బిజెపికి భారీగా నిధులు సమకూర్చుతున్న వ్యక్తి కావటంవల్లనే మౌలిక వసతుల ప్రాజెక్టులు సునాయాసంగా ఆయన కంపెనీలకు దక్కుతున్నాయని, అందువల్లనే స్వల్పకాలంలోనే ప్రపంచ బిలియనీర్‌ల జాబితాలో స్థానం పొందగలిగాడని అనేక దేశాల్లో వ్యాపారాలు చేయగలుగుతున్నాడని ప్రతిపక్షాలు ఎప్పటినుంచో ఆరోపిస్తున్నాయి. అమెరికా ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చి సంస్థ హిండెన్‌బర్గ్ 2023లో అదానీ కంపెనీల అక్రమ పద్ధతులను బయపెట్టినపుడు దేశంలో పెద్ద గగ్గోలు వచ్చినా ఆయనపై దర్యాప్తుకు మోదీ ప్రభుత్వం సిద్ధం కాలేదు. ఆనాడు అదానీ కంపెనీల మార్కెట్ కాప్ దాదాపు లక్షకోట్ల రూపాయలు కోల్పోయింది. అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ (డిఒజె) న్యూయార్క్ తూర్పు జిల్లా కోర్టులో దాఖలు చేసిన కేసుతో అదానీ కంపెనీల షేర్లు కుప్పకూలి ఒక్కరోజులోనే రూ.2.60 లక్షల కోట్ల మార్కెట్ విలువ కోల్పోయాయి. ఇటువంటి సంక్షోభాల్లో చిన్న మొత్తాల మదుపుదార్లే ఎక్కువగా నష్టపోతుంటారు. ఈ ఉదంతం దరిమిలా కెన్యా ప్రభుత్వం అదానీ ప్రాజెక్టులను రద్దు చేసుకుంది.

అదానీ గ్రూపు కంపెనీల చైర్మన్ గౌతమ్ అదానీపై విదేశంలో అవినీతి కేసు రిజిష్టర్ కావటం ఇదే మొదటిసారి. ఆయనతోపాటు మరో ఏడుగురు ఎగ్జిక్యూటివ్స్‌పై కేసు దాఖలైంది. భారతదేశంలో (ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, చత్తీస్‌ఘడ్, జమ్మూ–కశ్మీర్, ఒడిసా) అదానీ గ్రీన్ ఎనర్జీ, అజూర్ పవర్‌కు సౌరవిద్యుత్ కాంట్రాక్టులు రాబట్టటానికి జులై 2021 – ఫిబ్రవరి 2022 మధ్య అధికారులకు (రాజకీయ నేతలని అర్థం)25కోట్ల అమెరికన్ డాలర్లు లంచాలుగా సమర్పించింది. అదానీ సౌర విద్యుత్ రేటు హెచ్చుగా ఉండటంతో ఒప్పందాలు చేసుకునేందుకు ముందుకురాని విద్యుత్ పంపిణీ సంస్థలు ఆ తర్వాత కేంద్రప్రభుత్వ పునరుత్పత్తి ఇంధన సంస్థ (ఎస్ఇసిఐ)తో ఒప్పందాలకు ముందుకు వచ్చాయి. ఆ లంచంలో 20కోట్ల డాలర్లు(రూ.1700 కోట్లు) ఆంధ్రప్రదేశ్‌లోని ఆనాటి ప్రభుత్వ పెద్దలకే ముట్టజెప్పారనే ఆరోపణ ప్రచారంలోకి వచ్చింది. అయితే భారత్‌లో లంచాలిస్తే అమెరికాకు ఏమి సంబంధం? అమెరికన్ మదుపుదారుల నుంచి పెట్టుబడి సేకరణకై అక్కడి స్టాక్ ఎక్స్ఛేంజీలో నమోదైన అదానీ కంపెనీలు ఈ అవినీతి, లంచగొండిచర్యలను వెల్లడించకుండా అమెరికన్ పెట్టుబడిదారులను మోసగించారన్నది అభియోగం. విదేశీయుల అవినీతి నిరోధక చట్టం ప్రకారం అదానీ తదితరుల అరెస్టుకు న్యూయార్క్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఏవైనా విదేశీ కంపెనీలు, అమెరికన్ స్టాక్ ఎక్స్ఛేంజీలో నమోదు అయ్యేటప్పుడు ఆ కంపెనీ దాపరికం లేకుండా తమ వ్యవహారాలను వెల్లడించాలని అమెరికన్ చట్టం కోరుతున్నది. అదే ఒక అమెరికన్ ఇండియాలో మదుపుదార్లను దగా చేసినా చర్య తీసుకునే చట్టాలు మనకు లేవు. భోపాల్‌లో యూనియన్ కార్బయిడ్ గ్యాస్ లీక్ ఎంత ఉపద్రవం సృష్టించిందో గుర్తు చేసుకోవచ్చు. దాని ముఖ్యాధికారి ఆండర్సన్ మనదేశం వదిలి స్వదేశం అమెరికా వెళ్లేందుకు అనుమతించాల్సి ఉంది. అమెరికా కోర్టుల్లో కేసువేసి అధిక పరిహారం రాబట్టే అవకాశం లేకుండా పోయింది. న్యూయార్క్ కోర్టు ఆదేశించినంతమాత్రాన భారత్‌లో ఉన్న గౌతమ్ అదానీని అమెరికా ప్రభుత్వ పోలీసు అరెస్టు చేయలేదు – కేంద్రప్రభుత్వం అనుమతిస్తే తప్ప. అయితే ఇంతపెద్ద అవినీతి ఆరోపణలున్న వ్యక్తిని, అతని కంపెనీలను భారతదేశం ఏమీ చేయలేదా? ఇక్కడ అరెస్టు చేయాలంటే మన సిబిఐ దర్యాప్తు చేయాలి. అదానీ వ్యవహారాలను లోతుగా పరిశీలించాలంటే జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అతని కేసు నివేదించాలి. ఇదే ప్రతిపక్షాల డిమాండ్. కాని మోదీ ప్రభుత్వం ఇంతకుమునుపూ సిద్ధం కాలేదు. ఇప్పుడూ కాదు. అదానిపై విమర్శల ద్వారా ప్రతిపక్షాలు ప్రధానిపై పరోక్షంగా గురిపెట్టాయన్నది బిజెపి ఆరోపణ. కావచ్చు. ప్రధాని క్లీన్‌గా బయటకు వచ్చేందుకైనా జెపిసికి అంగీకరించవచ్చుకదా? అదానీపై దర్యాప్తు, జెపిసి డిమాండ్లు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తాయనే బిజెపి వాదన ఎంత అసంబద్ధంగా, హేతువిరుద్ధంగా ఉందో ఊహించుకోవచ్చు. పార్లమెంటు శీతాకాల సమావేశాల ప్రారంభం ముందు బయటపడిన అదానీ అండ్ కో పై భారీ అవినీతి, లంచగొండితనం పార్లమెంటు సమావేశాలను స్తంభింపజేయటం ఖాయం.

# అదానీ విద్యుత్ అవినీతి బండారం


డా. సోమ మర్ల

సోలార్ విద్యుత్ అమ్మకాలకై భారత ప్రభుత్వ అధికారులకు దాదాపు రెండువేల కోట్ల (250 మిలియన్ డాలర్ల) లంచం ఇవ్వజూపాడని గౌతమ్ అదానీపై అమెరికా ప్రభుత్వ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ కమిషను, అటార్నీ జనరల్ తీవ్ర అభియోగాలు చేశాయి. ఇటీవల గ్రీన్ ఎనర్జీ పరిశ్రమలు అమెరికాలో నెలకొల్పటానికి 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టి పదిహేనువేల మంది అక్కడి పౌరులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని గౌతమ్ అదానీ ప్రకటించారు. అమెరికాలో వ్యాపారం చేసే విదేశీ కంపెనీలు తప్పుడు ప్రకటనలు, అవినీతికి పాల్పడితే ఆ కంపెనీలపై న్యాయబద్ధమైన చర్యలు చేపట్టటానికి అక్కడి చట్టాలు తోడ్పడతాయి. కాగా భారత్‌లోని అనేక రాష్ట్రాల్లో (ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్) అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీకి విశాలమైన సోలార్ పార్కులున్నాయనీ, అక్కడ ఉత్పత్తి చేసే విద్యుత్‌ను దేశంలోని వివిధ రాష్ట్రాలకు లాభదాయకంగా విక్రయిస్తున్నామని ఈ సంస్థ ప్రకటించుకున్నది. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వ అధికారులకు విద్యుత్ ఒప్పందాలు కుదుర్చుకునేందుకు తోడ్పడవల్సిందిగా దాదాపు 250 మిలయన్ డాలర్ల లంచాలు ఇవ్వజూపారనేది ప్రధాన అభియోగం. ఇందులో భాగంగా అమెరికాలో మదుపర్ల నుంచి పెట్టుబడులు సేకరించే క్రమంలో అసత్య ప్రకటనలు చేసిన కారణంగా గౌతమ్ అదానీ మేనల్లుడు, వినీత్ జైన్ తదితర అదానీ అమెరికా గ్రీన్ ఎనర్జీ కంపెనీ నిర్వాహకులపై ఈ అభియోగాలు చేశారు.




విశేషమేమిటంటే, 2022వ సంవత్సరంలో అదానీ సంస్థలో ఉత్పత్తి చేసిన విద్యుత్ కొనుగోలుకై అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం కుదిరింది. ఈ విద్యుత్ కొనుగోలు ఒప్పందాన్ని ఆ మర్నాడే అప్పటి రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. కాగా గోప్యంగా ఉంచిన ఈ ఒప్పందం వివరాలను బహిర్గతం చెయ్యాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి డిమాండు చేసింది. అదానీ సంస్థ నుంచి మార్కెట్ విలువ కంటే ఎక్కువ ధర చెల్లించికొనే విద్యుత్‌తో రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెరిగి వినియోగదారులు నష్టపోతారని కూడా కమ్యూనిస్టు పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది.

ఇండియా టుడే (నవంబరు 21, 2024) కథనం ప్రకారం 2021–2023 సంవత్సరాల మధ్య విద్యుత్ కొనుగోళ్లకు, భారతదేశంలో ప్రభుత్వ అధికారులకు చెల్లించిన దాదాపు 265 మిలియన్ డాలర్ల మొత్తంలో అధిక భాగం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక అధికారికి చెల్లించినట్లు ఇమెయిల్, ఫోన్‌కాల్స్ వివరాలతో అమెరికా విచారణ సంస్థలు పేర్కొన్నాయి. ఈ విక్రయాల ద్వారా అదానీ సంస్థకు కేవలం లాభం రూపంలోనే దాదాపు 2బిలియను డాలర్లు లభించగలవని కూడా పేర్కొంది.

దేశంలోని ప్రభుత్వ ఆస్తులైన బొగ్గు, ఖనిజాలకు సంబంధించిన గనులను ఇటీవల కాలంలో ప్రస్తుత భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అతి చౌకగాను లేదా దాదాపు ఉచితంగాను కట్టబెడుతున్నది. దీనిలో భాగంగానే జార్ఖండ్ రాష్ట్రంలోని గొడ్డా జిల్లాలో ఉన్న అపారమైన బొగ్గు గనులను అదానీ పవర్ కంపెనీకి కేంద్ర ప్రభుత్వం బదలాయించింది. దాదాపు 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక కేంద్రాన్ని ఈ కంపెనీ గొడ్డాలో స్థాపించింది. తయారయిన విద్యుత్‌ను బంగ్లాదేశ్ ప్రభుత్వానికి విక్రయించటానికి ఒప్పందాన్ని సైతం అప్పటి ప్రధాని హసీనా బేగంతో చేసుకోవటానికి కేంద్ర ప్రభుత్వం తోడ్పడింది.

అదే విధంగా ఆస్ట్రేలియాలో సైతం బొగ్గు గనులను అదానీ పవర్ కంపెనీ కొనుగోలు చేసింది. విశేషమేమిటంటే ఇతర వనరులు కలిగి ఉన్నా, రాష్ట్ర విద్యుత్ ఉత్పాదక కేంద్రాలు విధిగా ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకొనే బొగ్గును కొనితీరాలి. ఈ ధర స్థానిక మార్కెట్ విలువ కంటే రెండున్నర రెట్లు ఉండటాన్ని గమనించాలి. ఉదాహరణకు 2019లో తమిళనాడు ప్రభుత్వం రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి అదానీ పవర్ ఆస్ట్రేలియా నుంచి దిగుమతులైన బొగ్గు నుంచి స్టాక్ మార్కెట్ కన్నా రెండు రెట్లు అధికంగా చెల్లించి కొనుగోలు చెయ్యవల్సి వచ్చింది. విశేషమేమంటే గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుదుర్చుకొన్న ఒప్పందాన్ని ప్రస్తుత చంద్రబాబునాయుడు ప్రభుత్వం కొనసాగించటం. దీనివలన రాష్ట్రంలో అదానీ సోలార్ విద్యుత్ సరఫరా కారణంగా విద్యుత్ మీటర్లు అమర్చిన తర్వాత దాదాపు 50 నుంచి 100 శాతం యూనిట్‌పై ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది.

ఒకపక్క పర్యావరణానికి హానికలిగించని సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నా అవి అదానీ సంస్థలు చెప్పుకుంటున్నా, వేరొక పక్క విషపూరిత హరిత వాయువులను విడుదలచేసే శిలాజ ఇంధనం బొగ్గు ఉత్పత్తిని అధికంగా వినియోగించి విద్యుత్ తయారుచేస్తున్నది అదానీ పవర్ సంస్థ.

పర్యావరణానికి మేలుచేసే 'గ్రీన్ వాషింగ్' టెక్నాలజీ ద్వారా విద్యుత్, హైడ్రోజన్ తదితర ఇంధనాలను ఉత్పత్తి చేస్తున్నట్లు ప్రకటించుకుంటున్నా, బొగ్గు వినియోగం పెంచడం ద్వారా జరిగే పెరిగే భూతాపం ప్రమాదమే హెచ్చుగానున్నది.

అదానీ సంస్థల అవినీతి, లంచగొండితనాన్ని అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బిఐ వెల్లడిచేస్తూ కేసు పెట్టటం వల్ల –

– ఒక్క రోజులోనే చిన్న మదుపర్లు అదానీ కుంభకోణం వెల్లడి అయిన కొద్ది గంటల్లోనే రూ.2.4లక్షల కోట్లు నష్టపోయారు.

– ఈ వ్యవహారాన్ని పార్లమెంటరీ జెపిసికి నివేదించాలి.

– దిగుమతి అయిన బొగ్గు (ఆస్ట్రేలియా నుండి) కొనుగోళ్లకై ఒత్తిడి, మార్కెట్ రేటు కంటే అధిక వ్యయం చెల్లించి కొనుగోలు చేయటం వలన వివిధ రాష్ట్రాల్లోని డిస్కమ్‌లకు జరిగిన నష్టాన్ని పరిశీలించి, విచారణ చెయ్యటానికి ఇడి, సిబిఐల ద్వారా ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా నిష్పాక్షికంగా విచారణ జరిపించాలి.

– ఇతర ఆర్థిక నేరస్థులతో సమానంగా గౌతమ్ అదానీని వెంటనే అరెస్టు చేయాలి.

ఎయిర్‌పోర్టులు, నౌకాశ్రమాలు, విద్యుత్ పంపిణీ, జలవిద్యుత్, బొగ్గు గనులు, ఎరువుల కంపెనీలనుండి వంటనూనెలు, యాపిల్ కాయలు సైతం వ్యాపారాలన్నీ అదానీ సంస్థలకు ఏకపక్షంగా బదలాయించటం వలన, పోటీతత్వం తగ్గి మార్కెట్‌లో సిమెంట్, వంట నూనెలు, విద్యుత్ వగైరా సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. గత పది సంవత్సరాలుగా సాగుతున్న ఈ ఆర్థిక అవకతవకల, అవినీతి భారాన్ని సామాన్యుడు మోయవల్సి వస్తున్నది.

**ఇండియా టుడే (నవంబరు 21, 2024) కథనం ప్రకారం 2021 – 2023 సంవత్సరాల మధ్య విద్యుత్ కొనుగోళ్లకు, భారతదేశంలో ప్రభుత్వ అధికారులకు చెల్లించిన దాదాపు 265 మిలియన్ డాలర్ల మొత్తంలో అధిక భాగం ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక అధికారికి చెల్లించినట్లు ఇమెయిల్, ఫోన్‌కాల్స్ వివరాలతో అమెరికా విచారణ సంస్థలు పేర్కొన్నాయి. ఈ విక్రయాల ద్వారా అదానీ సంస్థకు కేవలం లాభం రూపంలోనే దాదాపు బిలియను డాలర్లు లభించగలవని కూడా పేర్కొంది.**

# చరిత్ర పుటల్లో ఓ పేజీ కోసం తాప'త్రయం'


ఎస్.బాబు, అధ్యక్షుడు
టిఎస్ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్

పురాణ ఇతిహాసాల కాలం నుండి రాజులు సామాజిక అభివృద్ధిలో భాగంగా చెట్లు నాటించడం, చెరువులు త్రవ్వించడం, దేవాలయాలు నిర్మించడం, రహదారుల ఏర్పాటు, నలంద, తక్షశిల లాంటి విశ్వ విద్యాలయాల నిర్మాణం మొదలైన ప్రజాహిత కార్యాలు చేస్తుండేవారు. ఇందులో వారి స్వార్థం కంటె జనహితమే ఎక్కువగా ఉండేది. రాచరిక వ్యవస్థ అయినా, చరిత్ర పుటల్లో వారికంటూ ఓ పేజీ ఉండాలనే తాపత్రయం వారిలో ఉండేది కాదు. వారి చరిత్రే కావ్యాలుగా వ్రాయబడ్డాయి. అది గతం. మరి వర్తమానంలో మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు చరిత్ర పుటల్లో వారికంటూ ఓ పేజీని ఏర్పాటు చేసుకోవాలని తాపత్రయ పడుతున్నారు. 70వేల పుస్తకాల పేజీలలో సిల్వర్ ఫిష్ లా తిరిగిన పెద్దమనిషి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తరువాత నిజాం నవాబు అయిన ఉస్మాన్ మహబూబ్ మీర్ అలీఖాన్‌ను ఆదర్శంగా తీసుకున్నట్లున్నారు. 1910లో ఉస్మానియా హాస్పిటల్, 1917లో ఉస్మానియా యూనివర్సిటీ, 1919లో హైకోర్టు, 1920లో ఉస్మాన్ సాగర్, 1927లో హిమాయత్ సాగర్ లాంటి కట్టడాలను నిర్మించాడని చరిత్ర చదువుకుని ఉంటారు. ఇబ్రహీం కుతుబ్ షా భాగ్యనగర వాసుల దాహార్తిని తీర్చడం కోసం 1562లో హుస్సేన్ సాగర్ చెరువును నిర్మించాడని 70వేల పుస్తకాల ద్వారా గ్రహించారు. అందుకే మిషన్ కాకతీయ చేపట్టారు. అంతా ఆరంభ శూరత్వమే. అది మధ్యలోనే కొండెక్కింది.

ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రపంచంలో ఉన్న బుద్ధ విగ్రహాల అన్నిటి కంటె ఎత్తైన 58 అడుగు ల ఏకశిలా బుద్ధ విగ్రహాన్ని తయారు చేయించాడని బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రికి తెలుసు. వీటన్నిటి నుండి స్ఫూర్తి పొందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి చిరకాలం తెలంగాణ ప్రజలు తనను గుర్తుంచుకోవాలని, చరిత్రపుటల్లో తనకంటూ ఓ పేజీ ఉండాలనే తాపత్రయంతో ఇంకా 50 సంవత్సరాలు లైఫ్ ఉన్న సెక్రటేరియట్ పాత భవనాలను కూల్చి, 616 కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగంచేసి కొత్త సెక్రటేరియట్ కట్టారు. దీనిలో ఆయన సెల్ఫ్ ఫోకస్ తప్ప ప్రజాహితం ఎక్కడా కనపడదు. పిల్లర్లు కుంగిపోయే విధంగా లక్షన్నర కోట్ల ప్రజాధనం ఖర్చుచేసి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం అందరికీ తెలిసిందే. నిజాం కట్టించిన కట్టడాలు 100 ఏళ్ళు దాటినా ఇంకా చెక్కు చెదరలేదు. కాని ఆయన నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం 4 సంవత్సరాలలోనే పూర్తయి, క్రుంగిపోవడం, బీటలు వారడం జరిగింది. దీన్నిబట్టి ఆ ప్రాజెక్టు క్వాలిటీ ఎంతో అర్థమవుతుంది. దీనిలో జనహితం ఉన్నా, స్వార్థం శాతం ఎక్కువై ప్రాజెక్ట్ క్వాలిటీ దెబ్బతిన్నది. 125 అడుగుల ఎత్తున్న అంబేద్కర్ విగ్రహాన్ని 147కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడం ఓటు బ్యాంక్ రాజకీయం కాదా? ఇది జనహితం కోసమా? లేక తన హితం కోసమా? 180 కోట్ల రూపాయలు ఖర్చుచేసి యాదగిరి గుట్ట దేవాలయాన్ని పునర్నిర్మించి ఆయనకంటూ చరిత్ర పుటలలో ఓ పేజీని ఏర్పాటు చేసుకున్నారు. కాని ఆ ఆలయ నిర్మాణంలో కూడా నాణ్యతా లోపాలు బయటపడుతున్నాయి. దక్షిణ ద్వారం వద్ద 2 అంగుళాల మేరకు భూమి క్రుంగిపోయింది. ఈ నిర్మాణాలన్నింటిలో ఎంత అవినీతి జరిగింది?ఎన్ని వేల కోట్లు చేతులు మారాయో యాదగిరి నారసింహునికే ఎరుక.

దశాబ్ద కాలం తరువాత కాంగ్రెస్ పార్టీ జీవం పోసుకుని 2023 డిసెంబర్‌లో ఆ పార్టీకి చెందిన నాయకుడు ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. ఉద్యోగులకు జీతాలివ్వటానికి, సంక్షేమ పథకాలు అమలు చేయటానికి, ప్రభుత్వం అద్దెకు తీసుకున్న ప్రైవేటు భవనాలకు అద్దె చెల్లించటానికి డబ్బు లేదంటారు. రాష్ట్ర ఖజానా మొత్తం మాజీ ముఖ్యమంత్రి ఆంబోతులా మేసిందు అంటారు. మరి మూసీ సుందరీకరణకు లక్ష కోట్లు ఎలా ఖర్చు చేస్తారు? హైదరాబాద్‌లోని బాపూఘాట్ వద్ద ప్రపంచంలోకెల్లా ఎత్తైన గాంధీ విగ్రహం పెడతానంటారు. యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలను నిర్మించి ఒలింపిక్ గేమ్స్ ను హైదరాబాదులోనే జరుపుతానంటారు. ఆర్టీసిలో మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి మహిళల దృష్టిలో హీరో అయ్యారు. కాని ఆ రాయితీల మొత్తం ఇవ్వకుండా ఆర్టీసిని జీరో చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం, పేదల ప్రభుత్వం అంటారు. మరోప్రక్క హైడ్రా పేరుతో ఆ పేదల కొంపలు కూలుస్తున్నారు. కార్పొరేట్ శక్తులు, బడా వ్యాపారస్తులు, ఎఫ్టీఎల్ మరియు బఫర్ జోన్లలో ఆక్రమించుకుని కట్టిన అనుమతి లేని భవనాలను హైడ్రా కూల్చినపుడు వ్యక్తిగతంగా ముఖ్యమంత్రికి మంచిపేరు వచ్చినా,బీదలకు పునరావాసం ఏర్పాటు చేయకుండా వారి ఇళ్ళు కూల్చేసరికి పార్టీ ఇమేజి డ్యామేజి అయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గుసగుస లాడుతున్నారు. ముఖ్యమంత్రి సంకల్పించుకున్న ఈ పనుల్లో ఏది పూర్తి చేసినా ఆయన కూడా చరిత్ర పుటల్లోకి ఎక్కడం ఖాయం. ఆర్టీసి బస్సులో సీటు కోసం కర్చీఫ్ వేసినట్లు ఈ ముఖ్యమంత్రి కూడా చరిత్ర పుటల్లో ఓ పేజీపై కర్చీఫ్ వేసి రిజర్వు చేసుకున్నారు.

వీళ్ళిద్దరి మధ్య చరిత్రపుటల పేజీలపై పేచీ ఇలా ఉంటే, నేనేం తక్కువ తిన్నానంటూ మాటల మాంత్రికుడు, 56 అంగుళాల ఛాతీ కలిగిన మన ప్రధాన మంత్రి కూడా చరిత్ర పుటల్లో తనకంటూ ఓ పేజీని ఆల్రెడీ ఏర్పాటు చేసుకున్నారు. ప్రధాన మంత్రి చేసే పనులన్నీ కంప్యూటర్ లో కట్ అండ్ పేస్ట్ లా ఉంటాయి. ఎందుకంటే 1978 లో జనతా పార్టీ పరిపాలనలో 500, 1000, 10,000 రూపాయల నోట్లు ఆ ప్రభుత్వం రద్దు చేసింది.

2016 లో అదే పద్ధతిని పునరావృతం చేస్తూ 1000, 500 రూపాయల నోట్లను రద్దు చేస్తూ కట్ అండ్ పేస్ట్ చేసి చరిత్ర సృష్టించిన మహామేధావి. దీని వల్ల షాడో ఎకానమీ ఎంత వచ్చి పడిందో అభినవ ఎకానమిస్ట్ అయిన ఆయనకే తెలియాలి. ఈ ఉపద్రవం జరిగిన 2 నెలల తరువాత సర్జికల్ స్ట్రైక్స్ చేయించి మంచి వ్యూహకర్తగా ప్రచారం చేసుకున్న అపర జ్ఞాని. 2011 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా సర్జికల్ స్ట్రైక్స్ జరిగాయి. కానీ కాంగ్రెస్ గవర్నమెంట్ ప్రచారం చేసుకోలేదు. ఎందుకంటే ఆనాటి ప్రధాన మంత్రిది మాట రాని మౌనం. ఈనాటి ప్రధాన మంత్రేమో మాటల మాంత్రికుడు. ఇది కూడా కట్ అండ్ పేస్ట్ నిర్ణయమే.

అయోధ్య రామాలయం నిర్మాణం ఆయన జీవితాశయం. ఆలయ నిర్మాణం పూర్తిచేసి తన ఆశయం నెరవేర్చుకుని పట్టువదలని విక్రమార్కుడనిపించుకున్నారు. ప్రపంచంలో అత్యంత ఎత్తైన (600 అడుగులు) సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని నిర్మించి ప్రాంతీయ అభిమానాన్ని చాటుకున్నారు. ఆర్టికల్ 370 రద్దు చేస్తే మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాశ్మీరీలు బిజెపిని తిరస్కరించడంతో ప్రధానమంత్రి గుండెజారి గల్లతయింది. చరిత్ర పుటల్లో మరో పేజీ కోసం సెంట్రల్ విస్టా పేరుతో త్రిభుజాకారంలో కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించారు. కాకపోతే 70 వేల పుస్తకాలు చదివినవారిలా పాత భవనాలను కూల్చలేదు.

ఒకే దేశం, ఒకే ఎన్నిక అంటూ జమిలి ఎన్నికల వ్యూహం తన మస్తిష్కంలో పొందుపరచుకున్నారు. ఇది కూడా కట్ అండ్ పేస్ట్ వ్యవహారమే. 1967 వరకు ఈ దేశంలో జమిలి ఎన్నికలు అమలయిన విషయం ఆయనకు గుర్తు లేదేమో. పాత సీసాలో కొత్త సారా లాగా పాత విధానాన్నే రిపీట్ చేస్తూ కొత్తగా చూపించే ప్రయత్నం చేస్తుంటారు.2047 వ సంవత్సరం వరకు వికసిత భారత్ అవుతుంది అంటారు. అంటే ఇప్పుడు భారతదేశం మొగ్గ దశలో ఉన్నదని ఆయన ఒప్పుకుంటూనే దేశం అభివృద్ధి చెందిందంటూ, ప్రపంచ దేశాలకు పోటీ ఇస్తున్నామంటూ ఊదరగొడుతున్నారు. ఇలా వివాదాస్పద వ్యాఖ్యలు చేయటం ఛప్పన్ ఇంచెస్ ఛాతీ కలిగిన ఆయనకు శోభ ఇవ్వదు కదా. అయినా సరే పాతవాటినే పునరావృతం చేస్తూ అవన్నీ తన మస్తిష్కంలోంచి వచ్చిన కొత్త ఆలోచనలే అంటూ డాంబికాలు పోతున్నారు. బిజెపి పదేళ్ళ పాలనలో ఒక్క జాతీయ ప్రాజెక్టు నిర్మించిన దాఖలాలు లేవు. పోలవరం జాతీయ ప్రాజెక్టుగా చేపట్టి 10 ఏళ్ళు గడిచినా ఇంతవరకు అది పూర్తయింది లేదు.

ఈ నాయకులు విగ్రహాల నిర్మాణంలో పోటీ పడే బదులు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి అన్నదాతలను ఆదుకోవచ్చు. వారి ఆత్మహత్యలను అడ్డుకోవచ్చు. లక్షల్లో పెరిగిపోతున్న నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించవచ్చు. దేశంలో అక్షరాస్యత సంఖ్య పెంచవచ్చు. సంపదను సృష్టించవచ్చు. ప్రతిరోజూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, ఆగడాలను నియంత్రించవచ్చు. కాని ఇవేమీ వారు చేయరు. నాయకులు ఎవరైనా, ఏ రాజకీయ పార్టీకి చెందినవారైనా తమ అస్తిత్వం కోసం తాపత్రయపడటంతో సమాజ హితం మరుగున పడుతోంది. ఇటువంటి వారి ఏలుబడిలో ఎన్ని దశాబ్దాలున్నా ఆర్భాటాలు, అప్పులే తప్ప సామాన్యుడికి, దేశానికి, రాష్ట్రాలకు ఒరిగేదేమీ ఉండదు.

(అభిప్రాయాలు రచయిత సొంతం)

# సంఘటితశక్తిగా.. మహిళల అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడుదాం


నేదునూరి జ్యోతి
ప్రధాన కార్యదర్శి
భారత జాతీయ మహిళా సమాఖ్య
తెలంగాణ స్టేట్‌కౌన్సిల్
(ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు)

నేడు దేశంలో ఉనికిలో ఉన్న సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక నిర్మాణాలే ప్రజల జీవితాలతో పాటు మహిళల యొక్క జీవితాలను నిర్దేశిస్తాయి పితృస్వామ్యం ప్రపంచీకరణ వాణిజ్యకరణ సరళీకరణ ప్రైవేటీకరణ కొనసాగుతున్న నేటి భారతీయ పరిస్థితుల్లో మహిళా సాధికారిక సమానత అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నది ఈ నేపథ్యంలో మహిళల సంఘటితశక్తి ఆవశ్యకమై ఉన్నది.

మహిళలు ఆర్థిక సాంఘిక రాజకీ య రంగాలలో దోపిడీకి వివక్షతకు గురికావడం జరుగుతుంది. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ భారతదేశ వ్యవస్థ అని చెప్పుకుంటున్నప్పటికీ స్త్రీకి దక్కాల్సిన హక్కులు పితృస్వామిక వ్యవస్థ ప్రభావంతో దక్కడం లేదు. నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మించుకోవడానికి ప్రజాస్వామిక వర్గ పోరాటాలతో మహిళా ఉద్యమం మమేకం కావాలని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు) పిలుపునిస్తుంది.

సంఘటిత అసంఘటిత రంగాలలో మహిళల భాగస్వా మ్యం దినదినం పెరుగుతున్నది. అంగనివాడి టీచర్లుగా, ఆయాలుగా, మధ్యాహ్న భోజన వంట కార్మికులుగా, గ్రామపంచాయతీలో సఫాయి కార్మికులుగా, మునిసిపాలిటీ పారిశు ధ్ధ్య కార్మికులుగా, మాల్స్‌లలో పెట్రోల్ బంకుల్లో అనేక రంగాల్లో పనిచేస్తున్న మహిళలు శ్రమదోపిడీకి గురవుతున్నారు. పనిగంటలు ఎక్కువ చేస్తున్నారు తక్కువ వేతనాలతో కుటుంబాలు గడపడం దినదినగండంగా కొనసాగుతున్నది. కార్మిక చట్టాల్ని అమలుపరిచి కనీస వేతనం 25వేల రూపాయలు ఇచ్చి విశ్రాంతి సమయము ఈఎస్ఐ పిఎఫ్ జాతీయ సెలవు దినాలను కల్పించాలని ఉద్యమాలు చేయడం జరుగుతున్నది. ప్రభుత్వం కూడా శ్రామిక మహిళలను దోచుకుంటుంది. ఔట్సోర్సింగ్ పేరుతో కాంట్రాక్టు కార్మికుల పేరుతో స్కీమ్ వర్కర్ల పేరుతో గౌరవ వేతనాలు ఇస్తున్నారు తప్ప నిజ వేతనాల్ని జీవన వ్యయ వేతనాల్ని అందచేయకపోవడం మహిళా శ్రమ శక్తిని దోచుకోవడమే. ఇలాంటి మహిళా వ్యతిరేక ప్రభుత్వాన్ని తరిమి కొట్టడం కోసం ఐక్య మహిళా ఉద్యమాలు నిరంతరం కొనసాగిస్తామని అందుకు మహిళ లోకం సన్నద్ధం కావాలని ఎన్‌ఎఫ్‌ఐడబ్ల్యు పిలుపునిస్తుంది.

ఐక్యరాజ్యసమితి 1975వ సంవత్సరాన్ని మహిళా సంవత్సరంగా ప్రకటించి శాంతి అభివృద్ధి సమానత్వం సాధించాలని నిర్దేశించినప్పటికీ సోషలిస్టు దేశాలు మినహాయిస్తే పెట్టుబడిదారి దేశాలలో ఎక్కడ సమానత్వం సాధికారిక సాధించబడలేదు. 1910 మార్చి 8 డెన్మార్క్ రాజధాని కోపెన్‌హేగెన్ పట్టణంలో ప్రపంచ మహిళా ఉద్యమ నేత, నిర్మాత ప్రముఖ జర్మన్ కమ్యూనిస్టు నాయకురాలు క్లారా జెట్కిన్ మహిళల హక్కులే మానవ హక్కులని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించడం జరిగింది. మహిళ ఉద్యమ దినోత్సవం పాలకవర్గాలు ఉత్సవ దినంగా మార్చడం విచారకరం. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పోరాట దినంగా భారత జాతీయ మహిళా సమాఖ్య పాటిస్తూ పోరాడుతూ వస్తున్నది.

33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు నారీ శక్తి అధినియం బిల్లు పేరుతో తీసుకురావడానికి భారత జాతీయ మహిళా సమాఖ్య ఇతర మహిళా సంఘాలతో కలిపి పార్లమెంటు లోపల బయట నిర్వహించిన ఉద్యమ ఫలితమే. జనగణన తరువాత అసెంబ్లీ పార్లమెంటరీ స్థానాల పునర్విభజన తర్వాత 2029లో ఆ చట్టాన్ని అమలు చేస్తామని చెప్పడం ఆక్షేపణీయం. వెంట నే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లోనే మహిళా చట్టాన్ని సవరించి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

నూతన సామాజిక వ్యవస్థ నిర్మాణం కోసం మహిళలంతా ఏకం కావాలి. మహిళల అసలైన విముక్తి ప్రధాన లక్ష్యాలుగా మహిళలందరూ సంఘటితంగా సామాజికంగా పోరాడి సమాజంలో ఆర్థిక సామాజిక మార్పులు తీసుకురావడానికి సాంఘిక విప్లవానికి సన్నద్ధం కావాలని భారత జాతీయ మహిళా సమాఖ్య పిడికిలెత్తి పిలుస్తుంది. సమాన పనికి సమాన వేతనం, ఉపాధి హక్కు, ఉద్యోగ హక్కు, చట్టసభలలో ప్రవేశించే హక్కు, పరిశ్రమలలో పనిచేసే వారికి గ్రామీణ మహిళలకు పురుషులతో సమాన వేతనం పొందే హక్కు, ప్రసూతి సెలవులు వేతనంతో పొందే హక్కు, తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండడానికి పౌష్టిక ఆహారాన్ని పొందే హక్కు నేటికి అమలు చేసి అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యాన్ని పెంచాలని ఉద్యమిద్దాం.

మహిళల హక్కులే మానవ హక్కులని తొలిసారిగా గొంతెత్తి నినదించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే. మనువాద పితృస్వామ్యానికి వ్యతిరేకంగా అన్ని రకాల మహిళ హక్కుల కోసం పోరాటం చేయడం తన సామాజిక బాధ్యతగా నమ్మి కులకట్టుబాట్లను ధిక్కరించింది సావిత్రిబాయి. మహిళలకు విద్య ఉన్నప్పుడే మనువాదానికి వ్యతిరేకంగా పోరుడుతారని అందు కోసం ఉచిత పాఠశాలను నడిపిన మొదటి ఉపాధ్యాయురాలను అదర్శంగా తీసుకుందాం, మహిళ పోరాటాలను ఉధృతం చేద్దాం.

దేశంలో స్త్రీని ఆదిపరాశక్తితో పోలుస్తారు, అర్ధనారీశ్వరులుగా గొప్ప స్థానం కల్పిస్తారు, ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెబుతారు కానీ ఇవన్నీ మాటలకే పరిమితం. మహిళను ఆదిపరాశక్తిగా పూజించడం కాదు అణిచివేతకు గురిచేస్తున్నారు. సమాన హోదా కాదు తిరస్కారం వివక్షత చూపెడుతున్నారు.




జనాభా నిష్పత్తిని బట్టి అందరికీ సమాన అవకాశాలు వచ్చినప్పుడే భారతదేశంలో నూత్న విప్లవం వస్తుందని అంబేద్కర్ చెప్పారు. స్త్రీ ఒక ఉజ్వల శక్తి. వీరు పార్లమెంట్‌లోకి ఎక్కువగా వెళితే సమాజ భవితవ్యమే మారిపోతుంది. కుటుంబాన్ని తీర్చిదిద్దినట్లే సమాజాన్ని తీర్చిదిద్దగలరు.

విప్లవ వీర వనితల త్యాగాల స్ఫూర్తితో తెలంగాణ మహిళా సమాఖ్య మహిళ పోరాటాలను ఉధృతం చేస్తుంది.

*(సందర్భం : ఈనెల 23, 24 తేదీలలో రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ హైదరాబాద్‌లో జరుగుతుంది. ఢిల్లీలో డిసెంబర్ 6,7 తేదీలలో జరిగే జాతీయ మహాసభలలో భవిష్యత్తు పోరాట కార్యాచరణను రూపొందించ బోతున్నాం).*

## హామీల అమలు కోసం ఆర్‌టిసి జెఎసి

# 5న 'ఛలో బస్ భవన్'

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తోందని, కార్మికులు కూడా సంబరాలు చేసుకునే విధంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని టిజిఎస్ ఆర్‌టిసి జెఎసి డిమాండ్ చేసింది. ప్రభుత్వం, యాజమాన్యం కార్మికుల న్యాయమైన హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 5వ తేదీన 'ఛలో బస్ భవన్' కార్యక్రమానికి జెఎసి పిలుపునిచ్చింది. హైదరాబాద్ అజామాబాద్‌లోని ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో శుక్రవారం జెఎసి సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో జెఎసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ థామస్‌రెడ్డి, కోకన్వీనర్స్ కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, వి.బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్‌టిసి కార్మికులకు సంబంధించి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ప్రధానంగా ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని చెప్పి చేయకపోవడం పట్ల కార్మిక వర్గం తీవ్ర నిరాశ నిస్పృహలకు లోనైందన్నారు. సంస్థలో కార్మిక సంఘాల పునరుద్ధరణ, గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించి 8 నెలలు కావస్తున్నా కార్యరూపం దాల్చకపోవడంతో ప్రభుత్వంపై కార్మికులు విశ్వాసం కోల్పోయరన్నారు. వెంటనే ఇచ్చిన మాట ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని కోరారు. 2021 వేతన సవరణ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం 4 సంవత్సరాలు కాలం దాటిపోయినా ఇంతవరకు దీనిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం, యజమాన్యాలు



కుట్రపూరితంగా కాలుష్య నివారణ పేరుతో ప్రైవేట్ ఆపరేటర్ల కబంధ హస్తాలలోకి ఆర్‌టిసి సంస్థను నెడుతున్నారని విమర్శించారు. అందులో భాగంగానే ప్రైవేట్ ఎలక్ట్రిక్ బస్సులను వేలాదిగా సంస్థలోకి జొప్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌టిసి ఉనికినే లేకుండా చేసే ప్రయత్నాలను ప్రభుత్వం, యజమాన్యం మానుకోవాలన్నారు.

ప్రభుత్వానికి ఆర్‌టిసిని అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ఉంటే ఎలక్ట్రిక్ బస్సులకు ఇచ్చే సబ్సిడిని ఆర్‌టిసికి ఇచ్చి ప్రభుత్వమే ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి, సంస్థకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 23న ప్రభుత్వం ఆర్‌టిసిపై నిర్వహించే సమీక్షా సమావేశంలో జెఎసి లేవనెత్తిన డిమాండ్లన్నింటిపై సానుకూల నిర్ణయాలు తీసుకుని, కార్మికులకు తీపికబురు అందిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఆర్‌టిసి జెఎసిలోకి రాకుండా బయట ఉన్న సంఘాలు ఇప్పటికైనా కార్మిక శ్రేయస్సును కోరి జెఎసిలోకి చేరాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జెఎసి ప్రతినిధులు ఎం.ఎ.మాజీద్, బి.రాములు, పాండురంగయ్య, యాదయ్య, శ్రీనివాస్ గౌడ్, రామిరెడ్డి పాల్గొన్నారు.

## అదానీ గ్రూప్ అవినీతిపై జెపిసి కమిటీ విచారణ చేపట్టాలి

### ఎఐవైఎఫ్ డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అదానీ గ్రూప్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) విచారణ చేపట్టాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. గౌతమ్ అదానీ, అతని సహచరులపై అమెరికన్ కోర్టులో $250 మిలియన్ల లంచం(రూ.2500 కోట్ల) స్కాం పై నమోదైన కేసు నమోదుకావడమంటే దేశాన్ని దోచుకునేందుకు కార్పొరేట్ సంస్థలు ఎంతకు బరితెగిస్తున్నారో అనేదానికి ఇది నిదర్శమని ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలీ ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర లు అన్నారు. అదానీ గ్రూపైపై తీవ్రమైన నేరారోపణలు ఉన్నాయని, ఈ ఘటన ద్వారా వారి మురికి ముఖం ప్రజలకు తెలిసిందన్నారు.మోదీఅదానీ అనుబంధం దేశానికి తీవ్ర ముప్పని, సామాన్య ప్రజానీకం పేదరికం, ధరల పెరుగుదల, నిరుద్యోగం మరియు ఇతర సమస్యలతో కొట్టుమిట్టాడుతుండగా, మోడీ అధికారం చేపట్టిన తర్వాత అదానీ సంపద అనేక రెట్లు పెరిగిందన్నారు. అదానీ గ్రూపుకు సంబంధించిన సూచన దేశంలో అదానీ యొక్క అసాధారణ ప్రభావాన్ని బహిర్గతం చేసిందన్నారు. గతంలో హిండెన్‌బర్గ్‌చేసిన ఆరోపణలను కూడా వాస్తవమేనని వారు గుర్తు చేశారు.కార్పొరేట్ దురాశ ,రాజకీయ శక్తి యొక్క ప్రమాదకరమైన ఖండనను బహిర్గతం చేస్తుందన్నారు. ఈ లంచం కుంభకోణం అదానీ ప్రతిష్టను మరింత దిగజార్చిందని,భారత ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాత్రను ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు.భారతదేశంలో సెబీ వంటి నియంత్రణ సంస్థల పాత్ర , దేశ ఆర్థిక వ్యవస్థ, ప్రజల ప్రయోజనాలను కాపాడటంలో విఫలమైందనే ప్రశ్నలను లేవనెత్తిందన్నారు. అదానీ యొక్క అనైతిక వ్యాపార విధానాలపై జెపిసి విచారణ చేపట్టాలని, బిజెపి ఆధ్వర్యంలోని క్రోనీ క్యాపిటలిజం యొక్క పూర్తి స్థాయిని బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. అదానీ గ్రూపునకు ఇచ్చిన కాంట్రాక్టులు, ప్రాజెక్టులన్నీ వెనక్కి తీసుకోవాలని, తక్షణమే జెపిసి విచారణకు డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు ఎఐవైఎఫ్ పిలుపునిస్తుందన్నారు.

## తెలంగాణ మత్స్యశాఖకు జాతీయ అవార్డు

### ఢిల్లీలో అవార్డును ప్రదానం చేసిన కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ మత్స్యశాఖ 2024 సంవత్సరానికి 'ఉత్తమ అంతర్గత మత్స్యకారులు'గా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఈ అవార్డు 2024లో మత్స్యశాఖ చేపట్టిన వినూత్న కార్యక్రమాలు, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కేంద్రం ప్రకటించింది. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేతుల మీదుగా ఈ జాతీయ అవార్డును ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, మత్స్యశాఖ డైరెక్టర్ ప్రియాంక ఆల అందుకున్నారు. అందుకున్న అవార్డును శుక్రవారం అధికారులు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని కలిసి అధికారికంగా అందించారు. తెలంగాణ మత్స్యశాఖ దేశంలో అగ్రగామిగా నిలిచింది. రాష్ట్రంలో 5,901 మత్స్య సహకార సంఘాలు 4,13,120 సభ్యులతో పనిచేస్తున్నాయి. డిసెంబర్ 2023 నుండి 225 కొత్త సంఘాలను ఏర్పాటు చేసి, 8,069 కొత్త సభ్యులను చేర్చడం ద్వారా సహకార సంఘాల విస్తరణను బలోపేతం చేసింది. బీమా పథకంలో 4.16 లక్షల మత్స్యకారుల జీవితాలను కాపాడటానికి రూ.139.77 లక్షల ప్రీమియం చెల్లించి ఆదర్శంగా నిలిచింది. కొత్త మత్స్య కుంటల నిర్మాణం కోసం రూ.2145.44 లక్షల వ్యయంతో 195.94 హెక్టార్లకు అనుమతులు మంజూరు చేయబడింది. మంచిర్యాల జిల్లా యెల్లంపల్లి జలాశయం వద్ద కొర్రమీను చేపల సంరక్షణ కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఐసీఏఆర్ సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్రెష్వాటర్ అక్వాకల్చర్ సహకారంతో ఏర్పాటు చేయనున్నారు. రంగారెడ్డి జిల్లా కోహెడలో రూ.47.03 కోట్ల వ్యయంతో ఆధునిక మత్స్య మార్కెట్ నిర్మాణం జరుగుతోంది. 'ఇందిరా మహిళ శక్తి' పథకంలో 32 మొబైల్ ఫిష్ రిటైల్ అవుట్లెట్లను 60% సబ్సిడీతో మహిళా సంఘాలకు అందచేయనున్నారు. ఈ ఏడాది 4.56 లక్షల టన్నుల మత్స్య ఉత్పత్తితో రూ.7059.04 కోట్ల ఆదాయాన్ని సాధించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో మత్స్య రంగం కీలక పాత్ర పోషించింది. ఈ విజయాలతో తెలంగాణ రాష్ట్రం దేశంలో మత్స్యరంగంలో నూతన ఒరవడులను సృష్టించి అగ్రస్థానంలో నిలిచింది.

## దక్షిణమధ్య రైల్వే వ్యాప్తంగా...

# పార్శిల్ కార్యాలయాల్లో క్యూ ఆర్ కోడ్









**ప్రజాపక్షం / హైదరాబాద్ :** దక్షిణ మధ్య రైల్వే వ్యాప్తంగా డిజిటల్ చెల్లింపులను సులభతరం చేయడానికి , రైలు వినియోగదారుల వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి దక్షిణ మధ్య రైల్వే పలు చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి డిజిటల్ చెల్లింపులను పెంచడానికి ఆరు డివిజన్లలోని రైల్వే స్టేషన్లలో 35 ప్రధాన పార్శిల్ కార్యాలయాలలో క్యూఆర్ కోడ్ ద్వారా ఛార్జీల చెల్లింపు అదనపు సౌకర్యాన్ని ప్రవేశపెట్టింది. సికింద్రాబాద్ డివిజన్‌లోని సికింద్రాబాద్ , హైదరాబాద్, వరంగల్ , బీదర్ , కాజీపేట, లింగంపల్లి , హైదరాబాద్ డివిజన్‌లోని కాచిగూడ , నిజామాబాద్ , విజయవాడ డివిజన్‌లోని విజయవాడ, రాజమండ్రి, ఏలూరు , సామర్లకోట , గుడివాడ , తెనాలి , గూడూరు , కాకినాడ టౌన్, కాకినాడ పోర్టు, మచిలీపట్నం , నర్సాపూర్ , అలాగే గుంతకల్ డివిజన్‌లోని కడప , అనంతపురం , రాయచూర్ , ధర్మవరం , తిరుపతి , గుంతకల్లు , రేణిగుంట , డోన్ , చిత్తూరుతో పాటు గుంటూరు డివిజన్‌లోని గుంటూరు, నంద్యాల నాందేడ్ డివిజన్ లోని ఆదిలాబాద్ , హెచ్ఎస్ నాందేడ్ పర్భాని, ఔరంగాబాద్, పూర్ణ మొదలైన పార్శిల్ కార్యాలయాలు, స్టేషన్లలో క్యూ ఆర్ కోడ్ ని ప్రవేశపెట్టింది. ఈ క్యూ ఆర్ కోడ్ కు స్కాన్ చేయడం ద్వారా యూపిఐ ద్వారా చెల్లింపు చేసే సదుపాయం కల్పించడానికి పార్సెల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (పిఎంఎస్)లో ఐటి అప్లికేషన్‌ను తగిన విధంగా మార్పు చేసి ప్రారంభించారు. దీని ప్రకారం క్యూ ఆర్ కోడ్ డిస్ప్లే పరికరాలు పార్శిల్ కార్యాలయాల వద్ద ఏర్పాటు చేశారు. పిఎంఎస్. సిస్టమ్‌కు దీనిని అనుసంధానించారు. సంబంధిత లావాదేవీ నిర్దిష్ట క్యూ ఆర్ కోడ్ నకు స్కాన్ చేయడం ద్వారా చెల్లింపులు చేయవచ్చు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వినియోగదార్ల ప్రయోజనం కోసం మరొక డిజిటల్ చెల్లింపు ఎంపికను ప్రవేశపెట్టినందుకు గాను కమర్షియల్ టెక్నికల్ స్టాఫ్ ప్రయత్నాలను అభినందించారు. ఈ సదుపాయం పార్శిల్ బుకింగ్ లావాదేవీని పూర్తి చేయడానికి తీసుకునే మొత్తం సమయాన్ని తగ్గిస్తుందని, నగదు చెల్లింపులకు సంబంధించిన సమస్యలను నివారిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇది వినియోగదారులకు అవాంతరాలు లేని, సురక్షితమైన సదుపాయమైన చెల్లింపు విధానం అని ఆయన తెలియజేశారు.

### అరటి పండ్ల ఎగుమతి రైలును ప్రారంభించిన ద.మ రైల్వే

**✻ కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇందుకు సహకారం**

దక్షిణమధ్య రైల్వే ఈ సీజన్‌లో మొట్ట మొదటి అరటి పండ్ల ఎగుమతి రైలును శుక్రవారం ఆంధ్రప్రదేశ్ లోని తాడిపత్రి నుండి ప్రారంభించింది. కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (కాంకర్) సహకారంతో దక్షిణ మధ్య రైల్వే వీటి ఎగుమతులకు శ్రీకారం చుడుతోంది. ప్రపంచ పండ్ల ఎగుమతి మార్కెట్‌లో భారతదేశ స్థానాన్ని పెంపొందించడంలోఈ చొరవ ఒక ప్రధానమైన మైలురాయిని సూచిస్తోంది. ఎస్‌కె ఎక్స్‌పోర్ట్స్ అనే సంస్థ ఈ రైలులోనున్న 680 టన్నుల అరటి పండ్లను ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్రస్ట్ (జెఎన్‌పిటి)కి చేరవేస్తుంది. అక్కడి నుండి అరటి పండ్లకు కీలక మార్కెట్ గల ఇరాక్, ఖతార్, కువైట్ సౌదీ అరేబియాతో సహా ఇతర మిడిల్ ఈస్ట్ ప్రాంతాలకు ఎగుమతి చేయనున్నారు. భారత దేశం నుండి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిని క్రమబద్ధీకరించడానికి చేస్తున్న విస్తృత ప్రయత్నంలో ఈప్రాజెక్టు ఒక భాగం కావడం గమనార్హం. కాంకర్ భారతీయ రైల్వేల మద్దతుతో అరటి పండ్ల విశ్వసనీయత సమర్థవంతమైన రవాణాను నిర్ధారిస్తోంది. దాని విస్తృతమైనలాజిస్టిక్స్ నెట్ వర్క్‌ను ప్రభావితం చేస్తూ కాంకర్ తుది పరిష్కారాలను అందించడం ద్వారా వ్యవసాయ క్షేత్రాల నుండి ప్రపంచంలోని ఇతర గమ్యస్థానాలకు సాఫీగా రవాణా జరిగేలా చూస్తుంది. ఈ విజయవంతమైన అరటి పండ్ల ఎగుమతి చొరవ రైతులు, ఎగుమతిదారులు, కాంకర్, దక్షిణ మధ్య రైల్వేల మధ్య సమర్థ వంతమైన సహకారాన్ని హైలైట్ చేస్తూ వ్యవసాయ వస్తువులలో ప్రపంచ వాణిజ్యానికి నూతన ప్రమాణాలను చేకూరుస్తుంది.

## ఎసిబికి చిక్కిన ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసును మూసివేసేందుకు రూ.15వేలు లంచం తీసుకుంటున్న బండ్లగూడ ఎస్ఐ ఆర్.పవన్, కానిస్టేబుళ్లు సిహెచ్. రామకృష్ణ,బి.సంతోష్‌లను అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు శుక్రవారం రాత్రి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. బండ్లగూడ పోలీసు స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 116/2024పై పోలీసులు కేసు నమోదు చేశారు. నమోదైన ఈకేసును మూసివేసేందుకు బాధితుడి నుంచి ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుళ్లు లంచం డబ్బు డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధితుడు ఎసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు. పథకంలో భాగంగా బాధితుడు శుక్రవారం రాత్రి 7 గంటలకు బండ్లగూడ పోలీసు స్టేషన్‌లో పై ముగ్గురు పోలీసు అధికారులకు రూ.15 వేల నగదు ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. నిందితులు ముగ్గురిని ఎసిబి ప్రత్యేక న్యాయమూర్తి ముందు ఎసిబి అధికారులు హాజరుపర్చారు. కేసు దర్యాప్తులో ఉందని ఎసిబి అధికారులు తెలిపారు.



## అదానీ అంశంతో అంతర్జాతీయ దేశ ప్రతిష్ట మసకబారింది : కెటిఆర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అదానీ ఆర్థిక అక్రమాలకు పాల్పడుతున్నారని తాము అప్పడే చెప్పామని, ఆయన బండారం ఇప్పుడు మరోసారి అంతర్జాతీయంగా బయటపడిందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కె.తారకరామారావు అన్నారు. అదానీ పై కేసు పెట్టాలని, జెపిసి వేయాలని అనేక సార్లు బిఆర్ఎస్ డిమాండ్ చేసినా ప్రధాని మోదీ మాత్రం పట్టించుకోలేదన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఆయన. మీడియాతో మాట్లాడుతూ అదానీ అంశం కారణంగా భారత దేశ ప్రతిష్ట అంతర్జాతీయంగా మసకబారిందన్నారు. అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టి చాలా మంది మధ్య తరగతి మదుపర్లు నష్టపోయారని తెలిపారు.. అదానీ ఎన్నిసార్లు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని ప్రయత్నించినతాము ఆయనను రానివ్వలేదు. కానీ రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న అదానీకి కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్ర తివాచీలు ఆ సంస్థలతో రూ. 12, 400 కోట్లు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు ఘనంగా చెప్పుకుందన్నారు. ఢిల్లీలో అవినీతిపరుడైన వ్యక్తే రాష్ట్రంలో ఎలా నీతిమంతుడు అయ్యాడో సిఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని, అదేవిధంగా ఆదానీ వ్యవహారంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి వైఖరి ఏమిటోస్పష్టం చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

## కర్నాటకలో తుంగభద్ర బోర్డు సమావేశం

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** కర్నాటక రాష్ట్రంలోని హోస్పేట్‌లో తుంగభద్ర బోర్డు 222వ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం తరపున ఇరిగేషన్ శాఖ ఈఎన్‌సి (జనరల్) గుమ్మడి అనిల్ కుమార్ , అంతర్ రాష్ట్ర విభాగం పర్యవేక్షక అభియంత సల్లా విజయకుమార్‌లు హాజరైనారు.

కాగా డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ (డిఎస్‌ఆర్‌పి) సిఫారసుల మేరకు గేట్ల మీదుగా నీరు పోకుండా స్పిల్‌వే గేట్ల ఎత్తును పెంచడం తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు.

## 'ప్రజావాణి' వల్ల అందిన ఎలక్ట్రికల్ ఆటో

### ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారుడు మేథరి అశోక్

### ఎలక్ట్రికల్ ఆటోలో ప్రయాణించిన చిన్నారెడ్డి, దివ్య దేవరాజన్



**ప్రజాపక్షం /హైదరాబాద్ :** ముఖ్యమంత్రి ''ప్రజావాణి '' కార్యక్రమం వల్ల హైదరాబాద్‌లోని ఎర్రగడ్డకు చెందిన ఎస్‌సి యువకుడు మేథరి అశోక్‌కు స్వయం ఉపాధి కోసం ఎలక్ట్రికల్ ఆటో సకాలంలో అందింది. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఎలక్ట్రికల్ ఆటోతో వచ్చిన అశోక్ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, సిఎం ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్‌లను ఎలక్ట్రికల్ ఆటోలో ఎక్కించుకొని సవారి చేశారు. ఎలక్ట్రికల్ ఆటో పొందిన మేథరి అశోక్‌కు ఈ సందర్భంగా ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హైదరాబాద్ జిల్లా ఎస్‌సి కార్పొరేషన్ సబ్సిడి ద్వారా స్వయం ఉపాధి కోసం మేథరి అశోక్‌కు ఎలక్ట్రికల్ వాహనం కొనుగోలు చేసేందుకు రుణం మంజూరు అయింది. అయితే వాహనాల డీలర్ వద్ద ఎలక్ట్రికల్ ఆటో రిలీజ్ కోటా మించి పోవడం వల్ల ఆటో ఇవ్వడం కుదరదని ఇటీవల డీలర్ చెప్పడంతో అశోక్ ప్రజావాణి కార్యక్రమంలో తన పరిస్థితిని వివరిస్తూ మూడు వారాల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ఈ సందర్భంగా రవాణా శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి ఎలక్ట్రికల్ ఆటోను రిలీజ్ చేయించారు. ఎలక్ట్రికల్ ఆటో ద్వారా రోజుకు కనీసం రూ. 1000 సంపాధించుకుంటున్నట్లు మేథరి అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డికి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ కు అశోక్ ధన్యవాదాలు తెలిపారు.



## 25న బిసిల సమరభేరి

### ఆర్.కృష్ణయ్య పిలుపు

**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** కేంద్రప్రభుత్వం జన గణనలో కులగణన చేపట్టాలని, పార్లమెంట్ లో బిల్లు పెట్టి చట్టసభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రత్యేక మంత్రిత్వశాఖ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే బిసిల సమరభేరి మహాసభను జయప్రదం చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ అధ్యక్షతన జరిగిన కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేట్‌రంగంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు రిజర్వేషన్లు పెట్టాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దేశంలో 56శాతం జనాభా ఉన్న బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించకుండా అణచివేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశ సంపదను సృష్టిస్తున్న బిసిలకు జనాభా ప్రకారం వాటా ఎందుకివ్వరని ప్రశ్నించారు. రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిథ్యం 14 శాతం దాటలేదంటే వారు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయానికి గురవుతున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు.

బిసిల కు రావాల్సిన వాటాపై మరోసారి అధ్యయనం జరుగాల్సిన అవసరం ఉన్నదన్నారు. పంచాయతీరాజ్ సంస్థలో బిసి రిజర్వేషన్లను 22శాతం నుంచి 50శాతానికి పెంచాలని కోరారు. బిసిల విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రీమీలేయర్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బిసిల సమరభేరిలో 26 బిసి సంఘాలు, అన్ని పార్టీ నాయకులు పాల్గొంటారని, ఇందులో బిసిలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నిరుద్యోగ జెఎసి చైర్మన్ నీల వెంకటేశ్, బిసి సంఘం నేతలు నందగోపాల్, లాల్‌కృష్ణ, సుధాకర్, నిమ్మల వీరన్, అనంతయ్య, రఘుపతి, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 'పట్టభద్రుల' ఎన్నికల్లో గంగాధర్‌కు కాంగ్రెస్ టికెటివ్వాలి

### ఎస్‌సి 57 ఉపకులాల ఐక్యవేదిక అధ్యక్షుడు చింతల రాజలింగం

**ప్రజాపక్షం / ఖైరతాబాద్ :** త్వరలో జరుగనున్న నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సంచార జాతికి చెందిన రిటైర్డ్ డిఎస్‌పి మదనం గంగాధర్‌కు కాంగ్రెస్ తరపున సీటు ఇచ్చి, అవకాశం కల్పించాలని ఎస్‌సి 57 ఉప కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం, ప్రధానకార్యదర్శి బానాల మంగేశ్ సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా తన అత్యుత్తమ డిఎస్‌పి ఉద్యోగానికి రాజీనామా చేసిన మదనం గంగాధర్‌కు పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో సీటు ఇచ్చేందుకు అన్ని రాజకీయ పార్టీలు ముందుకురావాలని కోరారు. గంగాధర్‌కు ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాల నుంచి సంపూర్ణ మద్దతు వస్తుందని, ఆయనను గెలిపిస్తే రాజకీయాల్లో ఒక గొప్ప మార్పు తెచ్చినట్టు అవుతుందని పేర్కొన్నారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యావంతులు గంగాధర్ గెలుపునకు కృషిచేయాలని ఆయన కోరారు. ఎస్‌సి 57 ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల యాదయ్య, కార్యదర్శి సంజయ్, బైండ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య, మోచి రాష్ట్ర అధ్యక్షుడు దశరథం, కార్యదర్శి గడ్డమీది గణేశ్, గోసంగి రాష్ట్ర అధ్యక్షుడు శంకర్, కార్యదర్శి సంపత్, బుడగ జంగాల కార్యదర్శి మంగేశ్, డక్కలి సంఘం రాష్ట్ర కార్యదర్శి ముత్యాలు పాల్గొన్నారు.

## వేసవి విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ముందుకు

### టిజి ఎన్‌పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి




**ప్రజాపక్షం / హైదరాబాద్ :** రాబోయే వేసవి విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు అలాగే ఆదనపు ట్రాన్స్‌ఫార్మర్ల పెంపు వంటి పనులు పూర్తి చేయాలని అన్నారు. శుక్రవారం టిజి ఎన్‌పిడిసిఎల్ సంస్థ కార్పొరేట్ కార్యాలయం , వరంగల్ నుండి సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి 16 సర్కిళ్ల ఎస్ఈ లు, డిఈలు, ఎస్ఏఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ అయినప్పుడు వాటి రవాణా సౌకర్యం విద్యుత్ శాఖ వాహనం ద్వారానే కచ్చితంగా జరగాలని అన్నారు. ఈ సీజన్ వరి కోతలు పూర్తవుతున్న సమయం కావున వ్యవసాయ సర్వీసుల మంజూరు వేగవంతం చేయాలని కోరారు. ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించేందుకు కావాల్సిన ఇంటర్ లింకింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేసేందుకు సమాయత్తం కావాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోల్ నంబరింగ్ ప్రక్రియ , పోల్ మ్యాపింగ్ పనులు ఎంత వరకు జరిగాయని సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఆరా తీశారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని తెలిపారు. వంగిన పోల్స్, తుప్పు పట్టిన పోల్‌లను, లైన్ క్రాసింగ్ , డబుల్ ఫీడింగ్ వచ్చే వాటిని గుర్తించి వీటన్నిటిని మార్చడానికి ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకురావడానికి ముమ్మర చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉండాలని అందుకు విస్తృత ప్రచారం చేయాలని కోరారు . వీటితో పాటు విద్యుత్ ప్రమాదాలపై భద్రతా జాగ్రత్తలను రైతులకు వివరించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇంఛార్జ్ డైరెక్టర్లు టి .సదర్ లాల్ , వి . తిరుపతి రెడ్డి , టి. మధుసూదన్ , సి.ఈలు కె .తిరుమల్ రావు , కిషన్ , అశోక్ , రాజు చౌహన్ , బికం సింగ్ , జియంలు పాల్గొన్నారు.

## రూ.6.91లక్షల విలువ చేసే నకిలీ మందుల స్వాధీనం

### డ్రగ్ కంట్రోల్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సంయుక్త దాడులు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సుద్ద ముక్కలు, బియ్యం పిండి కలిపి తయారు చేసిన నకిలీ యాంటి బాటిక్స్‌ను ఉత్తరఖాండ్‌లో తయారు చేసి కరీంనగర్, కర్నూల్లో అమ్మకాలు జరపడానికి దిగుమతి అయిన మందులను డ్రగ్స్ కంట్రోల్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నారు.వివరాల్లోకి వెళితే.. శుక్రవారం వచ్చిన పక్కా సమాచారం మేరకు డ్రగ్ ఇన్స్పెక్టర్లు, ఎక్సైజ్ ఎస్టిఎఫ్ టీమ్ పోలీసులు కలిసి బాలనగర్ లోని తిరుపతి కొరియర్‌కు వచ్చిన యాంటి బాటిక్ మందులను, స్టిక్కరు అంటించుకుంటే చాలు మత్తు కలిగించే నార్కోటిక్ మందులను పట్టుకున్నారు. పట్టుకున్న నకిలీ మందుల విలువ రూ. 6.91 లక్షలు ఉంటుందని అంచనాలు వేశారు. ఉత్తరఖాండలో మహేష్ కుమార్ షైనీ అనే వ్యక్తి తన కంపెనీలో ఎలాంటి యాంటిబాటిక్స్ మందుల్లో వినియోగించే రసాయన పదార్థాలు లేకుండా తయారు చేసిన మందులను ముని శేఖర్, గంద్ర రాములు అనే వ్యక్తులు హైదరాబాద్‌కు తెప్పించారు. ఈ మందులను కరీంనగర్, కర్నూల్ జి ల్లా కేంద్రాంలో మందుల దుకాణాలకు సరఫరా చేయడానికి దిగుమతి చేసుకున్నారు. నకిలీ యాంటిబాటిక్స్‌ను పట్టుకున్న వారిలో డ్రగ్ కంట్రోల్ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్, సరూర్‌నగర్, ఉప్పల్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి ప్రాంతాలకు చెందిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, లక్ష్మణ్, గోవింద్ సింగ్, అనిల్‌రెడ్డిలు ఉన్నారు. ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ సిఐ నాగరాజు సిబ్బంది ఉన్నారు.



## 50 శాతం తగ్గకుండా రిజర్వేషన్లు



**ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి :** ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సమగ్ర కుల గణన చేయటానికి ప్రభుత్వం ముందుకు రావడాన్ని బీసీ సమాజం మొత్తం అభినందిస్తు అదేవిధంగా 50 % శాతం తగ్గకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ బీసీ కమీషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ చర్చలో మాట్లాడుతూ చాలా బీసీ కులాలు, యంబిసి కులాలు, ఉత్పత్తి కులాలు శుక్రవారం వరకు విద్యాపరంగా, రాజకీయపరంగా చాలా వెనుకబడి ఉన్నారని, రాజకీయ ప్రాధాన్యత లేని కులాలు చాలా ఉన్నాయని ప్రస్తుతం జరుగుతున్న కుల గణన ఆధారంగా వారికి చట్టసభలో కాలు మోపేందుకు అవకాశాలు కల్పించాలని కమిషన్ ద్వారా ప్రభుత్వాన్ని శ్రీనివాస్ సాగర్ కోరారు. కుల వృత్తి పై ఆధారపడి చాలా కులాలు ఉన్నాయని, ప్రభుత్వం బీసీ కార్పోరేషన్ లకు ప్రత్యేక బడ్జెట్లను కేటాయించి ఆర్థికంగా ముందుకు పోయే విధంగా ప్రభుత్వ కృషి చేయాలని కోరారు. ఈడబ్ల్యూస్ పేరుతో ప్రభుత్వం అమలు చేస్తున్న విధానంలో శుక్రవారం చాలా మంది బీసీ లు నిరుద్యోగులుగా మారడం జరిగిందన్నారు. బీసీ ల రిజర్వేషన్లను ఆగ్రవర్ణాల వాళ్ళు తీసుకెళ్తున్నారని అగ్రవర్ణాల వాళ్ళ లెక్క తేల్చి వాళ్లకు రిజర్వేషన్లు కల్పించి మిగిలిన శాతాన్ని బీసీ లలో కలిపి విద్యా రాజకీయపరంగా, ఉద్యోగ పరంగా ముందుకు పోయే విధంగా కృషి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని శ్రీనివాస్ సాగర్ కోరారు.



## గొర్రె పిల్లలను రక్షించుకోవాలి

**ప్రజాపక్షం/ఉండవల్లి :** గొర్రెల కాపరులు పిల్లల్ని ఉంచినప్పుడు సంరక్షకుడిగా కాపని ఏర్పాటు చేసి గొర్రెలను మేతకు తీసుకువెళ్లాలని ఉండవెల్లి పశు వైద్యాధికారి శిరీష ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మండలంలోని కంచుపాడు జల్లాపురం గ్రామాలలో గొర్రె పిల్లలు కుక్కల కు బలైనట్లు యజమానులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తపరిచారు. కాపరులు కచ్చితంగా కుక్కల నుండి గొర్రెల పిల్లల్ని రక్షించుకోవడానికి కచ్చితంగా కాపరును ఏర్పాటు చేయాలని వారు కోరారు. లేనియెడల కుక్కలు పొంచు కొని ఉండి గొర్రె పిల్లలపై దాడి చేస్తాయని వారు తెలిపారు. ఇప్పటికీ ఇలాగ అనేకసార్లు జరిగాయని గొర్రెల యజమానులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నట్లు వాడు తెలిపారు. ఇప్పటికైనా యజమానులు గుర్తించి పిల్లల్ని రక్షించుకోవడానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జల్లాపురం గ్రామంలో సుమారు 30 జీవాలు కుక్కల దాడిలో మృతి చెందినట్లు వారు తెలిపారు.



## కుటుంబ సర్వే ఆన్‌లైన్‌లో నమోదు

**ప్రజాపక్షం/ ఉండవెల్లి :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేసట్టిన కుటుంబ సర్వే కార్యక్రమం పూర్తయినట్లు ఆన్లైన్ నమోదులో ఎంట్రీ చేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి తిరుపతి అన్న తెలిపారు. శుక్రవారం నాడు మండల అభివృద్ధి కార్యాలయంలో సర్వే పూర్తయిన వాటిని ట్రైనింగ్ అధికారి మోహన్ ఆధ్వర్యంలో కంప్యూటర్లో నమోదు చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం వీలైనంత త్వరలో పూర్తి చేస్తున్నట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ అధికారి కంప్యూటర్ ఆపరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## ఐకెపి ఆధ్వర్యంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం / వీపనగండ్ల :** మండలంలోని రంగవరం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏపిఎం బిచ్చన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సన్న వడ్లను ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం క్వింటాల్‌కు రూ. 500 అదనపు బోనస్ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మండల వ్యవసాయ అధికారి నరేష్ రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిచ్చన్న సాగర్ , సీసీ వీరయ్య , గ్రామ మహిళా సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు వినేందర్ రెడ్డి, మీనిగ స్వామి, నర్సింహారెడ్డి, మీనిగ శేఖర్ , హర్షవర్ధన్ రెడ్డి, బుక్ కీపర్ రమేష్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం : కలెక్టర్

**ప్రజాపక్షం / పెద్దమందడి :** విద్యార్థులకు మెనూ ప్రకారం జ్ఞానమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభా ఆదేశించారు. శుక్రవారం పెద్దమందడి మండలంలోని వెల్టూరులోని జ్యోతిభాపులే రెసిడెన్షియల్ పాఠశాల, కొత్తకోట మండలం అమడబాకుల జూనియర్ కళాశాల వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత, వాటి గడువు తేది పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టరును పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు అని ఎన్ని వచ్చాయి, వాటి నాణ్యత ఎలా ఉంది అనేది విద్యార్థుల కమిటీ ద్వారా పరిశీలన జరిపి రిజిస్టరులో వారి సంతకం తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా , మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఆర్ఐ గణేష్ , పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిసి కమిషన్ బహిరంగ విచారణ

### వివిధ సంఘాల నుండి స్వీకరించిన వినతులు, అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి నివేదన కమిషన్ చైర్మన్ జి.నిరంజన్




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ నిర్వహించిన బహిరంగ విచారణలో వివిధ బిసి సంఘాలు, వ్యక్తులు, మైనార్టీ వర్గాల నుండి స్వీకరించిన వినతులు, అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి నివేదించనున్నట్లు రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన స్థితిగతులు, వెనుకుబాటుతనం, వారికి కల్పించాల్సిన అవకాశాలు తదితర అంశాలపై అధ్యయనం నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ బహిరంగ విచారణ చేపట్టింది. అనంతరం తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గోపి శెట్టి నిరంజన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లాకు చెందిన బిసి సంఘాలు, వ్యక్తుల నుండి 135 వరకు వినతులు అఫిడవిట్ రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుందని అన్నారు. జంట నగరాలు తప్ప మిగతా జిల్లాల్లో 85 నుండి 90 శాతం సర్వే పూర్తి అయిందని అన్నారు. బుధవారం వరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మహబూబ్‌నగర్‌లో 94 శాతం, వనపర్తి జిల్లాలో 88 శాతం, నాగర్‌కర్నూల్ జిల్లాలో 84.2 శాతం జోగులాంబ గద్వాలలో 94 శాతం, నారాయణపేటలో 92.5 శాతం పూర్తి అయిందని తెలిపారు. ఓటర్ జాబితా ప్రకారం కాకుండా ఇంటింటికి వెళ్లి సమగ్ర వివరాలు ప్రశ్నావళి రూపంలో సేకరించడం జరుగుతుందని అన్నారు. మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జోగుళాంబ గద్వాల జిల్లా శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, తదితరులు వచ్చి కూడా వారి అభిప్రాయాలు సూచనలు చేశారని తెలిపారు. మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 3 కోట్లపై చిలుకు ఓటర్‌లు ఉన్నారని, 5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నాయని తెలిపారు. పబ్లిక్, ప్రైవేట్ రంగంలో రెండు నుండి మూడు శాతం తెచ్చుకునే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో పాటు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించి జీవనాధారం కల్పించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. జోగులాంబ గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వాల్మీకి, వడ్డెర, ఉప్పర సంఘాల నుండి వచ్చిన విన్నపాలు కమిషన్‌కు అందజేశారు. బి.సి కమిషన్ జిల్లాకు రావడం సంతోషం అని వారికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర మైనార్టీ ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ బి.సి జనాభా ననుసరించి దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. రిజర్వేషన్ లు పెంచాలి అన్నారు. సయ్యద్, మొఘల్ లు, పఠాన్ లు ఆర్థికంగా వెనుకబడిన వారిని బిసి ఈ కేటగిరి లో చేర్చాలని అన్నారు. బిసి కమిషన్ సభ్యులు జయ ప్రకాష్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో అనేక సమస్యలు విషయాలు వ్యక్తం చేశారనీ, సర్వే ద్వారా సేకరించిన సమాచారం లోతుగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం అన్నారు. ఉదయం బహిరంగ విచారణ ప్రారంభానికి ముందు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి మాట్లాడుతూ బీసీ కమిషన్ బహిరంగ విచారణకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని ప్రత్యేకించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల వారీగా కౌంటర్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి లు మాట్లాడుతూ బీసీ కమిషన్ ప్రజల వద్దకు వెళ్లి బిసిల సమస్యలను ప్రత్యేక్షంగా తెలుసుకొని వారి అభ్యున్నతికి కృషి చేయడం సంతోషం అన్నారు.

# పెండింగ్ జీతాలు చెల్లించాలని వినతి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య, భద్రత, రోగి సంరక్షణ, సూపర్‌వైజర్ కార్మికులకు పెండింగు వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండు చేశారు. పెండింగు వేతనాలు చెల్లించాలని, ఆసుపత్రి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాల కోరుతూ శుక్రవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్ కి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలకు ఒకటవ తారీఖు నాడే వేతనాలు అందిస్తున్న మాదిరిగానే ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్‌వైజర్ కార్మికులకు కూడా క్రమం తప్పకుండా కాంట్రాక్టు లేబర్ యాక్టు ప్రకారం ప్రతి నెల ఏడవ తేదీ లోపు వేతనాలు అందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ సేవారంగంలోనే అత్యంత కీలకమైన ప్రభుత్వ వైద్య రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నెలల తరబడి వేతనాలు అందక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు అమలు చేసి సిబ్బందిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి దశాబ్దాలు గడుస్తున్న దవాఖాన కార్మికులకు దగా తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగు వేతనాలు చెల్లించక పోతే ఆందోళన బాట పట్టాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి బ్రాంచు నేతలు కార్మికులు వై.రంగన్న, అంజిలయ్య, శ్రీను, గంగాధర్, ప్రవీణ్, నాగమణి, వరలక్ష్మి , యాదమ్మ, మంజుల, అంజిలమ్మ, వెంకటమ్మ, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీకి చెందిన మెండె నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చిన్నదర్పల్లి, లచ్చిరాం తాండా నుంచి శుక్రవారం నాడు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా పెద్దలందరూ కూడా ఈ చేరిక కార్యక్రమానికి వచ్చారంటే నాగరాజు మీద వారికున్న నమ్మకాన్ని తెలియజేస్తుందని ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రతి ఎలక్షన్లలో కూడా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలనీ, పాత కొత్త అనే తేడా లేకుండా అందరిని కూడా కలుపుకుని గ్రామంలో అందర్నీ కూడా ఏకతాటిపైకి తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన సూచించారు. రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో చేయాల్సిన అవసరం ఉందని వాటన్నింటిని కూడా పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత మీ అందరి పై న ఉందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ అమలు చేసిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు సిలిండర్ అందిస్తున్నామని, త్వరలో అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, వృద్ధులకు వికలాంగులకు అందరికీ పెన్షన్లు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారేపల్లి సురేందర్‌రెడ్డి, ఎన్‌పి వెంకటేశ్, కౌన్సిలర్ లతా లక్ష్మణ్ నాయక్, శాంతన్న యాదవ్, గడ్డ తిరుపతయ్య, రమేష్ యాదవ్, లక్ష్మణ్ నాయక్, లింగం నాయక్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, తిరుపతయ్య, యాదయ్య, రమాత్ నాయక్, రమేశ్ , శ్రీహరి, యాదగిరి నాయక్, రవి నాయక్ పాల్గొన్నారు.

## కల్వకుర్తి మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌కమిటి పాలకవర్గాన్ని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. మార్కెట్ కమిటిచైర్మన్‌గా పాకమనిలా సంజీవ్‌కుమార్‌యాదవ్, వైస్‌చైర్మన్‌గా దేశినేని పండిత్‌రావు, కమిటి సభ్యులుగా మెరుగు నారాయణరెడ్డి, పాలెపుకొండల్, పాత్లవత్‌బీమ్లా, పసుల రమకాంత్‌రెడ్డి, కేశమల్లకృష్ణయ్య, చెర్క రాజశేఖర్, షేక్ ముస్తఫా, కానుగుల యాదయ్య, సయ్యద్ హన్నుద్దిన్, గోలిరామకృష్ణారెడ్డి, దాచేపల్లి శ్రీనివాసులు, గోపిరెడ్డి రాంరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చారకొండ, మున్సిపల్‌చైర్మన్ కల్వకుర్తిలను నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం / నారాయణపేట ప్రతినిధి :** మండల అభంగపూర్ గ్రామంలో ఉదయం ఏడు గంటలకు ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఏబీ స్విచ్ ఆఫ్ చేయడానికి వెళ్లిన వ్యక్తి మేకం భీమప్ప తండ్రి లక్ష్మప్ప 30 మృతి చెందారు. మృతునికి భార్య సత్యమ్మ, కొడుకు లక్ష్మీ కాంత్ , నాగేశ్వరి ఉన్నారు. ఉదయం 7 గంటలకు మరణించడం జరిగింది. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఐ మాస్ లైన్ పార్టీ డిమాండ్ చేశారు. అభంపూర్ గ్రామంలో మరణించిన వ్యక్తి భీమప్ప కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు ఆదుకోవాలని సిపిఐఎంఎల్ మాస్ లైవ్ నాయకులు కోరారు.

# వీసా లేకుండా మరో 9 దేశాలకు చైనా ఎంట్రీ

### ఆర్థిక వ్యవస్థ పుంజుకునేందుకే యత్నాలు

**బీజింగ్ :** వీసా లేకుండా ప్రవేశించేందుకు మరో తొమ్మిది దేశాలకు కూడా చైనా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ నెల 30వ తేదీ నుండీ ఈ విధానం అమలులోకి వస్తుంది. ఆర్థిక వ్యవస్థ భారీగా పుంజుకునేందుకు వీలుగా ఈ ఉచిత ఎంట్రీ దోహదపడుతుందని చైనా గాఢంగా భావిస్తున్నది. దీంతో వీసా లేకుండా ప్రవేశించేందుకు చైనా ప్రభుత్వం ఇప్పటివరకూ మొత్తం 38 దేశాలకు అనుమతి ఇచ్చినట్లయింది. బల్గేరియా, రోమేనియా, మాల్టా, క్రొయేషియా, మోంటెనెగ్రో, ఉత్తర మాసిడోనియా, ఎస్తోనియా, లాత్వియా, జపాన్ దేశాలకు ఇక మీదట దాదాపు 30 రోజులపాటు చైనాలో ప్రవేశించి కార్యకలాపాలు నిర్వహించేందుకు అవకాశం లభిస్తుంది. చైనా విదేశాంగమంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ శుక్రవారంనాడు ఈ విషయం వెల్లడించారు. ఈ విధంగా వీసా లేకుండా దేశంలోకి ప్రవేశించేందుకు వీలైన ఈ ప్రక్రియను గత ఏడాదిలోనే చైనా ప్రారంభించింది. గతంలో కేవలం మూడు దేశాలకు మాత్రమే వీసా లేని ఎంట్రీ ఉండేది. ఐతే కరోనా మహమ్మారి రావడంతో ఆ దేశాలకు ఆ అవకాశం పోయింది. గతంలో 15 రోజులపాటు మాత్రమే వీసా లేకుండా చైనాలోకిఎంట్రీ ఉండేది. కానీ ఇప్పుడు ఈ పరిమితిని 30 రోజులకు పెంచారు. విద్యార్థులు, విద్యావేత్తలు, ఇతరుల మధ్య సంబంధాలు కొనసాగించేందుకు చైనా ఈ అవకాశం ఇచ్చింది. కొన్నిసార్లు సంబంధాలు చెడిన ఇతర దేశాలతో సంబంధాలు తిరిగి పునరుద్ధరించేందుకు కూడా ఈ ప్రయత్నం ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ఈ అవకాశాన్ని చైనా ప్రభుత్వం ఇస్తున్నది. బ్రూనే, సింగపూర్ దేశాలకు గతంలో రద్దుచేసిన వీసా లేని ఎంట్రీని గత ఏడాదిలో చైనా పునరుద్ధరించింది. ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, స్పెయిన్, మలేసియా దేశాలకు కూడా గత ఏడాది డిసెంబరులో వీసా లేని ఉచిత ఎంట్రీని పునరుద్ధరించింది.

**టారిఫ్‌లు పెంచితే అమెరికాకే నష్టం!**

డోనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టగానే చైనా నుండి దిగుమతులపై భారీగా టారిఫ్‌లు పెంచాలని తెగ ఉవ్విళ్ళూరుతున్నారు. ఎన్నికల ప్రచారంలో కూడా ఈ వాగ్దాన ప్రజలకు ప్రధాన ఆకర్షణగా కనిపించింది. కానీ కొందరు నిపుణులు మాత్రం ఈ విధంగా టారిఫ్‌లు పెంచితే అది తిరిగి అమెరికాకే నష్టం కలుగుతుందని హెచ్చరిస్తున్నారు. వినియోగదారులు చెల్లించే ధరలు దీనివల్ల పెరుగుతాయి. అదేసమయంలో చైనా కూడా ఈ పరిస్థితులను తట్టుకుని నిలబడేందుకు తనదైన పద్ధతులను అవలంబిస్తుంది. విదేశాలకు ఎగుమతులు చేసేందుకు కలిగే ఈ ఆటంకాల షాక్‌లను తట్టుకునేందుకు చైనా తన దైన పద్ధతులు పాటిస్తుందని సీనియర్ వాణిజ్యమంత్రిత్వశాఖ అధికారి ఒకరు బీజింగ్‌లో శుక్రవారంనాడు చెప్పారు. ట్రంప్ టారిఫ్‌ల ఆలోచనపై అదిగిన ప్రశ్నకు చైనా వాణిజ్యశాఖ ఉపమంత్రి వాంగ్ షౌవెన్ స్పందిస్తూ, ఈ విధంగా టారిఫ్‌లు పెంచితే అమెరికా ఎదుర్కొంటున్న వాణిజ్యలోటు సమస్యను ఆ దేశం పరిష్కరించుకోలేదన్నారు. పరస్పర గౌరవం ప్రాతిపదికపై అమెరికాతో తమ దేశం ఈ టారిఫ్‌ల సమస్యపై చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉందని అన్నారు.




## ప్రాధాన్యత రంగాలకు అధిక రుణాలు

**ప్రజాపక్షం / నారాయణపేట ప్రతినిధి :** ప్రాధాన్యత కలిగిన వ్యవసాయ , ఎంఎస్ఎం ఈ రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసి హాల్‌లో ఏర్పాటు చేసిన డిసిసి సమావేశానికి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ , కో కన్వీనర్ గా లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ వ్యవహరించారు. ఈ సమావేశంలో వార్షిక ప్రణాళికా సంబంధించిన 2024/25 సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసానికి 1359.11 కోట్లతో త్రైమాసిక వృద్ధి ఇది వార్షిక ప్రణాళికలో 41.59 శాతం, ఎస్.ఎం. ఈ సెగ్మెంట్ సంబంధించి 96.66 కోట్లతో 38,41 శాతం ప్రగతి , ప్రాధాన్యత రంగానికి 1211.01 కోట్లు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఎల్‌డి.ఎం. విజయ్ కుమార్ వెల్లడించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత రంగాలకు బ్యాంకర్లు అధిక రుణాలు ఇవ్వాలన్నారు. రుణమాఫీ పొందిన రైతులకు ఈ నెలాఖరిలోగా రెన్యువల్ ప్రక్రియ పూర్తి చేసి రైతులకు రుణమాఫి లబ్ది చేకూర్చే విధంగా బ్యాంకర్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించార. ఈ సమావేశంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కీర్తి ప్రతిష్టలు పెంపొందించే దిశగా కృషి

**ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :** శాంతి భద్రతలను పరిరక్షిస్తూ పోలీసు కీర్తి ప్రతిష్టలు పెంపొందించే దిశగా నిరంతరం కృషి చేయాలని పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన ట్రైనీ కానిస్టేబుల్‌లను ఎస్పీ కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నారాయణపేటజిల్లా నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 78 మందిలో 34 మంది సివిల్ కానిస్టేబుళ్ళు, 13 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 26 మంది సాయుధ దళ కానిస్టేబుళ్లు, 5 మంది సాయుధ దళ మహిళా కానిస్టేబుళ్లు, వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్లి 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తిచేసుకొని జిల్లాకు రావడం జరిగిందన్నారు. అందరు నారాయణపేట జ ఇల్లాకు చెందిన వారు ఉండటం వల్లజిల్లా అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని, మీరంతా సమాజానికి అత్యున్నతమైన సేవలు అందించే అవకాశం ఉన్న పోలీస్ శాఖలో చేరి శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు పోలీస్ శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు నియమించబడ్డారని అన్నారు.



## విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌టౌన్ :** విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక క్రీడారంగాలలో రాణించి విద్యను అభ్యసిస్తున్న పాఠశాలకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని తెలకపల్లి మండలకేంద్రంలోని కేకేరెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి రాష్ట్రీయబాల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికకావడంపట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. విద్యార్థులను, పాఠశాల యాజమాన్యాన్ని సన్మానించారు. అగ్రికల్చర్ మల్టీపర్పస్‌రంగంలో విద్యార్థులు రోహిత్, తేజ, సాయి, సాత్విక్‌లు ప్రతిభను చాటడం హర్షనీయమని మరింత ప్రతిభను కనబర్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఉపాధ్యాయులు నరేందర్, కిరణ్‌కుమార్‌లను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ కార్తీక్‌కుమార్ పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/వంగూర్ :** రాష్ట్రప్రభుత్వం బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలలోభాగంగా అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని ఉమ్మాపూర్ ,డిండి చింతపల్లి, వంగూర్, రంగాపూర్ గ్రామాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు రమేష్‌గౌడ్, అంకూరిబాలస్వామి, భగవంతు, రామచంద్రయ్య పాల్గొన్నారు.



## ఎఐఎస్‌ఎఫ్ సభ్యత్వ నమోదు

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** అఖిలభారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్‌ఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలకపల్లి మండలకేంద్రంలోగల ఆర్ జిరెడ్డి జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎఐఎస్‌ఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లాకార్యదర్శి బలుముల ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సమాజాన్నిసైతం చదివి తమ సమస్యలపై పోరాటం చేయాలని ఆపోరాటంలో ఎఐఎస్‌ఎఫ్ సంఘం అండగా ఉంటుందన్నారు. దేశ స్వాతంత్ర్యమే ఏకైకలక్ష్యంగా ఆవిర్భవించిన మొట్టమొదటి విద్యార్థిసంఘం ఎఐఎస్‌ఎఫ్ అని ఆ సంఘంలో ప్రతి ఒక్క విద్యార్థి సభ్యులుగా చేరాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. లేనియెడల ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలుచేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు గాయత్రి, పావని, శ్రావణ్, నితిన్‌కుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## ధాన్యం పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు

### ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**ప్రజాపక్షం/అచ్చంపేట :** వరిధాన్యాన్ని పూర్తిగాప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం ఉప్పునుంతల మండలం ఉప్పరిపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి మండల సమైక్య, గ్రామ ఐకెపిసంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు నేరుగావచ్చి వరిధాన్యం అమ్మి నేరుగా తమఖాతాలలో డబ్బులు వేసుకోవాలన్నారు. దళారులవద్దకు వెళ్లి మోసపోవద్దని , దళారుల అవకాశవాదాన్ని వాడుకోవద్దన్నారు. కార్యక్రమంలో ఉప్పునుంతల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ ఎంపిపి నర్సింహ్మారెడ్డి, ఎపిఎం సైదులు, మార్కెట్ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** పట్టణ శివారులోని కుడకుడ శివారులోని 126 సర్వే నెంబర్‌లో ఇండ్లు నిర్మించుకోని నివాసం ఉంటున్న పేదలకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం గుడిసెలు వేసిన ప్రాంతంలో ఆమె మాట్లాడారు. గుడిసెలను తొలగించాలని తహసీల్దార్ చెప్పడం సరైంది కాదన్నారు. గత ఆరు సంవత్సరాలుగా పేదలు ఇక్కడే గుడిసెలు వేసుకోని జీవిస్తున్నారని తెలిపారు. ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇండ్లు నిర్మించాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావులకు విన్నపాలు అందించగా తమకు పట్టాలతో పాటు ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నేడు తహసీల్దార్ గుడిసెలు తొలగించాలని చెప్పడం సరైంది కాదన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, నాయకులు పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, చంద్రయ్య, హుస్సేన్, రేణుక, సంతోషి, జయమ్మ, మోహన్, శంకర్, ఉపేందర్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న దివ్యాంగుల నిరాహార దీక్షలు



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** పించన్ పెంపు సాధనకై నల్గొండ జిల్లా కలెక్టరేట్ వద్ద 5 వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నాయి. జిల్లా కన్వీనర్, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్ము హరికుమార్ ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాగార్జునసాగర్ నియోజకవర్గం దివ్యాంగులుదీక్షలో పాల్గొన్నారు,ఈదీక్షకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ పోతేపాక సాంబయ్య,జిల్లా కార్యదర్శి విద్యాసాగర్ పాల్గొని మాట్లాడుతూ పించన్లు పెంచే వరకు ఉద్యమాన్ని ఆపేదేలేదన్నారు. ఈ కార్యక్రమములో యంయస్‌పి జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ.జిల్లా సీనియర్ నాయకులు చిలుముల జలంధర్. జిల్లా కో కన్వీనర్ వీరబోయిన సైదులు,బొజ్జ దేవయ్య. మాసారం వెంకన్న. సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు

## వ్యాపార రంగంలో యువత ఎదగాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** యువత స్వయం వ్యాపారాలు చేసుకొని జీవితంలో ఎదగాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మండల కేంద్రంలోని హైద్రాబాద్ రోడ్డులో ఎర్ర అశోక్ నూతనంగా ఏర్పాటు చేసిన వసంత చికెన్ మార్కెట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండల ప్రజలకు నాణ్యమైన చికెన్‌ను సరసమైన ధరలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ చైర్మన్ డా.వేణుధర్ రెడ్డి, మండల అభివృద్ధి ప్రదాత దూదిపాల శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ వైస్ ఎం.పి.పి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్.పి.టి.సి సలహాదారుడు పసునూరి యుగందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గందం సురేష్, పట్టణ అధ్యక్షుడు యం.ఏ.ఖైసర్ ఖాన్, మాజీ ఎం.పి.టి.సి జగన్, రాజు, శంకర్ నాయక్, మాజీ సర్పంచ్‌లు, రవి నాయక్, రాములునాయక్, మంగ్యానాయక్, భీంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పదిలో నూరుశాతం ఉత్తీర్ణత



**ప్రజాపక్షం/సూర్యాపేట:** పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ 2ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాఫ్ రూంలో ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించి అనంతరం పదవ తరగతి గదిని సందర్శించారు. విద్యార్థుల చూచిరాత నోటు పుస్తకాన్ని పరిశీలించి చూచిరాత బాగుందని మెచ్చుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠాన్ని చదివించారు. ఇంగ్లీష్ టీచర్ రమేష్‌ను విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జరగబోవు పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులందరికి ప్రతి వాచకంలో 70శాతం మార్కులు రావాలని, ఆ విధంగా కృషి చేయాలన్నారు. మధ్యాహ్న భోజనశాలను సందర్శించి అక్కడ చేస్తున్న వంటలను స్వయంగా పరశీలించారు. వంటశాలలో స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యుత్ సమస్య లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను చరవాణిలో ఆదేశించారు. అదనంగా టాయిలెట్స్‌ను నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ఆయన వెంట స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఉదయశ్రీ, ఆర్ మురళికృష్ణ, ఎ వెంకన్న, ఏ రమేష్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## మిడ్డేమీల్స్ నిర్వహణ తనిఖీ

**ప్రజాపక్షం / అయిజ :** మండలంలోని ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజనంను ఉపాధ్యాయులు ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని ఎం.ఇ.ఓ, రాములు దయాల్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మిడ్డే మీల్స్ నిర్వాహణను పరిశీలించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంను ప్రతి టీచర్ అత్యంత భాద్యతతో కూడిన వ్యవహారంగా భావించి పరిశీలన చేయాలని, విద్యార్థులకు బోజనంలో తాజా ఆకుకూరలు, కూరగాయలు, దుమ్ము దూళి లేని బియ్యం కారం,నూనే పండు నాణ్యత కలిగి ఉండాలి ముఖ్యంగా గుడ్లు చెడిపోని వాటిని ఉడకబెట్టి ఇచ్చేలా చూడాలని వారికి సూచించారు.

## ప్రభుత్వ జూనియర్ లెక్చరర్‌గా అభిజ్ఞ

**ప్రజాపక్షం / గద్వాల :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి సంబంధించిన ఎస్.అభిజ్ఞ గురువారం ప్రకటించిన గ్రూప్ ఫోర్త్ ఫలితాల్లో జూనియర్ లెక్చరర్ (ఇంగ్లీష్ గెజిటెడ్) గా ఎంపికయ్యారు. ముఖ్యంగా గతంలో డిగ్రీ లెక్చరర్, జూనియర్ లెక్చరర్, పిజిటి,టిజిటి, ఇంగ్లీష్ (గురుకులలో) ఎంపిక అయ్యింది ప్రస్తుతం ఈమె పుల్లూర్‌లోని మహాత్మా జ్యోతిరావు బాపూలే గురుకులంలో జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. అయితే గురువారం ప్రకటించిన గ్రూప్ ఫోర్త్ ఫలితాల్లో మళ్ళీ జూనియర్ లెక్చరర్ ( ఇంగ్లీష్ గెజిటెడ్ ) ఎంపిక కావడంతో ఆమె తల్లి దండ్రులు, అత్త మామలు హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఈమె భర్త రాజ్‌కుమార్ గతంలో ఫైర్ డిపార్ట్‌మెంట్‌లో కానిస్టేబుల్‌గా పనిచేశారు అయితే ఈయన గ్రూప్ ఫోర్త్‌లో ఎంపికై ప్రస్తుతం వాణిజ్య పన్నుల శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియామకం అయ్యారు.

# ప్రజలందరికీ మంచినీరు ప్రభుత్వ లక్ష్యం

### హెచ్ఎండబ్ల్యూ ఎస్ సెగ్మెంట్స్ మిషన్ భగీరథ పైపులైన్ పనులకు శంకుస్థాపన : మంత్రి సీతక్క ,తుమ్మల, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్, ఎంపి చామల




**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించడానికి రూ.210 కోట్ల వ్యయంతో 16 కిలోమీటర్ల వరకు పైపు లైన్ నిర్మాణం పనులకు పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి అనసూయ (సీతక్క) శంకుస్థాపన చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు అనసూయ (సీతక్క), రాష్ట్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలసి పైలాన్ ఆవిష్కరించడం జరిగింది. పంచాయతీరాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అనసూయ మాట్లడుతూ ఈ పథకం ద్వారా 526 గ్రామాలకు తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. 25 వేల కోట్లతో ప్రతి మారుమూల గ్రామాలకు డబుల్ రోడ్లు, లింక్ రోడ్లు, సిమెంట్ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 22 లక్షల మందికి రైతులకు 18 కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ప్రతి మహిళ ఉచితంగా బస్ సౌకర్యం కల్పించడం ద్వారా మూడు, నాలుగు వేల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత యువతకు రూ.50 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఇంకా ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 26వ తేదీన గ్రామ పంచాయతీ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గ్రామ పంచాయతీ వారోత్సవాలకు రూ.2 వేల కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు త్రాగునీరు అందడం లేదని మంచినీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నందున ఈ మంచినీటి కోసం కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం 210 కోట్ల రూపాయలతో మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. 16 కిలోమీటర్ల దూరం వరకు పైప్ లైన్‌ను ప్రాజెక్టు పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. 18 కోట్ల వ్యయంతో వడపర్తి నుండి చీకటి మామిడి వరకు రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు. కొలను పాక బ్రిడ్జి రోడ్డు, యాదాపూర్ తండా నుండి జలాల్ పూర్ రోడ్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మూసి శుద్ధికరణ చేసి గోదావరి నీళ్లను తీసుకొని బస్వాపూర్, గంధమల్ల 1.5 టీఎంసీల నీళ్లు నింపి, లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. గోదావరి జలాలతో 90 చెరువులను నింపడం జరిగిందని అన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. 11 నెలల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు మాట్లడుతూ ఆలేరు, భువనగిరి సెగ్మెంట్‌లో మంచినీటి సమస్య ఉండదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి మూసీ పాద యాత్ర చేసి మూసీ ప్రక్షాళనకు కట్టుబడి ఉందన్నారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో డిప్యూటీ సీఎంని కలవడం జరిగిందని, మంత్రి సీతక్క బస్వాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు త్వరలోనే నష్టపరిహారం చెల్లించడం జరుగుతుంది తెలిపారు. సైదాపురం గ్రామస్తులకు నష్టపరిహారం కింద రూ.30 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆలేరు నియోజవర్గంలో కొన్ని మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని గ్రామాలకు రోడ్లు వేసి అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. రానున్న మూడు నెలల్లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తామన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గములో నీరు విషతుల్యం అయినందున స్వచ్ఛమైన మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుధా హేమేంధర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలను విడనాడాలి




**ప్రజాపక్షం/కోదాడ:** మాదకద్రవ్యాలను విడనాడి సమాజాభివృద్ధికి యువత నడుంబిగించాలని తెర సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు అధ్యాపకులు వేముల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అఖిలభారత యువజన సమాఖ్య సూర్యాపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో డ్రగ్స్, మత్తు పదార్థాల నిర్మూలన సమాజ అభివృద్ధిలో నేటి యువత పాత్ర అనే అంశంపై చిలుకూరు మండల కేంద్రంర్లని కవిత జూనియర్ కళాశాలలో జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం యువత చెడ వ్యాసనాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. సామాజిక అంశాలపై విద్యార్థులు యువత అవగాహన చేసుకోవాలని సూచించారు. సమాజ మార్పు కోసం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతను చైతన్యం పరుస్తున్న ఏఐవైఎఫ్ బృందాన్ని ఆయన అభినందించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ యువతను బూర్జువా రాజకీయ పార్టీలు కీలు బొమ్మలుగా మార్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో మాదక ద్రవ్యాలను సమూలంగా నిర్మూలించేందుకు యువతను చైతన్య పరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలకరాజు శ్రీనివాస్, చేపూరి కొండలు, రాష్ట్ర కమిటి సభ్యులు ఎడెల్లి శ్రీకాంత్, అనంతుల రాము, కడారు మదు, జక్కుల సందీప్, లింగరాజు, బూర సైదులు, వీరయ్య, భరత్, బాలబోయిన మహేష్, శ్యాంసుందర్, ఫయాజ్ కళాశాల కరస్పాండెంట్ మదాల శ్రీధర్ విద్యార్థులు పాల్గొన్నారు.



## గుర్రం యాదగిరి రెడ్డి ఆశయాలను సాధించాలి

**ప్రజాపక్షం/గుండాల :** స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు, మూడు పర్యాయాలు శాసన సభ్యునిగా ఎన్నికైన గుర్రం యాదగిరి రెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు కే.హరిచంద్ర ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ గడ్డమీద పండరి, సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, మండల సహాయ కార్యదర్శి శాఖ సెక్రెటరీ సత్యనారాయణ చారి, నాయిని కృష్ణారెడ్డి, మీరాల ఐలయ్య, వై.గోపాల్, ఆంధ్రయ, స్వామి, చంద్రయ్య, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ గుర్రం యాదగిరి రెడ్డి 5వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని యాదగిరి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వలిగొండ మండలం కార్యదర్శి పోలేపాక యాదయ్య, వలిగొండ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్, సీనియర్ నాయకులు సల్వాద్రి రవీందర్, మచ్చ లక్ష్మీ నారాయణ, బొడిగే సుదర్శన్, వెంకటేశం, నరసింహ, గోరయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** రామన్నపేట మాజీ శాసనసభ్యులు స్వాతంత్ర సమరయోధులు గుర్రం యాదగిరి రెడ్డి 4వ వర్ధంతి కార్యక్రమం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. గుర్రం యాదగిరి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన గుర్రం యాదగిరి రెడ్డి రామన్నపేట శాసన సభ్యులుగా 15 ఏళ్ల పాటు ప్రజల కోసం పనిచేశారు. ప్రజల మధ్య ఉంటూ ఆదర్శ జీవితం గడిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత, సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, మండల కార్యవర్గ సభ్యులు ఉడత రాఘవులు, పట్టణ కౌన్సిల్ సభ్యులు చొప్పరి సత్తయ్య, విద్యార్థి నాయకులు సుమన్ పాల్గొన్నారు.



## జంగ చంద్రమ్మ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి : గోదా

**ప్రజాపక్షం/బీబీనగర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామానికి చెందిన సిపిఐ జంగ చంద్రమ్మ అశాయాలను ప్రజల్లోకి తీసుకపోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు తెలిపారు. శుక్రవారం మండలంలోని రాఘవపురం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జంగ ఎల్లయ్య భార్య చంద్రమ్మ దశ దినకర్మలో పార్టీ నాయకులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భం శ్రీరాములు మాట్లాడుతూ దళాలకు కోవర్టుగాను ఆ ఉద్యమానికి సహాయ సహకారాలను అందించారని నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగారని నిరుపేద కుటుంబంలో ఉన్నప్పటికిని దోపిడీ లేని సమాజం కోసం కలలు గన్నారని చంద్రమ్మ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని అన్నారు. బీబీనగర్ మండలంలో ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములు, ఆక్రమణకు గురవుతున్నాయని, రియల్ వ్యాపారులు అక్రమంగా భూముల స్వాధీనం చేసుకొని భూములు విక్రయాలు చేస్తున్నారని, ఇట్టి భూములు ప్రభుత్వం వెలుగులోకి తీసుకొచ్చి నిరుపేదలకు ఇంటి నివేషణ స్థలాలు రైతులకు కుటుంబానికి ఎకరం భూమి కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్ మాట్లాడారు. సిపిఐ మండల కార్యదర్శి కాశపాక దయాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సూర్య ప్రకాష్, శ్రీనివాస్, వేణుగోపాల్, రేణుక, సునీత తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్:** సరైన శాతం, నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు కేంద్రానికి దాన్యం వచ్చిన రోజే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు.శుక్రవారం ఆయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేందరం సమీపంలో ఉన్న కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోలు కేందరం నిర్వాహకులు రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అంతేకాక కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యం తేమ శాత్యాన్ని తేమ కొలిచే యంతరం ద్వారా పరిశీలించారు.అనంతరం కేంద్రం నిర్వాహకురాలితో మంత్రి మాట్లాడుతూ తేమ సరిగా వస్తున్నదా. తూకం సరిగా చేస్తున్నాదా అని అడిగారు. అంతేగాక సరైన తేమ,నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి అదే రోజే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. ధాన్యం విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు.కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేందరంలో నిర్వాహకులు ధాన్యాన్ని ఎప్పటికప్పుడే కొనుగోలు చేయడం, ధాన్యం అమ్మిన రైతులకు వెంటనే చెల్లింపులు చేస్తుండడం పట్ల మంత్రులు అభినందించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మంత్రుల వెంట ఉన్నారు.



# చాలీచాలని వేతనం....విఒఎ ఉద్యోగం

### పనిభారం ఎక్కువ ... ప్రతిఫలం తక్కువ
### కుటుంబ పోషణ బారం ... తప్పని శ్రమ
### ఆర్థిక ఇబ్బందులలో విఒఎలు
### ప్రజా ప్రభుత్వం గుర్తించి వేతనాలు పెంచేనా?

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పనిచేస్తున్న అనేకమంది వీఓఏలు ప్రభుత్వం ఇచ్చే చాలిచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హుజూర్‌నగర్ మండలంలో 16 మంది, నియోజకవర్గం వ్యాప్తంగా సుమారు 150 మంది, సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 579 మంది ఉన్నారు. వారు వారి స్వగ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు, స్వయం సహాయక సంఘాలు, గ్రూపులుగా ఉన్న వివిధ సంఘాల మహిళలకు ఎస్‌బిఐ, యూనియన్, ఏపిజివిబిపి బ్యాంక్‌లలో రుణాలు ఇప్పిస్తుంటారు. మినిమం విద్యార్హతతో డిగ్రీ, పీజీలు చేసినవారు సైతం ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగాలు రాకపోవడంతో వీవోఏలుగా రాణిస్తున్నారు. పని బారం చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రతిఫలం తక్కువగా ఉండటంతో వేరే ఉద్యోగాల కోసం ఎదురుచూసేవారు లేకపోలేదు. వీవోఏలు మహిళాసంఘాలకు లోన్లు ఇప్పించేందుకు తీవ్ర యత్నమే చేయాల్సి ఉంటుంది. బ్యాంకులు తెరవక ముందే మహిళా సంఘాలకు చెందిన మహిళలను తీసుకుని బ్యాంకుల వద్దకు వెళ్ళి పేపర్‌వర్క్ చేయాల్సి ఉంటుంది. బ్యాంక్‌లకు సంబంధించిన అధికారులు ఆయా పేపర్ వర్క్‌ను వెరిఫికేషన్ చేసిన తర్వాత పలు మార్లు సమావేశాలు నిర్వహిస్తారు. తెలిసి తెలియక ఎక్కడ ఏ పొరపాటు జరిగినా వీవోఏలనే నిందిస్తారు. బ్యాంక్‌లలో రుణాలు ఇప్పించడం ఒక ఎత్తు అయితే, రుణాలు పొందిన వారి వద్ద నుండి ప్రతినెల ఆయా రుణాలకు సంబంధించిన నగదును జమ చేసి బ్యాంక్‌లకు చెల్లించడం పెద్ద సవాలే. ఐనా వీవోఏలు ఎంతో ఓర్పు నేర్పుతో మహిళలను సమన్వయం చేసుకుంటూ వారి వద్ద నుండి నగదును వసూలు చేసి బ్యాంక్‌లలో సరైన సమయానికి చెల్లించేందుకు శాయాశక్తులా కృషి చేస్తుండటం విశేషం. వారి ఉద్యోగంలో ఎన్నో ఒత్తిళ్ళు, ఆటుపోట్లు, ఆరోపణలు,విమర్శలు,ప్రశంసలు ఉంటాయి. వాటన్నింటినీ ఎదురొడ్డి వీవోఏలు ఉద్యోగ బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్నారు. వీవోఏలకు పైన ఎటువంటి ఆదాయం కూడా ఉండదు. బ్యాంక్‌ల నుండి ఎటువంటి ఆర్థిక భరోసా ఉండదు. అలాగే వారి ఉద్యోగాలు తమ స్వగామంలోనే చేయాల్సి ఉంటుంది. కాబట్టీ గ్రామంలో కులం, మతం అనే తారతమ్యం లేకుండా ప్రజలందరితో బంధుత్వాలు ఏర్పడి ఉంటాయి. అందువల్ల వారికి గ్రామంలో లోన్లు ఇప్పించడం ద్వారా ఎటు నుండి రూపాయి కూడా వచ్చే పరిస్థితులు ఉండవు.




ప్రస్తుత ప్రభుత్వం వీవోఏలకు రూ. ఐదువేల వేతనాన్ని అందింస్తుండగా, సంఘమిత్రకు వచ్చే ఆదాయాన్ని భట్టి కొంతమేర ఉపశమనమయితే లభిస్తుంది. కానీ ఆ వేతనం ఎటుకూడా సరిపోకవడంతో కుటుంబ పోషణ పెద్ద బారంగా మారిందరని పలువురు వీబీకేలు వాపోయిన సంఘటనలు లేకపోలేదు. శ్రమ మాత్రం చెప్పలేనంత టెన్షన్‌గా ఉంటుంది. కానీ సరిపడని వేతనంతో ఆర్థికంగా,ఆరోగ్యంగా కూడా తీవ్ర ఇబ్బందులకు వీబీకేలు గురికాక తప్పడం లేదు. ప్రజా కాంగ్రెస్‌లో నైనా వారి గురించి సరైన నిరణయం తీసుకుంటుందనే ఆశా భావంతోనే వారి విధులను నెట్టుకొస్తున్నారు. అదే గనుక జరిగితే నిరుపేద,మధ్య తరగతి కుటుంబాలలో చీకట్లు తొలగి వెలుతురులు నిండుతాయనే చెప్పాలి.

### రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి...

వీఓఏల శ్రమను రాష్ట్ర ప్రభు త్వం గుర్తించి రూ. 26వేల కనీస వేతనాన్ని ఇవ్వాలని వీఓఏల సంఘం సూర్యాపే ట జిల్లా అధ్యక్షురాలు కన్నం శారద ప్రజాపక్షం ద్వా రా ప్రభుత్వాన్ని కోరారు. అలాగే తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, తమ ఖాతాలలోనే నగదును జమ చేయాలన్నారు. అర్హతలు కలిగిన వీఓఏలకు ప్రమోషన్‌లు ఇచ్చి సిసిలు అవకాశం కల్పించాలన్నారు. అలాగే 20లక్షల ఆరోగ్య భీమాతో పాటు, 20లక్షల ప్రమాదభీమా సౌ క ర్యం కల్పించాలన్నారు. మహిళా సంఘాలలో ఉన్నటువంటి సభ్యులకే ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు.



**కన్నం శారద వీఓఏల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు**

### మహిళా సంఘ భవనాలు నిర్మించాలి...

ప్రతిగ్రామానికి మహిళా సంఘ భవనాలు నిర్మించాలని వీఓఏ ల సంఘం హుజూర్‌నగర్ మండలాధ్యక్షురాలు లక్కమళ్ళ శైలజ ప్రభుత్వాన్ని కోరారు. ప్రతిఒక్కరికి నెట్ సౌకర్యంతో ల్యాప్‌ట్యాబ్ లను ప్రభుత్వం అందజేయాలన్నారు. అర్హత కలిగిన వీఓలకు స్త్రీ నిధి ఇన్సెంటివ్ విడుదల చేయాలన్నారు.

**లక్కమళ్ళ శైలజ హుజూర్‌నగర్ మండలాధ్యక్షురాలు**

## ఫ్రీ ఫుల్‌లెంగ్త్ మాక్ టెస్టుకు దరఖాస్తు

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** గ్రూప్–2 సర్వీసెస్ పరీక్షకు రెండు ఫ్రీ ఫుల్‌లెంగ్త్ మాక్ టెస్టులు నిర్వహించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి కోట్ల నవీన్ కుమార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు నవంబర్ 29 చివరి తేదీ అని, మాక్ టెస్టు డిసెంబర్ 2,3,9,10వ తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత గల మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్,3వ అంతస్తులోని జామియా నిజామియా కాంప్లెక్స్, గన్ ఫౌండ్రీ అబ్దుస్, హైదరాబాద్ కార్యాలయంలో అందజేయాలని నవీన్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

# మహానగరి

## ఖాజాకుంట ఎస్‌టిపి పరిశీలన

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎస్‌టిపిల ప్రాజెక్టులో భాగంగా జలమండలి నిర్మిస్తున్న ఖాజాకుంట ఎస్‌టిపిని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ సందర్శించారు. ప్యాకేజ్3లో నిర్మిస్తున్న ఈ ఎస్‌టిపి సామర్థ్యం 20 ఎంఎల్‌డిలు. ఈ సందర్భంగా ఈ.డి. ఎస్‌టిపి నిర్మాణ పనులు పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణం చివరి దశలో ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. ఎస్‌టిపి ప్రాంగణంలో అంతర్గత రోడ్లు, లైటింగ్, సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. కార్యకలాపాల నిర్వహణకు అడ్మిన్ బిల్డింగ్, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌టిపిల సిజిఎం పద్మజ పాల్గొన్నారు.

## ట్రంక్‌లైన్ పనులు ప్రారంభం

### ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** బిఎన్‌రెడ్డి నగర్ శివారు కాలనీల డ్రైనేజీ ఆవుట్‌లేట్‌కోసం రాచకాలువ సర్వే పనులు పూర్తి చేసి,, ట్రంక్‌లైన్ పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌లను ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎల్‌బినగర్ జోన్ సిటీప్లానర్ శ్రీనివాస్ యాదవ్, టౌన్ ప్లానింగ్ ఎసిపి శ్యామ్సాన్‌లతో శుక్రవారం క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా రాచకాలువ మొత్తం సర్వే పూర్తి చేయింస్తే, యుద్ధ ప్రాతిపదికన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, ఇరిగేషన్ అధికారులు శుక్లాజ, సతీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతికి కార్పొరేటర్ల వీడ్కోలు



**ప్రజాపక్షం/సరూర్ నగర్:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో రెండు రోజుల పర్యటన ముగించుకొని తిరుగుపయనమై వెళ్తుండగా సందర్భంగా శుక్రవారం బేగంపేట విమానాశ్రయంలో జిహెచ్‌ఎంసి బిజెపి కార్పొరేటర్‌లు బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, రంగా నరసింహాగుప్తలు వీడ్కోలు పలికారు. రాష్ట్రపతిని కలిసే అవకాశం కల్పించినందుకు తెలంగాణ బిజెపి నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నాణ్యతతో అభివృద్ధి పనులు

### బిఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. శుక్రవారం సెల్ ఫైనాన్స్ కాలనీలో నూతనంగా నిర్మాణం చేస్తున్న బీటీ రోడ్డు పనులను జిహెచ్‌ఎంసి డీఈ దామోదర్ రావుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి ఏఈ రాజ్‌కుమార్, కాలనీ సభ్యులు దామోదర్ రెడ్డి, కృష్ణ, మధుకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలకు చర్యలు

### జిహెచ్‌ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రాజశేఖర్‌రెడ్డి



**ప్రజాపక్షం/చంపాపేట :** లింగోజిగూడ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ బస్తీలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడతానని జీహెచ్‌ఎంసీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని గౌతమ్‌నగర్ కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన కాలనీ ప్రతినిధులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వరప్రసాద్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాకేశ్, నాయకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీధర్‌గౌడ్, రోహిత్‌రెడ్డి, శ్రీనాథ్, నరేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ



**ప్రజాపక్షం/రాజేంద్ర నగర్ :** సమగ్ర కుటుంబ సర్వే వివరాలు అన్‌లైన్‌లో నమోదు చేసేందుకుగాను 168 మంది డేటా ఎంట్రీ ఆఫరేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్ చంద్ర అన్నారు. శుక్రవారం అజిత్ నగర్‌లోని విద్య జ్యోతి ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలాజీలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో వచ్చి ఫామ్‌లను ఎంట్రీ చేసేందుకు డేటా ఎంట్రీ ఆఫరేటర్లను ఏర్పాటు చేశామన్నారు. పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా డేటా ఎంట్రీ చేయాలని ఆఫరేటర్లకు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పి.రాజేందర్‌రెడ్డి, టీఓటీలు పాల్గొన్నారు.

## మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నార్సింగి :** అయ్యప్ప ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మణికొండ మున్సిపాలిటీలోని ఎల్ఐసి కాలనీలో గురుస్వామి ప్రేమ్ దాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి భక్తులు నిష్టతో మండల కాలం పాటు దీక్ష భూని స్వామిని సేవిస్తారని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి మల్లేష్, మణికొండ కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్, శ్రీరాములు ఎరుపుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు అందించడానికే సర్వే

### మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రధాన ఉద్దేశమని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఈ సర్వే దోహదపడుతుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో కలిసి హైదరాబాద్ కాచిగూడ చెప్పల్‌బజార్ కాలనీలను శుక్రవారం సందర్శించి సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ, ఉపాధి, కుల వివరాల సేకరణకు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్‌లను రోజుకు ఎన్ని ఇండ్ల సర్వే పూర్తి చేస్తున్నారు? ఏవైనా సమస్యలు ఉన్నాయా? ప్రజలు పూర్తి వివరాలు ఇస్తున్నారా అని ఆరా తీశారు. సర్వే ఎందుకు చేస్తున్నామనేది ప్రజలకు తెలియజేస్తున్నారా అని ఎన్యుమరేటర్లను అడిగారు. సర్వేకు వెళ్లినప్పు డు వారు అడిగిన సందేహాలను నివృత్తి చేయాలని సూపర్‌వైజర్, ఎన్యుమరేటర్‌లకు సూచించారు. ఎన్యుమరేటర్‌లు సర్వే గురించి ఓపికగా వివరించి వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేకు ప్రజలందరూ బాగా స్పందిస్తున్నారని, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వివరాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ కాచిగూడ చెప్పల్ బజార్ కాలనీలో గోపి సింగ్, ఆర్.వినోద్ ఇళ్లకు వెళ్లి సర్వే ఉద్దేశాన్ని వారికి వివరించి పూర్తి వివరాలను సేకరించి ఎన్యుమరేటర్‌లతో నమోదు చేయించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రవికిరణ్, డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్, మెడికల్ ఆఫీసర్ వెంకటరమణ, ఎఎంహెచ్ఓ డాక్టర్ హేమలత, సూపర్‌వైజర్ లావాణ్య, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఎపిసి చికెన్ మార్కెట్ సీజ్‌కు ఆదేశం

కలుషిత, అపరిశుభ్రమైన, నాణ్యతలేని నాన్ వెజ్ విక్రయాలు చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే ఉపేక్షించబోమని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హెచ్చరించారు. ఇసామియా బజార్, న్యూ మోతి నగర్‌లో ఎపిసి చికెన్ మార్కెట్‌ను ఆమె ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుర్గంధం, అపరిశుభ్ర పరిసరాలను, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్వహిస్తున్న చికెన్ మార్కెట్ నిర్వాహకులపై మేయర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మెడికల్ ఆఫీసర్‌తో ఈ విధంగా ఉన్నా పట్టించుకోకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తనిఖీలు చేస్తున్నారా? జరిమానా వేశారా అంటూ ప్రశ్నించారు. పెద్ద మొత్తంలో జరిమానా విధించకుండా, సరైన చర్యలు చేపట్టకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత చికెన్ మార్కెట్‌పై పరిసర, చుట్టు పక్కల ప్రజల నుండి పలు ఫిర్యాదులు వస్తున్నాయని, ప్రత్యక్షంగా తనిఖీ చేసి తెలుసుకోవాలని, ఆకస్మికంగా తనిఖీ చేయడంతో పూర్తి అపరిశుభ్రంగా ఉందని, భరించలేని దుర్వాసనతో ఇబ్బందికరంగా ఉందన్నారు. వెంటనే సంబంధిత చికెన్ మార్కెట్‌ను సీజ్ చేయాల్సిందిగా జోనల్ కమిషనర్‌ను మేయర్ ఆదేశించారు. ఎంటమలాజి, పారిశుధ్యం అధికారుల సమన్వయంతో ఆయా పరిసరాలన్నింటిని శుభ్రం చేయడంతో పాటు ఫాగింగ్ చేయించాలని ఆదేశించారు. తనిఖీలో మేయర్ వెంట జోనల్ కమిషనర్ ఎన్.రవి కిరణ్, డిప్యూటీ కమిషనర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ తదితరులు ఉన్నారు.



## తెలంగాణలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం

### పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్‌కుమార్ గౌడ్




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రానున్న రోజుల్లో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.అరవింద్ కుమార్ గౌడ్ అన్నారు. దోమల్‌గూడ నగర పార్టీ కార్యాలయంలో సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా అధ్యక్షతన జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, మాజీ ఎంఎల్‌ఎ కాట్రగడ్డ ప్రసూన, నాయకులు సామభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజు గౌడ్, నాయకులు పి.అశోక్. ఎం.కె.బోస్, శ్రీనివాస్ నాయుడు, షకీలా రెడ్డి, యాదగిరి రావు, కట్ట రాములు, భవాని శ్రీనివాస్, సుజాత ప్రమీల, జాన్సీ, శశిరేఖ, శ్యామ్ సుందర్, నర్సింహా, జగదీష్, వెంకటేశ్‌చౌదరి, భానుప్రకాష్, కిరణ్, విజయ్‌కుమార్, వినోద్, ప్రవీణ్, వెంకటస్వామి, మురళీ కృష్ణ, మల్లిఖార్జున్, శక్తిప్రేమ్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 5,6న బిసిల చలో ఢిల్లీ

### పోస్టర్ ఆవిష్కరించిన జాజుల




**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** కేంద్రప్రభుత్వం బిసిల డిమాండ్లను నెరవేర్చేంతవరకు ఉద్యమం ఆగదని, అందులో భాగంగా డిసెంబర్ 5న ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా, 6న అఖిల పక్ష పార్టీల సమావేశం నిర్వహిస్తున్నట్టు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసి కుల సంఘాల జెఎసి రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, పలువురు నేతలతో కలిసి ఆయన 'బిసిల చలో ఢిల్లీ' గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బిల్లు పెట్టి బిసిలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జాతీయ జనగణనలో కులగణన చేయాలని కోరారు. బిసి వర్గానికి చెందిన మోదీ దేశానికి ప్రధానిగా ఉన్నా బిసిలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బిసి అభ్యర్థులు విద్యా, ఉద్యోగరంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. కులగణనపై బిజెపి తన వ్యతిరేక వైఖరిని మార్చుకోకపోతే, బిసిల ఆగ్రహంలో ఆ పార్టీ నేతలు కొట్టుకుపోవడం ఖాయమన్నారు. బిసిలంతా అభివృద్ధి చెందితేనే దేశానికి స్వర్ణయుగం వస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో బిసి విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ యాదవ్, బిసి కుల సంఘాల జెఎసి రాష్ట్ర నేత వెంకన్న గౌడ్, బిసి యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు నరేశ్ ప్రజాపతి, నేతలు లింగం గౌడ్, మహిళా విభాగం కార్యదర్శి తార కేశ్వరి, సమత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



ప్రభుత్వ ఛీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/షాబాద్ :** ఆధ్యాత్మీక చింతన అలవర్చుకున్నపుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రభుత్వ ఛీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని శీతారాంపుర్‌లోని శీతారామ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములు పడి పూజ మాజీ డిప్యూటీ సర్పంచ్ కటిక సందీప్ నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ ఛీఫ్ విప్ మహేందర్ రెడ్డి, మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్‌రెడ్డిలు వేరు వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ శీతారాంపూర్ గ్రామంలో శీతారామచంద్ర స్వామి దేవాలయం ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావించాలని తెలిపారు. దేవాలయ భూములను పారిశ్రామిక వాడగా అభివృద్ధి చేసి ప్రజలకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తున్నాయని వివరించారు. భూములు కోల్పోయిన రైతులకు ఇండ్ల స్థలాలు ప్రతి ఇంటింటికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెనుకబడినవర్గాల అభివృద్ధికి కృషి

### ఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు సింహాద్రి

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** వెనుకబడిన తరగతులకు నాయకత్వాన్ని అందించడంలో సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ కృషి మరువలేనిదని సమాజ్‌వాదీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి కొనియాడారు. శుక్రవారం ములాయం సింగ్ యాదవ్ 85వ జయంతి సందర్భంగా బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో సింహాద్రితో పాటు పలువురు నేతలు ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ తన సొంత రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌లో రైతులు, నిరుద్యోగులు, మహిళలు, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి ములాయం సింగ్ యాదవ్ పెద్దపీట వేశారని గుర్తుచేశారు. సమావేశంలో వక్తలు ప్రకాశ్ యాదవ్, కొమురయ్య యాదవ్, మహమ్మద్ బేగ్, శ్రీహరి ముదిరాజ్, అక్కల బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు పలు ప్రాంతాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నగరంలోని అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని అజామాబాద్ సిబిడి/సి2 ఎడిఇ జి.నాగేశ్వర్ రావు తెలిపారు. 11కెవి విద్యుత్తు లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల నరికివేత, మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రామ్‌నగర్ ఎక్స్‌రోడ్, జయరామ్‌రెడ్డి, మదర్స్ హైస్కూల్, పార్క్ ప్రాంతాల్లో అంతరాయం కలగనున్నదని పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఎల్ ఎన్ నగర్, వారసిగూడ, అంబర్‌నగర్, అశోక్‌నగర్ నాలా, పుల్లయ్య బావి, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు శ్రీరాంనగర్, అచ్చయ్యనగర్, మూన్ కేఫ్ హెరిటేజ్ పరిసర ప్రాంతాలు, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు టూరిస్ట్ హోటల్, చప్పల్ బజార్, బజాజ్ షోరూమ్, కాచిగూడ మెయిన్‌రోడ్, కుత్బిగూడ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నదని ఆయన తెలిపారు.

## చర్లపల్లి పారిశ్రామిక పార్క్‌కు ఫిక్కీ అవార్డు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ్ భారత్ అభియాన్ స్ఫూర్తితో ఫిక్కీ సంస్థ స్వచ్ఛ ఇండస్ట్రీయల్ పార్క్‌లకు ఇచ్చే ప్రతిష్టాత్మక అవార్డుల్లో తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ టిజి ఐఐసి ఆధ్వర్యంలోని చర్లపల్లి పారిశ్రామిక పార్క్ సంస్థ ఫిక్కీ అవార్డును సొంతం చేసుకుంది. గురువారం ఢిల్లీలో జరిగిన ఫిక్కీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర పరిశ్రమలశాఖ మంత్రి పీయుష్ ఘోయల్ నుంచి టిజి ఐఐసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పవన్ కుమార్ ఈ అవార్డును అందుకున్నారు.



## అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన మార్కెట్

### రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు ఉదయ్ కుమార్



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** కొహెడ ప్రాంతంలో రైతులకు ఉపయోగపడే విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో నూతన మార్కెట్‌ను నిర్మిస్తామని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ సంచాలకులు పి.ఉదయ్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం, సంబంధిత అధికారులతో కలిసి కొహెడలో చేపట్టబోయే మార్కెట్ స్థలాన్ని ఉదయ్‌కుమార్ సందర్శించారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం రెవెన్యూ పరిధిలోని కొహెడ ప్రాంతంలో త్వరలో చేపట్టబోయే నూతన మార్కెట్ స్థలాన్ని పరిశిలించడానికి విచ్చేసిన ఉదయ్ కుమార్‌కు గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, పాలకవర్గం ఘనంగా స్వాగతం పలకారు. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్ నూతన మార్కెట్ నిర్మాణ డిపిఆర్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఫేజ్1 కింద చేపట్టే నిర్మాణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు, పాలకవర్గం సభ్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని ఉదయ్ కుమార్ మాట్లాడుతూ కొహెడలో మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదని, అంతర్జాతీయ ప్రమాణాలతో మార్కెట్ నిర్మాణం చేపడతామన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా అన్ని రకాల సదుపాయాలతో నిర్మాణం ఉంటుందన్నారు. అతిపెద్ద మార్కెట్ హబ్ గా ఉండేవిధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదే విధంగా సమీకృత మార్కెట్ నిర్మిస్తామన్నారు. సమీకృత మార్కెట్ నిర్మాణం ద్వార మంచి ఎగుమతులు దిగుమతులు జరుగుతాయని చెప్పారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్కెటింగ్ అదనపు సంచాలకులు లక్ష్మణుడు, ప్రాంతీయ సంచాలకులు మల్లేశం, జిల్లా మార్కెటింగ్ అధికారి రియాజ్, ఎస్ఇ లక్ష్మణ్ గౌడ్, డిఇ రవీందర్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరచారి, మార్కెట్ డైరక్టర్లు పాల్గొన్నారు.

# మహానగరి

## రూ.30లక్షలతో సిసి రోడ్డు పనులు



**ప్రజాపక్షం/దమ్మాయిగూడ:** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో 30 లక్షల ఎంఎల్‌సి నిధులతో సిసి రోడ్డు పనులకు మున్సిపల్ చైర్మన్ ప్రణీతగౌడ్ శంకుస్థాపన చేశారు. దమ్మాయిగూడలోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తానని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్, డిఇ బాలమురళి, నాయకులు, కాలనీ ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్యంకోసం సిఎం రిలీఫ్ ఫండ్ దోహదం



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** పేదరికంతో చికిత్సకు నోచుకోలేకపోయిన వారికి సిఎం రిలీఫ్ ఫండ్ సహాయకారిగా ఉంటుందని, అవసరం ఉన్నవారు తనను సంప్రదించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి డివిజన్‌కు చెందిన శాలినికి రూ. 13,500, శ్రీనివాస్‌కు రూ.8,500, జగదీష్‌కు రూ.41,000 చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, తుపాకుల జనార్ధన్, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ అందజేత

**ప్రజాపక్షం/నాగారం:** సేవా ట్రస్టు ద్వారా క్రీడా సామగ్రిని అందించడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్ర వారం నాగారం జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థులకు పోతంశెట్టి వెంకటేశ్వరరావు, శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కిట్‌లను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ మాట్లాడుతూ శ్రేయోభిలాషి వ్యవస్థాపకులు శ్రీ విష్ణు జగతి గొప్ప మనసుతో స్థాపించిన సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ నాగారం స్కూల్‌ను ఎంపిక చేసుకుని వెంకటేశ్వరరావు స్పోర్ట్స్ కిట్స్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు,నాయకులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**ప్రజాపక్షం/చర్లపల్లి:** విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఎఇ బాబురావు తెలిపారు. చర్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి పెద్ద చర్లపల్లి ఫీడర్‌ను ఉదయం 9.30 గంటల నుండి 1.30 గంటల వరకు నిలిపి వేయడంతో పుకట్ నగర్, పెద్ద చర్లపల్లి, ఆఫీసర్స్ కాలనీ,వెంకట్‌రెడ్డి నగర్, మధుసూదన్ రెడ్డి కాలనీ,సిల్వర్ ఓక్ ప్రాంతాలు,11 కెవి రాంపల్లి ఫీడర్‌ను 11 గంటల నుండి 1గంట వరకు నిలిపివేయడంతో పెద్ద చర్లపల్లి, నందు వెంచర్ ప్రాంతాలు, భరత్ నగర్ ఫీడర్‌ను 2 గంటల నుండి 4 గంటలవరకు నిలిపివేయడంతో భరత్ నగర్ కాలనీలతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

## 60 ఫీట్ల రహదారే కావాలి

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** జవహర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని చెన్నాపురం చౌరాస్తా నుండి బిజెఆర్ నగర్ కమాన్ వరకు తలపెట్టిన 100 ఫీట్ల రహదారి ప్రతిపాదనను విరమించుకొని 60 ఫీట్ల రహదారి ఏర్పాటు చేయాలని స్థానికులు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఎలాంటి బస్సు సౌకర్యంలేని ఈ ప్రాంతంలో 100 ఫీట్ల రహదారికి మార్కింగ్ ఇచ్చారని, దీని వల్ల పేద కుటుంబాలకు ఇళ్లు కోల్పోయి తీవ్రం గా నష్టపోతారన్నారు. 60 ఫీట్లకు తగ్గిస్తూ న్యాయం చేయాలని, అదే విధంగా స్థలాలను కోల్పోయేవారికి 200గజాల స్థలాన్ని ప్రత్యామ్నాయంగా ఇవ్వాలని కోరారు.



## ఏడాది వేడుకల్లో పాటలతో కళాయాత్ర

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తైన సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న ప్రజా పాలనప్రజా విజయోత్సవాల్లో భాగంగా శుక్రవారం కళాయాత్ర జరిగింది. తెలంగాణా సాంస్కృతిక సారథి కళాకారుల బృందాలు జిల్లాలోని బాచుపల్లి మున్సిపల్ పరిధిలోని బాచుపల్లి, నిజాంపేట, ప్రగతినగర్, తూంకుంట మున్సిపల్ పరిధిలోని మందాయిపల్లి, తూంకుంట, దేవరాంజల్ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పవన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట పూజలో ఎంఎల్‌ఎ బండారి



**ప్రజాపక్షం/ఉప్పల్ :** ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్‌లో నూతనంగా నిర్మించిన నల్ల పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వర్ రావు, బిజెపి నాయకులు గడ్డం సాయి కిరణ్,డివిజన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ చారి, మాజీ ప్రధాన కార్యదర్శి సోమి రెడ్డి, పవన్ శంకర్, సంజయ్ జైన్, సంతోష్, రాజ మోహన్, రాజు, శివ, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆఫ్‌లైన్ మాక్ టెస్ట్



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** తెలంగాణ మైనారిటీ స్టిడీ సర్కిల్ ,హైదరాబాద్ ఆధ్వర్యంలో గ్రూప్ 2 పరీక్షల్లో పోల్గోనే మైనారిటీ అభ్యర్థులు ముస్లిం , క్రైస్తవ, సిక్కు ,జైన్ ,పార్సీ ,బౌద్ధులు ఉచిత ఆఫ్‌లైన్ మాక్ టెస్ట్ లను డిసెంబర్ 2, 3, 9,10 తేదిన ఉదయం , మధ్యానం నిర్వహించబోతున్నారు .కావున ఆర్హత ,ఆసక్తి గల మైనార్టీ అభ్యర్థులు తమ దరఖాస్తులను నవంబర్ 29 తేదీ లోపు వికారాబాద్ కలెక్టర్ ఆఫీసు నందు గల మైనార్టీ కార్యాలయంలో అందజేయాలని అన్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి కె.హనుమంత్‌రావు తెలిపారు. ఇతర వివరముల కొరకు ముబైల్ నెం 9912740115 నందు సంప్రదించాలని తెలిపారు.

## ప్రతి ఒక్కరికీ బీమా భద్రత అవసరం

### ఎస్‌బిఐ లైఫ్ మెనేజర్ రమేష్‌బాబు



**ప్రజాపక్షం/కొడంగల్ :** ప్రతి ఒక్కరికీ జీవిత భీమా భద్రత ఎంతో అవసరమని ఎస్‌బిఐ లైఫ్ వికారాబాద్ జిల్లా బ్రాంచ్ మెనేజర్ రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం కొడంగల్ మండల పరిధిలోని చిట్లపల్లి గ్రామానికి చెందిన బోయ కమలమ్మ భర్త వెంకటయ్యలు సంవత్సరానికి 5వేల రూపాయల ప్రిమియం కట్టడం జరిగిందని గత నెల రోజుల క్రితం కమల మ్మ గుండెపోటుతో మృతి చెందగా జీవిత భీమా కింద 2లక్షల రూపాయలను నామిని అయిన వెంకటయ్యకు చెక్కు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మెనేజర్ మాట్లాడుతు నేటి కాలంలో వస్తువుకు వ్యారెంటి, గ్యారెంటిలు ఉన్నాయి కాని మనిషి బ్రతకడానికి ఏ గ్యారెంటి లేదని అలాంటప్పుడు కుటుంబానికి బరోసా కల్పించేందుకు ఎస్‌బిఐ లైఫ్ ఎప్పుడు మీతోనే ఉంటుందని ప్రతి ఒక్కరు భీమా చేయించుకున్నప్పుడే ధీమాగా ఉండోచ్చని తెలిపారు. వీరితో పాటు బిజినెస్ మెనేజర్ దేవరి సతీష్, సుదర్శన్‌రెడ్డి, చంద్రకళ, కందూరి శ్రీనివాస్, నయూమ్‌లో పాటు తదితరులున్నారు.

### అధికారులు సమన్వయంతో పనిచేసి

# సమస్యల పరిష్కారానికి కృషి

### సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచన



**ప్రజాపక్షం/వికారాబాద్:** అధికారులు సమన్వయం తో పనిచేసి సమస్యల పరిష్కరించే దిశంగా కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేటులోని సమావేశం మందిరంలో ధరణి, సమగ్ర ఇంటింటి కుటుం బ సర్వే, పాఠశాలలో తనిఖీలు తదితర అంశాల పై తహసిల్దార్‌లు, ఎంపిడిఒలు,ఎంఈఒలు, మున్సిపల్ కమీషనర్లులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే పథకాలను అమలు పరచాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించే క్రమంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిం చి పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. వసతి గృహాలు, పాఠశాలో కచ్చితంగా సన్నబియ్యాన్ని అందించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. మండల ప్రత్యేకాధికారులు వారానికి 3సార్లు విద్యార్థులతో కలసి భోజనం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి సమస్య లేకుండా జాగ్రతలు తీసుకోవాలని, భవనాల్లోన్ని మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని సూచించారు.

సర్వే నిర్వహించిన అనంతరం ఫారాలను తప్పనిసరిగా ఎంపిడిఒ కార్యాలయాలకు అందించేందు కు ఎన్యుమరేటర్లకు సూచించాలని కలెక్టర్ తెలిపారు. వైద్య అధికారులు సిబ్బంది పాఠశాలలను, వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు వైద్య పరిక్షలు నిర్వహించి వైద్య సేవలు అందజేయాలని, దరణి పెండింగ్ సమస్యలు పారదర్శంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ధాన్యాన్ని సేకరించాలని అధికారులకు సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో కేంద్రాలను సందర్శించి టార్పిలీన్, గోనెసంచుల కొరత లేకుండా జాగ్రతలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యనాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, డిఆర్డిఒ శ్రీనివాస్, డిఈఒ రేణుకాదేవి, సిపిఒ శోక్, వికారాబాద్ ఆర్డిఒ నాసుచంద్రలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గోన్నా రు.

## పుస్తకాలతోపాటు వార్తా పత్రికలు చదవాలి

### రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్



**ప్రజాపక్షం/కాప్రా :** పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు సంబంధిత పుస్తకాలను అధ్యయనం చేస్తూనే నిత్యం దిన పత్రికలను చదువుతుండాలని తెలంగాణా రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ సూచించారు. శుక్రవారం ఈసిఐఎల్‌లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కెవిల్ మహేంద్ర సామాజిక అధ్యయన కేంద్రాన్ని (స్టడీ సర్కిల్) సామాజిక రాజకీయ విశ్లేషకులు మల్లేపల్లి లక్ష్మ య్యతో కల్సి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టడీ సర్కిల్‌లో సామాన్య జనానికి అర్థమయ్యే రీతిలో ఉండే అన్ని భాషల పుస్తకాలను అందుబాటులో ఉంచాలన్నారు. తన వంతుగా స్టడీ సర్కిల్‌కు పోటీ పరీక్షలకు అవసరమయ్యే అన్ని పుస్తకాలతో పాటు చిన్న పిల్లలకు సంబంధించిన పుస్తకాలను అందిస్తానన్నారు. గ్రంథాలయాల్లో అందుబాటులోలేని పుస్తకాలన్నిటిని డిజిటలైజేషన్ చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సామాజిక రాజకీయ విశ్లేషకులు మల్లేపల్లి లక్ష్మ య్య మాట్లాడుతూ స్టడీ సర్కిల్‌లో కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా నిర్వాహకులు తప్పనిసరిగా ఇంటర్‌నెట్‌తో కూడిన కంప్యూటర్లను ఏర్పాటు చేస్తేనే పూర్తి ప్రయోజనం కలుగుతుందన్నారు. దీంతో పాటు నిర్వాహకులు తరచు మేధావులతో శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ శాస్త్రవేత్త సోము మర్ల మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథంతో పరిశోధనాత్మక అధ్యయనం అవసరం ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్ బోస్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతాల్లో ట్రేడ్ యూనియన్లను ఏర్పాటు చేసి కార్మికుల్లో ఉత్తేజం కలిగించటంతో పాటు చివరి వరకు సింగరేణి సంస్థ యూనియన్ అధ్యక్షుడిగా కెవిల్ మహేంద్ర ఎనలేని సేవలందించారన్నారు. సమాజంలోని రుగ్మతలను తొలగించే దిశగా అహర్నిశలు కృషి చేసిన ఆయన పేరిట నెలకొల్పిన స్టడీ సర్కిల్ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు తెరచి ఉంటుందని, ఈ అవకాశాన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారందరూ వినియోగించుకోవాలని, పేద విద్యార్థుల కోసం ఈ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసామని స్టడీ సర్కిల్ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి అధ్యక్షోపన్యాసంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరమ్ కన్వీనర్ స్టాలిన్, ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, జిల్లా అధ్యక్షుడు టి.సత్యప్రసాద్, నేతలు శంకర్‌రావు, నారా నర్సింహా, లక్ష్మి నారాయణ, ఎంఆర్‌కె రెడ్డి, రాజేశ్వరరావు, నర్సింహారావు, రాంబాబు, ఉదయ్‌శంకర్, మహేష్, రాజ్‌కుమార్, అజీం పాషా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోజూ మంచి నీరందించాలి

### ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్ సునీతా రాము యాదవ్



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** అన్ని ప్రాంతాల మాదిరి గౌతంనగర్ డివిజన్‌లోని ప్రాంతాల్లో సైతం రోజు విడిచి రోజు మంచి నీరు సరఫరా చేయాలంటూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి జలమండలి మారేడ్‌పల్లి జిఎంను కల్సి కోరారు. శుక్రవారం ఆయన గౌతంనగర్ కార్పొరేటర్ సునీతా రాము యాదవ్‌తో ఆయనను కల్సి డివిజన్‌లోని ఇందిరా నెహ్రూ నగర్, జయగిరి లక్ష్మి నరసింహస్వామి నగర్, రామాంజనేయనగర్, బిహారి బస్తీ, తదితర ప్రాంతాల్లో వారానికి ఒకరోజు మాత్రమే మంచి నీటిని విడుదల చేస్తున్నారని తెలిపారు. అన్ని ప్రాంతా ల్లో రోజు విడిచి రోజు నీటి సరఫరా అవుతుంటే ఈ ప్రాంతాల్లో నీటిని సరఫరా చేయటంలో వివక్షత చూపించటం పట్ల స్థానికులు తీవ్ర అగ్రహంతో ఉన్నారన్నారు. కార్పొరేటర్ ఖైరతాబాద్‌లోని జల మండలి ఎండి అశోక్‌రెడ్డిని కల్సి ఈ సమస్యను వివరించటంతో స్పందించిన ఆయన మరో వారంరోజుల్లో సమస్య పరిష్కరించి రోజు విడిచి రోజు నీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు.



## బ్రిడ్జిల నిర్మాణానికి రూ.94లక్షలు

**ప్రజాపక్షం/ఉప్పల్ :** ఎల్బీనగర్ ఇంజనీరింగ్ ఎస్ ఈ నిత్యానందంతో నాచారం కార్పొరేటర్ సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా నాచారం పెద్దనాల పై మొత్తం ఏడు బ్రిడ్జిలు ఉండగా అందులో ఐదు బ్రిడ్జిలు కొత్తవి కార్పొరేటర్ శాంతి సాయిజ న్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్మించడం జరిగింది. మిగిలిన రెండు బ్రిడ్జిలు ఒకటి అంబేద్కర్ విగ్రహం నుండి భవాని నగర్ కు వెళ్లే దారిలో ఉన్న బ్రిడ్జ్ దీనికోసం 94 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింది. తొందరలోనే పనులు ప్రారంభించను న్నాము. అంబేద్కర్ నగర్ కార్తికేయ నగర్ మధ్యలో పోచమ్మ టెంపుల్ వద్ద నున్న బ్రిడ్జ్ నిర్మాణానికి దాదాపు 64 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్నది. ప్రభుత్వం మారిన తర్వాత గత ప్రభుత్వ హయాంలో మంజూరైన చాలా పనులను క్యాన్సల్ చేయడం జరిగింది. అందులో భాగంగా నాచారంలో ఈ బ్రిడ్జి కూడా టెండర్ క్యాన్సిల్ చేయడం జరిగింది. వాస్తవానికి అన్ని బ్రిడ్జిలు కూడా నిర్మించడం జరిగింది కానీ ఈ బ్రిడ్జి కింద పెద్ద రాతిబండ ఉండడం అలాగే నాలా పక్కనే ఆనుకొని చిన్నచిన్న రెండు ఇల్లులు ఉండడం దీనివల్ల పనులు చేయలేకపోయాము. కాబట్టి ఇంజనీరింగ్ ఎస్ ఈ నిత్యానందంని కలిసి క్యాన్సిల్ అయిన రూ.64లక్షల బడ్జెట్ మళ్లీ టెండర్ పెట్టించాలని కోరామని కార్పొరేటర్ చెప్పారు. తొందర్లోనే టెండర్ చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారాస నాయకులు సాయి జన్ శేకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

### మంత్రి శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకొని వెళుతూ బిఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న విష పూరిత ప్రచారాన్ని తిప్పి కొట్టాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపిచ్చారు. శుక్రవారం తన ఛాంబర్‌లో కల్సిన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, నేరేడ్‌మెట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నేత కె.చెన్నారెడ్డి తదితరులను ఉద్దేశించి మాట్లాడారు. బిఆర్‌ఎస్ పార్టీ గత కొద్ది కాలంగా అధికారం కోల్పోయిందన్న నిరాశ, నిస్పృహలతో ప్రజలను రెచ్చ గొట్టే రీతిలో కుట్ర పూరితంగా ప్రచారానికి పూనుకొంద న్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎప్పటికప్పుడు ప్రభుత్వం అమలు పరచే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా చేయటం, వాటి గురించి వివరించటం ద్వారా బిఆర్‌ఎస్ పార్టీ చేస్తున్న కుటిల యత్నాలను తిప్పి కొట్టాలని సూచించారు.

## తాండూరులో 'మున్సిపల్' దుర్గంధం!

**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరులో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి మురుగునీరు నిదర్శనంగా రోడ్డుపై ఏరులై పారుతుంది. ఇది ఎక్కడో కాదు తాండూరు మున్సిపల్ కార్యాలయం ముందే. మురుగునీరు తాండూరు ప్రధాన రహదారిపై ఏరులై పారిన మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. మురుగు నీరు రోడ్డుపై ఎరులై పారుతూ వచ్చే పోయ్యే వారికి ఇబ్బంది కరంగా మారింది. దుర్గంద పూరితమైన దుర్వాసనను వెదజల్లడంతో ఇటువైపు నుండి ప్రయాణించాలంటే ముక్కు మూసుకుని పోవాల్సిన దుస్థితి నెలకొంది. ముఖ్యంగా తాండూరు పట్టణంలోని పలు కాలనీలలో కూడా పారిశుద్ధ్య అస్తవ్యస్తంగా మారిందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పక్కన దుర్గంద పూరితమై దుర్వాసనతో పట్టణ ప్రజల సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. మున్సిపల్ కార్యాలయానికి కూత పేటు దూరంలోనే ప్రభుత్వ భూమిలో అక్రమ వెంచర్ల ఏర్పాటు చేసి అక్రమార్కులు అధికారులకు సవాల్ వీసురుతున్నారు. అక్రమ వెంచర్లు కార్యాలయం ముందు వెలసిన అటువైపు కన్నెత్తి కూడా చూడక పోవడంతోపాటు వాటి ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సామాన్య జనాలు చిన్న నిర్మాణాలు చేపట్టిన అనుమతుల పేరిటా హడలెత్తించే అధికారులు కోట్లాది రూపాయల చేసే అక్రమ వెంచర్లను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆధాయానికి గండికోడుతున్న పట్టించుకోవడం లేద న్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ వెంచర్ ముందు నుండి మురుగు నీరు రోడ్డుపై ఏరులై పారుతుంది. నిత్యం మున్సిపల్ కార్యాలాయనికి అటువైపు నుండి వెళ్ళే అధికారులకు అది మా త్రం కన్పించడం లేదా పలువురు పట్టణ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పిటికైన ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





## రైతులు నూతన విధానాలు అవలంభించాలి

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** రైతులు ఎప్పటికప్పుడు వస్తున్న శాస్త్రీయ ఆధునీకర విధానాలను అవలంబించటం వల్ల తమ పంటల దిగుబడిని మరింతగా పెంచుకోగలుగుతారని జిల్లా వ్యవసాయాధికారి కె.చంద్రకళ సూచించారు. తెగుళ్ల నియంత్రణ, చర్యలు తీసుకోవటంలో భాగంగా ప్రత్యేకంగా రూపొందించిన నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టం (ఎన్‌పిఎస్‌ఎస్) మొబైల్ అప్లికేషన్‌ను వినియోగించుకొనే విధానాన్ని తెలియచేసేందుకు శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ యాప్‌ను వినియోగించటం ద్వారా రైతులు ఎలాంటి ఆలస్యం లేకుండా తెగులును సులభంగా గుర్తించవచ్చని, అనంతరం వాటి నియంత్రణ చర్యలను యాప్ ద్వారా తెలుసుకొని పాటించటం వల్ల సకాలంలో అవసరమైన చర్యలు తీసుకొనే వీలవుతుందన్నారు. ప్లాంట్ ప్రొటెక్షన్ అధికార్లు సునీత, వెంకట రెడ్డి, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికార్లు హోన్నప్ప గౌడ, బసవన్నెప్ప, జిల్లా సహాయ వ్యవసాయాధికారి వెంకట రామిరెడ్డి, మండల వ్యవసాయాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## చర్లపల్లి జైలులో పునశ్చరణ తరగతులు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** జైల్లో ప్రవేశపెడుతున్న అనేక సంస్కరణతో ఖైదీలలో సత్ప్రవర్తన తీసుకోస్తున్నామని తెలంగాణ జైళ్ల శాఖ ఐజి వై రాజేష్ అన్నారు. శుక్రవారం చర్లపల్లి కేంద్రక కారాగాంలో రెండవ రోజు పునశ్చరణ(రిట్రీట్) తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన జైళ్ల శాఖలో చేపడుతున్న కార్యక్రమాలు, ఖైదీలకు అందిస్తున్న విద్య,ఉపాధి గూర్చి ఆయన వివరించారు. రానున్న సంవత్సరంలో జైళ్లశాఖ అభివృద్ధి గూర్చి సిబ్బందిని ఆరు గ్రూపులుగా విభజించి వారి సూచనలు రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రేంజ్ డిఐజి డాక్టర్ డి శ్రీనివాస్,ఎర్రగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిత రాయిరాల, పిఏసి, కేంద్ర కారాగారం పర్యవేక్షణాధికారులు సి సమ్మయ్య,జి రామచంద్రం,డిప్యూటీ పర్యవేక్షణాధికారులు శశికాంత్,కాళిదాస్, రత్నం,శ్రీనునాయక్, జైలర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి నుండి నిజాంపేట్ వరకు 100 ఫీట్ల రోడ్డు అవశ్యం

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** బాచుపల్లి నుండి నిజాంపేట్ వరకు వంద ఫీట్ల రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు ప్రసాద్ రాజు డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లిలో బిజెపి ఎన్ఎంసి అధ్యక్షుడు ప్రసాద్ రాజు మీడియాతో మాట్లాడుతూ సుమారు నాలుగు లక్షల జనాబా గల నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సింహ భాగంగా ఉన్న బాచుపల్లి నుండి నిజాంపేట్ క్రాస్ రోడ్డు వరకు విస్తరణ పనులను చేపట్టకపోవడం సిగ్గు చేటు అన్నారు. బాచుపల్లి నుండి నిజాంపేట్ క్రాస్ రోడ్డు వరకు అనుమతులు లేకుండా పార్కింగ్లు, వాణిజ్య సముదాయాల ముందు యథేశ్చగా రోడ్లపై పార్కింగ్‌లతో నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లంపేట్ ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 4ఏ ప్రారంభించినప్పటి నుండి వాహనాల రాకపోకలు మరింతగా పెరిగిపోయాయని, దీంతో బాచుపల్లి, మల్లంపేట్ చౌరస్తాలలో నిత్యం గంటల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కెపి వివేక్ గత మూడు పర్యాయాల పాటు ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. నిజాంపేట్ కార్పొరేషన్‌లో ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్‌కి బిజెపి ఆధ్వర్యంలో పలుమార్లు వినతులను సమర్పించామని ఇప్పటికైనా రేడియల్ రోడ్డు పనులను ప్రారంభించి ట్రాఫిక్ సమస్య నుండి ప్రజలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

## దోమల నివారణపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం / కొడంగల్ :** సీజనల్ కాలంలో వ్యాధుల బారిన పడకుండ ప్రతి విద్యార్థి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఫైలేరియా కొడంగల్ సబ్ యూనిట్ అధికారి పకిరప్ప అన్నారు. శుక్రవారం దుద్యాల్ మండల పరిధిలోని చిల్‌ముల్ మైలారం గ్రామంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో ఫైలేరియా సిబ్బంది తరగతి గదులలో మందుల పిచికారి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాఘవేందర్‌గౌడ్ సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన బోజనాన్ని తీసుకోవాలని అదేవిధంగా దోమలు పుట్టకుండ, కుట్టకుండ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఏదైన జ్వారాలు, జలుబు వంటివి వస్తే వెంటనే సిబ్బందికి సమాచారం అందించి ఆస్పత్రికి వెళ్లాలని లేనిపక్షంలో మీకు అందుబాటులో వైద్య ఆరోగ్య సిబ్బంది ఉంటారన్నారు. సమావేశంలో ఫైలేరియా సిబ్బంది, పాఠశాల అధ్యపకులు ఖాజా, అమన్‌కుమార్‌లతో పాటు తదితరులున్నారు.

# క్రీడ

## వరల్డ్ టెస్టుల్లో 2వేల పరుగులు తొలి కీపర్‌గా పంత్ రికార్డ్



టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ చరిత్ర సృష్టించాడు. వరల్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ చరిత్రలోనే 2000 పరుగుల మైలురాయి అందుకున్న తొలి వికెట్ కీపర్‌గా రికార్డుకెక్కాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా శుక్రవారం ప్రారంభమైన తొలి మ్యాచ్‌లో రిషభ్ పంత్ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో పంత్ 78 బంతుల్లో 37 పరుగులు చేశాడు. ఇందులో 3 ఫోర్లతో పాటు ఓ సిక్స్ ఉంది. ఈ పరుగులతో కలుపుకొని రిషభ్ పంత్.. డబ్ల్యూటీసీలో ప్రస్తుతం 2034 పరుగులతో నిలిచాడు. దాంతో డబ్ల్యూటీసీ చరిత్రలోనే 2వేల పరుగుల మైలురాయి ధాటిన తొలి వికెట్ కీపర్‌గా గుర్తింపు పొందాడు. ఇంగ్లండ్ వికెట్ కీపర్ ఓలీ పోప్, న్యూజిలాండ్‌కు చెందిన టామ్ లాథమ్ ఇప్పటికే 2000 పరుగులు పూర్తి చేసినా.. వీరు ఎక్కువగా వికెట్ కీపింగ్ చేయలేదు. ఓలీపోప్ 4 ఇన్నింగ్.. టామ్ లాథమ్ ఒకే ఒక్క ఇన్నింగ్స్‌లో వికెట్ కీపింగ్ చేశాడు. 2019లో ప్రారంభమైన డబ్ల్యూటీసీ ఇప్పటి వరకు రెండు ఎడిషన్లు(2019–21, 2021–23) సక్సెస్‌గా పూర్తి చేసుకుంది. 2023–25 మూడో ఎడిషన్ తుది దశకు చేరుకుంది. ఇక డబ్ల్యూటీసీ చరిత్రలో2000 పరుగులు చేసిన మూడోభారత బ్యాటర్‌గా పంత్ నిలిచాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ(2685), విరాట్ కోహ్లీ (2432)..రిషభ్ పంత్(2034) కంటే ముందున్నారు. తర్వాతి స్థానాల్లో శుభమ్ గిల్(1800),చతేశ్వర్ పుజారా (1769) కొనసాగుతున్నారు. ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో టీమిండియానే పైచేయి సాధించింది. ముందుగా బ్యాటింగ్లో విఫలమైనా.. బౌలింగ్ సత్తాచాటింది. కెప్టెన్ జస్ప్రీత్‌బుమ్రా (4/17), మహమ్మద్ సిరాజ్(2/17), హర్షిత్ రాణా(1/33) నిప్పులు చెరగడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 27 ఓవర్లలో 7 వికెట్లకు 67 పరుగులే చేసింది. క్రీజులో మిచెల్ స్టార్క్(6 బ్యాటింగ్)తో పాటు అలెక్స్ క్యారీ(19 బ్యాటింగ్) ఉన్నాడు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ దిగిన భారత్.. తొలి ఇన్నింగ్ 49.4 ఓవర్లలో 150పరుగులకు కుప్పకూలింది. తెలుగు తేజం, అరంగేట్ర ప్లేయర్ నితీష్ కుమార్ రెడ్డి(59 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్ 41), రిషభ్ పంత్(78 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్ 37) టాప్ స్కోరర్లుగానిలిచారు.ఆసీస్‌బౌలర్లలో జోష్ హజెల్ వుడ్(4/29) నాలుగు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్(2/14), ప్యాట్ కమిన్స్(2/67), మిచెల్ మార్ష్(2/12) రెండేసి వికెట్లు పడగొట్టారు.

## నిప్పులు చెరిగిన బుమ్రా, సిరాజ్.. బెడిసి కొట్టిన ఆసీస్ వ్యూహం!



ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ ఘనంగా ప్రారంభించింది. పెర్త్ వేదికగా శుక్రవారం ప్రారంభమైన తొలి టెస్ట్ తొలి రోజు ఆటలో పైచేయి సాధించింది. పేస్, బౌన్స్కు అనుకూలంగా ఉన్న పిచ్తో టీమిండియాను దెబ్బతీయాలనుకున్న ఆసీస్ వ్యూహం బెడిసి కొట్టింది.ఎవరు తీసుకున్న గోతిలో వారే పడ్డ ట్లు అయ్యింది ఆసీస్ పరిస్థితి. ముందుగా బౌలింగ్లో సత్తా చాటిన భారత్ను 150 పరుగులకే పరి మితం చేసిన ఆసీస్.. బ్యాటింగ్లో మాత్రం తేలిపోయింది.కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా (4/17), మహమ్మద్ సిరాజ్(2/17), హర్షిత్ రాణా(1/33) నిప్పులు చెరగడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఆసీస్ 27ఓవర్లలో 7వికెట్లకు 67 పరుగులే చేసింది. భారత బౌలర్ల ధాటికి ఆసీస్ బ్యాటర్లు పెవిలియన్కు క్యూకట్టారు. ఆట మరికాసేపు జరిగి ఉంటే ఆలౌటయ్యేవారు.బుమ్రాధాటికి ఉస్మాన్‌ఖవాజా(8), నాథన్ మెక్స్వీనీ(10), స్టీవ్ స్మిత్(0), ప్యాట్ కమిన్స్(3) పెవిలియన్ చేరగా..మార్నస్ లబుషేన్(2), మిచెల్ మార్ష్(6)లను సిరాజ్ ఔట్ చేశాడు. డేంజరస్ ట్రావిస్ హెడ్(6)ను అరంగేట్ర పేసర్ హర్షిత్ రానా క్లీన్ బౌల్ చేశాడు. క్రీజులో మిచెల్ స్టార్క్(6 బ్యాటింగ్)తో పాటు అలెక్స్ క్యారీ(19 బ్యాటింగ్) ఉన్నాడు. ఆసీస్ ఇంకా 83 పరుగులవెనుకంజలో ఉంది.రెండోరోజు ఆట ఆరంభంలోనే ఆసీస్ ఆలౌట్ చేసిభారత్ 50 పరుగుల ఆధిక్యం సాధిస్తే.. ఈ మ్యాచ్ పట్టుబిగుస్తోంది. శనివారం జరిగే ఆటే మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేయనుంది. అంతకు ముందుటాస్ గెలిచి బ్యా టింగ్‌కు దిగిన భారత్.. తొలి ఇన్నింగ్‌లో49.4 ఓవర్లలో 150 పరుగులకు కుప్పకూలింది. తెలుగు తేజం, అరంగేట్ర ప్లేయర్ నితీష్ కుమార్ రెడ్డి(59 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్ 41), రిషభ్ పంత్(78 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్37) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆసీస్ బౌలర్లలో జోష్ హజెల్ వుడ్(4/29) నాలుగు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్(2/14), ప్యాట్ కమిన్స్(2/67), మిచెల్ మార్ష్(2/12) రెండేసి వికెట్లు పడగొట్టారు.

## చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా బౌలర్లు!

ఆస్ట్రేలియా బౌలర్లు ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, నాథన్ లయన్, జోష్ హజెల్ వుడ్ చరిత్ర సృష్టించారు. ఈ నలుగురు బౌలర్లు సంయుక్తంగా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. టెస్ట్ క్రికెట్‌లో ఈ నలుగురు కలిసి 500 వికెట్ల మైలు రాయి అం దుకున్నారు. ఈ ఘనత సాధించిన తొలి సెట్ బౌలర్లుగా చరిత్రకెక్కారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్తో పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టో ఈ నలు గురు ఆసీస్ బౌలర్లు ఈ ఫీట్ సాధించారు. ఈ నలుగురు బౌలర్లలో ప్యాట్ కమిన్స్ 130 వికెట్లు, మిచెల్ స్టార్క్, జోష్ హజెల్ వుడ్ 124వికెట్లు తీయగా.. నాథన్ లయన్ 122 వికెట్లు పడగొట్టాడు. జేమ్స్ అండర్సన్, స్టువర్ట్ బ్రాడ్, బెన్ స్టోక్స్, మోయిన్ అలీ 415 వికెట్లు తీసారు. ఓవరాల్గా నాథన్ లయన్ 130 మ్యాచ్లో 530 వికెట్లు తీసారు. మిచెల్ స్టార్క్ 90 మ్యాచ్‌లో 360 వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్ 71మ్యాచ్‌లో 275 వికెట్లు పడగొట్టాడు. ప్యాట్ కమిన్స్ 63 మ్యాచ్‌లో 269 వికెట్లుతీసాడు. పెర్త్ టెస్టో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 49.4 ఓవర్లలో 150 పరుగులకే కుప్పకూలింది. తెలుగు తేజం, అరంగేట్ర ప్లేయర్ 0037)పర్వాలేదనిపించాడు. భారీ అంచనాలతో బరిలోకి దిగిన యశస్వి జైస్వాల్(0), దేవదత్ పడిక్కల్(0) డకౌట వ్వగా.. విరాట్ కోహ్లీ(5), ధ్రువ్ జురెల్(11), వాషింగ్టన్ సుందర్(4) తీవ్రంగా నిరాశపరిచారు. థర్డ్ అంపైర్ తప్పిదం కేఎల్ రాహుల్(26) వెనుదిరిగాడు.పంత్,నితీష్‌కుమార్‌రెడ్డి 48 పరుగుల స్వల్ప భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో భారత్ 150 పరుగుల మార్క్ అందుకోగలిగింది. ఆసీస్ బౌలర్లలో జోష్ హజెల్ వుడ్(4/29) నాలుగు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్(2/14), ప్యాట్ కమిన్స్(2/67), మిచెల్ మార్ష్(2/12) రెం డేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ 19 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. జస్ప్రీత్ బుమ్రా ధాటికి ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా(8), నిథన్ మెక్స్వీనీ(10)తో పాటు స్టీవ్ స్మిత్(0) పెవిలియన్ చేరారు. స్మిత్ గోల్డెన్ డకౌటవ్వడం విశేషం.

# రీల్

## 'పుష్ప-2' దిరూల్‌పై క్రేజ్..అంచనాలు



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న ఇండియన్ బిగ్గెస్ట్ ఫిలిం 'పుష్ప2' ది రూల్.. చిత్రం ఇప్పుడు ఇండియాలో హాట్‌టాపిక్.. సుకుమార్ రైటింగ్స్ అసోసియేషన్‌లో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇండియాస్ ఫేమస్ ప్రొడ్యూసర్స్ నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం గురి ంచి ఏ చిన్న అప్డేట్ అయినా ప్రేక్షకుల్లో, ఐకాన్‌స్టా ర్ అభిమానుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపుతుంది. ఇటీవల బీహార్‌లోని పాట్నాలో జరిగిన బిగ్గెస్ట్ ట్రైలర్ ఈవెంట్ ఎంతటి సంచలనం సృష్టించిందో అందరికి తెలిసిందే. కనివిని ఎరుగుని జనసంద్రం తో.. ఉప్పొంగిన జనవాహిని సమక్షంలో.. దాదాపు మూడు లక్షల వరకు హాజరైన అభిమానుల సమక్షలంలో ఇండియన్ బిగ్గెస్ట్ ఫిలిం 'పుష్ప2' దిరూల్ ట్రైలర్ విడుదలైన సంగతి తెలిసిందే. ట్రైలర్ తరువాత సినిమాపై క్రేజ్.. అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పుష్పరాజ్‌గా అల్లుఅర్జున్ నట విశ్వరూపం డిసెంబరు 5న ప్రపంచమంతా చూడబోతు ంది. బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌కుమార్... కల్‌మాస్‌మేకింగ్ గురించి మాట్లాడుకోబోతున్నారు. ఇక ఈ చిత్రంలో అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రత్యేక పాట అప్డేట్ వచ్చేసిం ది. ఐకాన్ స్టార్ అ ల్లు అర్జున్, డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీలపై చిత్రీకరించిన ఈ పాటను 24న చెన్నయ్‌లో జరగనున్న గ్రాండ్ ఈవెంట్లో ఈ కిస్సిక్ సాంగ్‌ని గ్రాండ్‌గా ఏడు గం టల రెండు నిమిషాలకు విడుదల చెయ్యబోతున్నారు. మరోవైపు డ్యాన్సుల్లో తనకంటూ ఓ ముద్ర వేసుకున్న కథానాయిక శ్రీలీలా ఈకాంబోలో ప్రత్యేక గీతం అంటే ఇక ఫ్లోర్ ఫైరే... ఈ సాంగ్ పుష్ప2లో మరో సన్సేషన్ సాంగ్‌గా నిలవబోతుంది. ఈ ఇద్దరి డ్యాన్సింగ్ ఫైర్‌కి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్ర సాద్ బాణీలు తోడైతే.. ఇక మాస్.. మాస్ జాతరే.. రెడీ టూ వాచ్ ఇండియాస్ బిగ్గెస్ట్ మాస్ సాంగ్. మాస్ మ్యూజికల్ బొనాంజ.

## 'కన్నప్ప'లో మోహన్‌బాబు లుక్



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌కి భారీ ఎత్తున రూపొందుతోంది కన్నప్ప మూవీ. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్ కేటాయించి డా.మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అన్ని అప్ డేట్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొల్పాయి. ఈ క్రమంలోనే టాలీవుడ్ దిగ్గజం మోహన్ బాబు 50 ఏళ్ల నట ప్రస్థానంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కన్నప్ప నుంచి మంచు మోహన్ బాబు లుక్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ ద్వారా కన్నప్ప సినిమాలో మహాదేవ శాస్త్రిగా మోహన్ బాబు కనిపించనున్నారని స్పష్టం చేశారు. తాజాగా వదిలిన పోస్టర్ లో.. మహాదేవ శాస్త్రిగా మోహన్ బాబు గంభీరమైన లుక్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి వదిలిన పోస్టర్స్, టీజర్ మూవీపై అంచనాలు పెంచగా, తాజాగా వదిలిన మోహన్‌బాబు పోస్టర్ బజ్ క్రియేట్ చేసింది. సినిమాలో ఈ క్యారెక్టర్ ఏ రేంజ్‌లో ఉండనుందా? అనే క్యూరియాసిటీ నెలకొల్పింది. ఓ వైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు కన్నప్ప సినిమాపై బజ్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అయ్యారు మేకర్స్. మోహన్ బాబు నటిస్తూ నిర్మిస్తున్న ఈ సినిమాపై జనాల్లో చర్చలు నడుస్తున్నాయి. ఈ మూవీ టాలీవుడ్ లో ఓ మైలురాయి అవుతుందని చెప్పుకుంటున్నారు.

## 'తండేల్' నుంచి 'బుజ్జి తల్లి'సాంగ్ రిలీజ్



యువ సామ్రాట్ నాగచైతన్య, సాయిపల్లవి లవ్ అండ్ యాక్షన్ డ్రామా 'తండేల్' మ్యూజికల్ ప్రమోషన్లు ఈరోజు ప్రారంభమ య్యాయి, మేకర్స్ ఫస్ట్ సింగిల్‌బుజ్జి తల్లి లిరికల్ వీడియోను విడుదల చేశారు. హార్ట్ ఫుల్ లవ్ స్టోరీస్‌ని తీయడంలో మాస్టర్ అయిన చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ మూవీలోని ఈ సాంగ్ లీడ్ పెయిర్ ఎమోషనల్ జర్నీని అందంగా ప్రజెంట్ చేసింది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఈ ట్రాక్ మ్యూజికల్‌గా వుంది. ప్లజె ంట్ మెలోడీలను క్రి యేట్ చేయడంలో మాస్టర్ అయిన దేవి శ్రీ ప్రసాద్ మెస్మరైజింగ్ ట్యూన్ని కంపోజ్ చేశారు. ఇది లిజనర్స్ మనసులో నిలిచిపో యేలా వుంది. హీరో తన బాధలో ఉన్న ప్రియురాలిని ఓదార్చడానికి ప్రయత్నిస్తున్నప్పుడు కథలో కీలకమైన సమయంలో ఈ సాంగ్ వస్తుంది. లిరికల్ వీడియో ద్వారా లీడ్ పెయిర్ బాండింగ్ అద్భుతంగా చూపిం చారు.శ్రీమణిరాసిన లిరిక్స్,తనప్రేమికు రాలిని ఓదార్చడానికి ప్రయత్ని స్తున్న హీరో భావోద్వేగాలకు కవితాత్మకంగా ప్రజెంట్ చేశాయి. జావేద్ అలీ సోల్ ఫుల్ వోకల్స్ ట్రాక్ కు మరింత డెప్త్ ని యాడ్ చేశాయి. లిరికల్ వీడియో లీడ్ రోల్స్ జర్నీని, వారి ప్రేమకథను విజువల్‌గా అద్భుతంగా ప్రజెంట్ చేసింది. నాగ చైతన్య, సాయి పల్లవి స్క్రీన్ పై ప్లజెంట్ కెమిస్ట్రీని షేర్ చేసుకున్నారు. వారి నేచురల్ బాండింగ్, ఆన్‌స్క్రీన్ పెయిరింగ్ ప్రత్యే కంగా నిలిచాయి. తప్పకుండా బుజ్జి తల్లి సాంగ్ అఫ్ ది ఇయర్ కానుంది. ఇది తండేల్ మ్యూజిక్ ప్రమోషన్లకు చార్ట్బస్టర్ స్టార్ట్ ని ఇచ్చింది.అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆరట్స్ బ్యాన్న బన్నీ వాస్ నిర్మించిన ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం జిల్లాలోని డి మచ్చిలేశం గ్రామంలో జరిగిన యధార్ధ సంఘటనల స్ఫూర్తితో రూపొందింది.

## అదానీకి రాష్ట్రంలో ఇంచు భూమీ ఇవ్వలేదు

### టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్



ప్రజాపక్షం/హైదరాబాద్ : అదానీకి కాంగ్రెస్ ప్రభు త్వం తెలంగాణలో ఇంచు భూమి ఇవ్వలేదని, నేరం రుజువైతే అదా నీతో కాంగ్రె స్ ప్రభుత్వం చేసుకున్న ఒ ప్పందాలను రద్దు చేసుకుం టామని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. గాంధీ భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అదానీకి తాము తెలంగాణలో గుంట భూమి కూడా ఇవ్వలేదన్నారు. అదానీ న్యాయం గా ఒప్పందాలు చేసుకుంటే తమకు అభ్యంతరం లేదన్నారు. తమ ప్రభు త్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలపై జెపిసి రిపోర్ట్ ప్రకారం ముందుకు వెళ్లుతామన్నారు. చట్టరీత్యా ఎవరూ వ్యాపారం చేసిన తాము ఆమోదిస్తా మన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అన్నారు. అదానీ అరెస్టయితే ప్రధాని మోదీ రాజీనామా తప్పదని టిపిసిసి అధ్యక్షుడు అన్నారు. అదానీ మోసా లలో మోదీకి భాగస్వామ్యం ఉందని ఆరోపించారు.అదానీ ఆర్థిక నేరంలో మోదీకి భాగస్వామ్యం ఉందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.మోదీఅధికారంలోకి వచ్చాక అదానీ ఆస్తులు వందశాతం పెరిగిపోయాయన్నారు. అదానీని వెంటనే అరెస్టు చేయాలని, లంచం అంశంపై జెపిసి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ అరెస్టయితే అనేక అంశాలు బయటకి వస్తాయన్నారు. అదానీ ఆగడాలపై రాహుల్ గాంధీ ఎన్నిసార్లు ప్రశ్నించినా మోదీ కనీసం స్పందించలేదని మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. అర్హత లేకున్నా అదానీ రుణాలు పొందారని, ఆయన వల్ల ప్రజలపై పెను భారం పడిందని మండిపడ్డారు. అనేక దేశాలనూ అదానీ మోసం చేశారని ధ్వజమెత్తారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి తెలంగాణ సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అని కెటిఆర్ ప్రశ్నించడంపై మహేశ్ గౌడ్ స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి కెటిఆర్ విరాళం ఇచ్చినా తీసుకుంటామంటూ ఆయన చురకలు అంటించారు.

## ఏ హామీ నెరవేర్చని కాంగ్రెస్

### ఖమ్మం మార్కెట్ యార్డు సందర్శనలో మాజీ మంత్రి హరీష్

**ప్రజాపక్షం/ఖమ్మం :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని, వరంగల్ డిక్లరేషన్‌లో పేర్కొన్న ఏ హామీని నెరవేర్చలేదని బిఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి టి.హరీష్‌రావు ఆరోపించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వరంగల్ డిక్లరేషన్‌లో మద్దతు ధర, రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా తదితర హామీలను ఇచ్చిందని ఇందులో ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని ఆయన తెలిపారు. శుక్రవారం మాజీ మంత్రులు పువ్వాడ అజయ్‌కుమార్, గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్‌సి తాతా మధుసూదన్ తదితరులతో కలిసి ఖమ్మం మార్కెట్‌ను సందర్శించారు. పలువురు రైతులను పత్తి ధర విషయమై అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ. 7,520 ఉంటే ఆరువేలు, ఆరున్నర వేల చొప్పున మాత్రమే ఎందుకు కొనుగోలు చేస్తున్నారని హరీష్‌రావు మార్కెట్ అధికారులను ప్రశ్నించారు. పలువురు రైతులను కలిసి దిగుబడి, మార్కెటింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం మార్కెట్‌లో సిసిఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయకుండా జిన్నింగ్ మిల్లుల్లో ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించారు.

**బస్సు తప్ప అంతా తుస్సే:** ఉచిత బస్సు తప్ప కాంగ్రెస్ పథకాలన్ని తుస్సే అని హరీష్‌రావు తెలిపారు. ఖమ్మంజిల్లా చింతకాని మండలంలోని ప్రొద్దుటూరు, లచ్చగూడెం గ్రామాలలో ఆయన పర్యటించారు. ఇటీవల విద్యుత్ షాక్‌తో మరణించిన రైతు కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఏర్పాటు చేసిన సభలో హరీష్‌రావు మాట్లాడుతూ ఉచిత బస్సు తప్ప తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ పథకం కూడా ముందుకు రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, జెడ్పి మాజీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, రాకేష్‌రెడ్డి, బానోత్ చంద్రావతి, పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అందరికీ అందుబాటులోకి ఐఎంసి సేవలు



### 'కామన్ వెల్త్ మేడ్-ఆర్బ్ కాన్ఫరెన్స్ 2024' సదస్సులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం / హైదరాబాద్:** ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (ఐఎఎంసి)ని గ్లోబల్ ఇన్వెస్టర్స్, బడాపారిశ్రామిక వేత్తలకు మాత్రమే పరిమితం చేయొద్దని, సాధారణ ప్రజలతో పాటు, చిన్న సంస్థలకు కూడాఐఎంసిసేవలను అందుబాటులోకి తీసుకురావాలనిముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కోరారు. ఐఎంసి అనేది తెలంగాణకు మాత్రమే పరిమితంకాదని, దేశం మొత్తానికి ఈ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. శుక్రవారం జరిగిన 'కామన్ వెల్త్ మెడ్‌ఆర్బ్ కాన్ఫరెన్స్ 2024' సదస్సులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ,హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలోక్ రాధే, శ్రీలంక సుప్రీంకోర్టు న్యాయమూర్తి నవాజ్, సిఎం రేవంత్‌రెడ్డి తదితరులు పా ల్గొన్నారు.సిఎం మాట్లాడుతూ న్యాయవ్యవస్థ మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, కానీ భారీ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉండడం న్యాయవ్యవస్థకు సవాల్‌గా మారిందన్నారు. పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి, వేగంగా, సమర్థవంతంగా కేసుల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలు అవసరమన్నారు.మధ్యవర్తిత్వం, చర్చలద్వారా వీలైనంత త్వరగా సమస్యలు, వివాదాలను పరిష్కరించుకోవాలని, అలా చేయడం వల్ల వివాదంలో చిక్కుకున్న ఇరువర్గాలకూ ఉపయోగకరంగా ఉ ంటుందని, అందుకు కృషి చేస్తున్న ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ నిర్వాహకులను అభినందిస్తున్నారు. లండన్, సింగపూర్ తర్వాత ఆర్బిట్రేషన్ మ్యాప్ హైదరాబాద్ నగరం ఉండటం గర్వకారణమని, ఆర్బిట్రేషన్ సేవలను పేదలకు అందుబాటులోకి తీసుకురావడంపై మరో సదస్సు నిర్వహించాలని నిర్వాహకులనుకోరారు.మీడియేషన్,ఆర్బిట్రేషన్‌ను సమన్వయం చేస్తే సమస్యలు, వివాదాలను వీలైనంత వేగంగా పరిష్కరించవచ్చన్నారు. ఫ్యూచర్ సిటీ, ఎఐసిటీ వంటి కొత్త కార్యక్రమాలతో టెక్నాలజీలో హైదరాబాద్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్, బయోటెక్నాలజీ పరిశ్రమలకు పవర్ హబ్‌గా హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని సిఎం తెలిపారు.

## కోటి దాటింది

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ నెల 6వ తేదీన మొదలైన ఈ సర్వే ద్వారా ఇప్పటివరకు 16 రోజుల్లో ఒక కోటి కుటుంబాల గణనను పూర్తి చేసింది. అతి తక్కువ సమయంలోనే కోటి కుటుంబాల వివరాలను సేకరించి కొత్త రికార్డు నెలకొల్పింది. దేశానికే ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే రాష్ట్రం నలుమూలాల విజయవంతంగా సాగుతోంది. ప్రజలందరూ స్వచ్ఛందంగా సర్వేలో పాలుపంచుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. మొత్తం 33 జిల్లాల్లో శుక్రవారం నాటికి దాదాపు ఎనిమిది జిల్లాల్లో సర్వే పూర్తయింది. ములుగు, జనగామ జిల్లాల్లో వందకు వంద శాతం పూర్తి కాగా నల్లగొండ, మెదక్ జిల్లాల్లో 99.9 శాతం, యాదాద్రి భువనగిరి, జగిత్యాల, గద్వాలలో 99% శాతం సర్వే పూర్తయింది. కామారెడ్డిలో 98.5శాతం, మంచిర్యాల, అసిఫాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల జిల్లాల్లో 98 శాతం సర్వే జరిగింది. వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారు, ఇండ్లకు తాళాలున్నవి.. ఇలాంటివి మినహాయిస్తే వీటన్నింటా సర్వే పూర్తయిందని అధికారులు తెలిపారు. మొదట్లో అనుమానాలు, అపోహలు వ్యక్తమైనప్పటికీ కుల గణనతో సామాజిక సాధికారతతో పాటు, భవిష్యత్తులో బిసి,ఎస్‌సి, ఎస్‌టి, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునివ్వటంతో అన్ని వర్గాల్లో సర్వేపై సానుకూలత వ్యక్తమైంది. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు.. వివిధ దశల్లో దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగులు ఈ మహా యజ్ఞంలో పాలుపంచుకోవటం విశేషం. సర్వేలో ముందుగా నవంబర్ 6వ తేదీ నుంచి 8వ తేదీ ఇళ్ల గణనను ప్రభుత్వం చేపట్టింది. సర్వేలో భాగంగా రాష్ట్రంలో మొత్తం 1,16,14,349 కుటుంబాలున్నట్లు గుర్తించింది. నవంబర్ 9వ తేదీ నుంచి సర్వే ప్రారంభించింది. ఎన్యుమరేటర్లను ఇంటింటికీ పంపించి వివరాలను సేకరించటం ప్రారంభించింది.

మొత్తం 1,16,14,349 కుటుంబాల్లో..గ్రామీణ ప్రాంతాల్లో 64,41, 183, పట్టణ ప్రాంతాల్లో 51,73,166 కుటుంబాలు ఉన్నట్లు సర్వేలో లెక్కతేలింది. ఈ సర్వే చేపట్టేందుకు మొత్తం 87,807 మంది ఎన్యుమరేటర్లు, గ్రామీణ ప్రాంతాల్లో 47,561, పట్టణ ప్రాంతాల్లో 40,246 మంది విధుల్లో ఉన్నారు. సర్వే జరుగుతున్న తీరును పరిశీలించటంతో పాటు ప్రతి పది మంది ఎన్యుమరేటర్లకు ఒక పర్యవేక్షకుడిని నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా 8788 మంది సూపరింటెండెంట్లు సర్వేలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక కోటి గృహాల సర్వే పూర్తయింది. నవంబర్ 6న ప్రారంభమైన సర్వే శుక్రవారం నవంబర్ 22 నాటికి 1,01,40,767 కుటుంబాల వివరాలను సేకరించింది. మొత్తం 87.1 శాతం సర్వే పూర్తయింది.

## దేశ సంస్కృతి బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

ఇంద్రధనస్సు లాంటి దేశం మనదని అన్నారు. వనవాసి, నగరవాసి అని తేడా లేకుండా మనమంతా భారతవాసులం అనే విషయాన్ని మరవొద్దు అని పేర్కొన్నారు. లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీ బాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలపై హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరమని అన్నారు. ఇండొనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని అభినందించారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశాం. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశం జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయన్నారు. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారన్నారు. మనలో బానిస మూలాలను చొప్పించారని, కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారని పేర్కొన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోంది.రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్‌గా మారిందని, దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్‌గా మార్చాం అని తెలిపారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నమని మన ఆలోచనలు కూడా మారాలన్నారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారు. కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదు. ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతమన్నారు. మన ఆలోచనలు కూడా మారాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలం అని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..ఇక్కడ జరిగే చర్చల ద్వారా భారత భవిష్యత్తుకు సరైన సమాధానం లభిస్తుందని ఆశిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా.. గిరిజన జీవన విధానంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గవర్నర్ విష్ణుదేవ్‌వర్మ మాట్లాడుతూ..సాంస్కృతిక విధ్వంసాలెన్నింటితో తట్టుకుని నిలబడిన ఘనమైన చరిత్ర మనదన్నారు. రాష్ట్ర మంత్రి సీతక్క మాట్లాడుతూ.. హైదరాబాద్ భిన్న సంస్కృతుల, భిన్న జీవన విధానాల సమ్మేళనమని పేర్కొన్నారు. హైదరాబాద్ మినీ ఇండియా అని అభివర్ణించారు. భారతదేశాన్ని ప్రపంచంలో అత్యున్నత దేశంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పాల్గొన్నారు. తన రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చిన ద్రౌపది ముర్ము శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

## పేరిట భారీ మోసం (మొదటి పేజీ తరువాయి)

ప్రముఖులతో అందమైన ప్రకటనలను గుప్పించింది. ఈ ప్రకటలను నమ్మిన హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్లకు చెం దిన పలువురు బాధితులు ఆర్‌జె వెంచర్స్ యజమానులకు డబ్బులు కట్టి అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్స్, ఫార్మ్ ల్యాండ్‌లను బుక్ చేసుకున్నారు. ఆరు నెల లో డౌలప్ చేస్తామని నమ్మించిన ఆర్‌జె వెంచర్స్ యాజమాన్యం ఏడాది గడిచినా ఎలాంటి డౌలప్‌మెంట్లు చేయకపోవడంతో అనుమా నం వచ్చిన బాధితులు వారిని నిలదీశారు. అయితే వారు కట్టిన డబ్బులు తిరిగి వెనక్కి ఇచ్చేస్తున్నామని వబాధితులకు ఆర్‌జెవెంచర్స్‌యాజమాన్యం చెక్కులను ఇచ్చింది. అయితే ఇందులో ఏ చెక్కు కూడా బ్యాంక్‌లో పాస్‌కాకపోవడంతో బాధితులు మరిం త ఆందోళనకు గురయ్యారు. దీంతో బాధితులందరు శుక్రవారం బషీర్‌బాగ్‌లోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్)కు వచ్చి ఆందోళన వ్యక్తం చేశా రు. బాధితులు మీడియాతో మా ట్లాడుతూ, తాము ఆర్‌జె వెంచర్స్‌ను నమ్మి ఒక్కొక్కరం రూ.20 లక్షల నుండి రూ.50 లక్షల వరకు కట్టామని వాపోయారు. నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని పేర్కొన్నారు. వెంచర్ ఎండిభాస్కర్ గుప్త, డైరెక్టర్ సుధారాణి మాటలు నమ్మి సుమారు 600 మంది సుమారు 150కోట్లు కట్టి మోసపోయామని తెలిపారు. వెంచర్ కార్యాలయం సైబరాబాద్ పరిధిలో ఉందని సిసిఎస్ అధికారులు తెలిపారని సైబరాబాద్ పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తామన్నా రు.ఆర్‌జెవెంచర్స్ ఆస్తులు అమ్మి తమకు న్యా యం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 'మహా' మొగ్గు ఎవరివైపో? (మొదటిపేజీతరువాయి)

మహావికాస్ అఘాడీ పై చేయి సాధిస్తుందా ? అని ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. ఎగ్జిట్ పోల్ ఫలితాలు మహాయుతి వైపు మొగ్గు చూపుతున్నప్పటికీ, ఇటీవల లోక్‌సభ , హర్యానా ఎగ్జిట్ పోల్స్ నేపథ్యంలో వాటిని ప్రజలు విశ్వసించటం లేదు. జార్ఖండ్‌లో అధికార జెఎంఎం కూటమి తిరిగి అధికారాన్ని కొనసాగిస్తుందా? బిజెపి వైపు ఆదివాసీలు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సి ఉంది. ఇక్కడ కూడా ఎగ్జిట్ పోల్స్ ఎన్‌డిఎ వైపే ఉన్నాయి. నవంబర్ 20న జరిగిన పోలింగ్‌లో మహారాష్ట్రలో 66.05 శాతం , జార్ఖండ్‌లో 67.74 శాతం నమోదైంది. రెండు చోట్ల కూడా గత ఎన్నికల కంటే ఎక్కువ పోలింగ్ జరిగింది. 288 స్థానాలు ఉన్న మహారాష్ట్ర అసెంబ్లీలో గత మూడు దశాబ్దాలకు పైగా సంకీర్ణ రాజకీయాలే రాజ్యమేలుతున్నాయి. ఈ సారి కూడా ఏ ప్రధాన పార్టీ కూడా పూర్తి స్థానాలలో పోటీ చేయేలేదు. దీంతో మరోసారి సంకీర్ణమే రానుంది. హైదరాబాద్‌కు చెందిన ఎంఐఎం ఏ మేరకు తన స్థానాలను నిలబెట్టుకుంటుందో వేచి చూడాలి. నాందేడ్ లోకసభ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు కూడా శనివారమే జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 288 లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశారు. జార్ఖండ్‌లో మొత్తం 124 శాసనసభ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో 28 ఎస్‌టి, 9 ఎస్‌సి రిజర్వుడు స్థానాలు ఉన్నాయి.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com